ప్రకటనల కోసం
సంప్రదించండి
98483 28698

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
Estd : 2002
# జనంసాక్షి
www.janamsakshi.org
RNI NO.TELTEL / 2013 /50370
మంగళవారం 07.04.2026 | సంపుటి :12 సంచిక : 258 | పేజీలు :12 వెల : రూ. 4/-
హైదరాబాద్ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్






# వారికి ఉరేసరి

- 9 మంది పోలీసులకు ఉరిశిక్ష విధించిన మధురై కోర్టు
- తమిళనాడులో తండ్రీకకొడుకుల లాకప్‌డెత్ కేసులో సంచలన తీర్పు



**చెన్నై(జనంసాక్షి):** లాకప్ డెత్ కేసులో మధురై కోర్టు సంచలన తీర్పు వెలువరించింది. బాధ్యులైన 9మంది పోలీసులకు ఉరిశిక్ష విధిస్తూ తీర్పుని ఇచ్చింది. తమిళనాడులోని తూతుకుడి జిల్లా సాతాన్‌కుళంకు చెందిన తండ్రీ కుమారుల లాకప్ డెత్ కేసులో మదురై కోర్టు సంచలన తీర్పు వెలువరించింది. తొమ్మిది మంది తమిళనాడు పోలీసులకు మరణశిక్ష విధించింది. 2020 జూన్ 19న లాక్‌డౌన్ సమయంలో అనుమతిం చిన సమయానికి మించి మొబైల్ షాప్ నడిపా రన్న ఆరోపణలతో యజమాని జయరాజ్, ఆయ న కుమారుడు బెనిక్స్‌ను పోలీసులు అరెస్టు చేశా రు. పోలీసుల కస్టడీలో ఉన్న వారిని తీవ్రంగా హింసించడంతో ఇద్దరూ చనిపోయారు. ఈ ఘటనకు పాల్పడిన తొమ్మిది మంది పోలీసులపై ఉన్నతాధికారులు కేసు నమోదు మిగతా 2లో..

# ‘సర్’ రికార్డులను పునఃపరిశీలించండి

**పశ్చిమ బెంగాల్ ఓటరు లిస్ట్ అప్‌డేట్‌కు ఒకరోజు గడువు విధించిన సుప్రీం**

**న్యూఢిల్లీ(జనంసాక్షి):** పశ్చిమ బెంగాల్ ఓటరు లిస్ట్ అప్‌డేట్‌కు సుప్రీం కోర్టు ఒకరోజు గడువు విధించింది. రాష్ట్రంలో నిర్వహించిన ఓటరు జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)ను పునఃపరిశీలించాలని ప్రత్యేక విస్తృత పునర్విచారణ ట్రైబ్యునళ్లను ఆదేశించింది. ఓటరు లిస్ట్ నుంచి మిగతా 2లో..



## జాతీయ రహదారుల పైకి పశువులు..

# కేంద్రం, రాష్ట్రాలకు సుప్రీం నోటీసులు

**న్యూఢిల్లీ(జనంసాక్షి):** దేశవ్యాప్తంగా జాతీయరహదారుల పైకి పశువులు వస్తుండడంపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తంచేసింది. జాతీయ రహదారులపై పశువులు తిరగడం వల్ల ప్రమాదాలు మిగతా 2లో..

## ఢిల్లీ అసెంబ్లీ వద్ద

# భద్రతా వైఫల్యం

- సెక్యూరిటీని ఛేదించుకుని దూసుకు వచ్చిన కారు
- అప్రమత్తమైన పోలీసులు డ్రైవర్ అరెస్ట్



వార్త 2 లో



# మళ్లీ గడీల పాలన రానివ్వం

## ప్రజాపాలనే కొనసాగుతుంది • ఆదిలాబాద్‌కు గోదావరి నీరు పారిస్తా



- తుమ్మడిహట్టి నిర్మించి జిల్లాను సస్యశ్యామలం చేస్తాం
- బాసర నుంచి భద్రాచలం వరకు ఆలయాల అభివృద్ధి
- ఆదిలాబాద్ విమానాశ్రయానికి త్వరలోనే శంకుస్థాపన
- త్వరలోనే జిల్లాకు యూనివర్సిటీ మంజూరు
- పర్యాటకంగా, పారిశ్రామికంగా జిల్లా అభివృద్ధి
- జిల్లా అభివృద్ధిని విస్మరించిన గత పాలకులు
- పిప్పిరిలో రూ.695 కోట్ల అభివృద్ధి పనులకు భూమిపూజ
- ఈ యేడాది ఆకుపచ్చ రంగులో ఆడబిడ్డలకు నాణ్యమైన చీరలు
- ఆదిలాబాద్ పిప్పిరి బహిరంగ సభలో సీఎం రేవంత్‌రెడ్డి

**ఆదిలాబాద్(జనంసాక్షి):** గత ప్రభుత్వం తుమ్మిడిహట్టి ప్రాజెక్టును పక్కనపెట్టి ఆదిలాబాద్ జిల్లాకు అన్యాయం చేసిందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తుమ్మిడిహట్టి ప్రాజెక్టును నిర్మించి ఆదిలాబాద్ జిల్లాలో గోదావరి నీళ్లు పారిస్తుందని చెప్పారు. ఆదిలాబాద్ విమానాశ్రయానికి త్వరలోనే శంకుస్థాపన చేస్తామని, ఈ జిల్లాను పర్యాటకంగా, పారిశ్రామికంగా అభివృద్ధి చేస్తామని చెప్పారు. త్వరలోనే జిల్లాకు యూనివర్సిటీ మంజూరు చేసి శంకుస్థాపన చేస్తామన్నారు. బాసర నుంచి భద్రాచలం వరకు గోదావరి తీరంలో ఉన్న ఆలయాలన్నింటినీ అభివృద్ధి చేస్తామన్నారు. ఆదిలాబాద్ జిల్లాపై మిగతా 2లో..

## తెలంగాణ అభివృద్ధిపై

# చర్చకు సిద్ధం

- ఈ విషయమై తిరువనంతపురంలో ముఖాముఖి ఏర్పాటు చేయండి
- తెలంగాణ ప్రభుత్వంపై విజయన్ విమర్శలపై సీఎం రేవంత్ సవాల్
- కేరళ సీఎంకు వివరణ ఇస్తూ ముఖ్యమంత్రి సుదీర్ఘ లేఖ



**హైదరాబాద్(జనంసాక్షి):** తెలంగాణ అభివృద్ధిపై చర్చకు సిద్ధమని కేరళ సిఎం సపినరయ్ విజయన్‌కు సిఎం రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు. తెలంగాణ ప్రభుత్వంపై కేరళం సీఎం పినరయి విజయన్ విమర్శలపై సీఎం రేవంత్ రెడ్డి సోమవారం హైదరాబాద్‌లో స్పందించారు. తెలంగాణ అభివృద్ధిపై మీతో చర్చకు తాను సిద్ధమని కేరళం సీఎం పినరయి విజయన్‌కి సీఎం రేవంత్ స్పష్టం చేశారు. ఏప్రిల్ 7వ తేదీన కేరళ రాజధాని తిరువనంతపురంలో ముఖాముఖి చర్చకు సిద్ధమని పినరయి విజయన్‌కు సీఎం రేవంత్ సవాల్ విసిరారు. తెలంగాణలోని పాత డేటాతో సీఎం విజయన్ విమర్శలు చేశారని వివరించారు. 2023 డిసెంబర్ నాటికే ఆ పాత డేటా శకం ముగిసిందన్నారు. తెలంగాణ వృద్ధి రేటు టాప్‌లో ఉందని వివరించారు. 2024-25లో తెలంగాణ జీఎస్‌డీపీ 10.1 శాతం వృద్ధి సాధించిందని తెలిపారు. పెద్ద రాష్ట్రాల్లో తెలంగాణ నంబర్ వన్ స్థానంలో నిలిచిందని పేర్కొన్నారు. రాష్ట్రంలో రైతు సంక్షేమమే ధ్యేయంగా రూ.2 లక్షల వరకు రుణ మాఫీ చేశామని చెప్పారు. అలాగే 25.36 లక్షల మంది మిగతా 2లో..

## పన్ను ఎగవేతను అరికట్టేందుకు

# అధ్యయన కమిటీ

- సీఎస్ నేతృత్వంలో రెవెన్యూశాఖ విభాగాల కార్యదర్శులతో ఏర్పాటు
- కీలక చర్యలకు ఉపక్రమించిన తెలంగాణ ప్రభుత్వం



**హైదరాబాద్(జనంసాక్షి):** పన్నుల ఎగవేతను అరికట్టేందుకు తెలంగాణ ప్రభుత్వం చర్యలకు ఉపక్రమించింది. సీఎస్ నేతృత్వంలో రెవెన్యూ శాఖ విభాగాల కార్యదర్శులతో అధ్యయన కమిటీని నియమించింది. ఆదాయం తెచ్చే శాఖలన్నింటినీ కలిపి ‘రెవన్’ పోర్టల్ అభివృద్ధి చేయాలని నిర్ణయిం చింది. శాఖల మధ్య డేటా మార్పిడి, పర్యవేక్షణకు పోర్టల్ రూపకల్పనపై ఈ కమిటీ అధ్యయనం చేయనుంది. స్థానిక సంస్థలు వినోదపు పన్ను వసూలు, యూపీఐ, పీవోఎస్ లావాదేవీలపై నిఘా పెట్టేలా కొత్త చట్టం ఏర్పాటు తదితర అంశాలపై అధ్యయనం చేయనుంది. 30 రోజుల్లో ప్రాథమిక, 60 రోజుల్లో సమగ్ర నివేదిక ఇవ్వనుంది.

## అర్హులైన జర్నలిస్టులకు

# అక్రెడిటేషన్ జారీ

- నిరంతరం అక్రిడిటేషన్ దరఖాస్తుల పక్రియ వార్త 2 లో
- సమాచార పౌరసంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ సిహెచ్.ప్రియాంక

## ఇరాన్ నుంచి ప్రతిపాదన

# అందింది

- త్వరలోనే యుద్ధం ముగుస్తుంది!’
- ఇరాన్‌లోని ప్రస్తుత నాయకత్వం చర్చలకు మరింత సుముఖంగా ఉంది: ట్రంప్



**వాషింగ్టన్(జనంసాక్షి):** ఇరాన్‌తో కొనసాగుతున్న యుద్ధాన్ని ముగించడానికి తాను నిర్ణయించుకున్నాని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వెల్లడించారు. ఇరాన్ అణ్వాయుధాలు కలిగి ఉండటానికి ఎప్పటికీ అనుమతించకూడదని మరోసారి స్పష్టం చేశారు. ఈ యుద్ధం చాలా త్వరగా ముగియవచ్చని ఆశాభావం వ్యక్తం చేశారు. 2026 వైట్ హౌస్ ఈస్టర్ ఎగ్ రోల్ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ ట్రంప్ ఈ మేరకు వ్యాఖ్యానించారు. ఈ క్రమంలోనే అమెరికా కాల్పుల విరమణ ప్రతిపాదనను ఇరాన్ తిరస్కరించడంపైనా ట్రంప్ స్పందించారు. తాను చాలా నిరాశకు గురయ్యానని, వాళ్లు భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. గత పాలకులతో పోలిస్తే ఇరాన్‌లోని ప్రస్తుత నాయకత్వం చర్చలకు మరింత మిగతా 2లో..

## అమెరికా ప్రతిపాదనలకు

# ఇరాన్ ‘నో’!

**తాత్కాలికంగా కాదు.. శాశ్వతంగా దాడులు చేయబోమని హామీ ఇవ్వాలని షరతు**

**టెహ్రాన్(జనంసాక్షి):** పశ్చిమాసియాలో యుద్ధం నేపథ్యంలో అమెరికా చేసిన కాల్పుల విరమణ ప్రతిపాదనను ఇరాన్ తిరస్కరించింది. ఈ మేరకు పాకిస్థాన్ ద్వారా తన స్పందనను తెలియజేసినట్లు ఇరాన్ అధికారిక మీడియా ఇస్లామిక్ రిపబ్లిక్ న్యూస్ ఏజెన్సీ మిగతా 2లో..

## మధ్యవర్తిత్వానికి

# మేం రెడీ

**సయోధ్యకు పాకిస్థాన్, ఈజిప్టు, తుర్కియే, గల్ఫ్ దేశాల ప్రయత్నాలు అంతర్జాతీయ మీడియాలో కథనాలు**

2లో

# గల్ఫ్ దేశాలు గజగజ

- ఇరాన్ అణుకేంద్రాల వద్ద అమెరికా బాంబులు
- హోర్ముజ్ జలసంధిని వెంటనే తెరవండి
- ఇరాన్‌పై తీవ్రపదజాలంతో ట్రంప్ విమర్శలు
- లేదంటే సర్వనాశనం చేస్తామని హెచ్చరిక
- లెక్కచేయకుండా ఐఆర్‌జీసీ ప్రతిదాడులు
- దాడుల్లో ఇరాన్ ఇంటెలిజెన్స్ చీఫ్ మజీద్ మృతి



**వాషింగ్టన్(జనంసాక్షి):** పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు తార స్థాయిని చేరుకున్నాయి. యూఎస్ మిలిటరీ స్థావరాలు, మౌలిక సదుపాయాలే లక్ష్యంగా ఇటీవల ఇరాన్ కొన్ని దాడులు చేసింది. వాటికి ప్రతీకారంగా సోమవారం తెల్లవారుజామున ఇరాన్‌పై భీకర వైమానిక దాడులు జరిగాయి. అమెరికా- ఇజ్రాయెల్ సంయుక్తంగా ఈ దాడులు చేసినట్టు తెలుస్తోంది. నిర్దేశించిన గడువులోగా హర్మూజ్ జలసంధిని నౌకల రాకపోకలకు వీలుగా తెరవకపోతే ఇరాన్‌లో వంతెనలు, విద్యుదుత్పత్తి కర్మాగారాలను నామరూపాల్లేకుండా చేస్తామని, నరకం చూపిస్తామని ఇటీవల టెహ్రాన్‌ను ట్రంప్ తీవ్రస్థాయిలో హెచ్చరించారు. ఈ క్రమంలోనే ఇరాన్‌పై దాడులు జరగడం గమనార్హం. ఇరాన్ రాజధాని టెహ్రాన్‌లోని పాలక భవనాలే లక్ష్యంగా క్షిపణులు దూసుకొస్తున్నాయి. ఈ క్రమంలోనే 13 మంది మృతి చెందడంతో పాటు పలువురికి గాయాలైనట్టు స్థానిక మీడియా కథనాలు వెల్లడించాయి. రాజధానిలోని షరీఫ్ యూనివర్సిటీపై వైమానిక దాడులు జరిగాయి. ఈ ఘటనలో క్యాంపస్ భవనం తీవ్రంగా దెబ్బతినడంతో పాటు మిగతా 2లో..



## కాంగ్రెస్ ఎప్పటినుంచో

# పాక్‌వైపే..

## ఆపరేషన్ సిందూర్ సమయంలోనూ ఆ దేశానికి అనుకూలంగా మాట్లాడింది.. అస్సాం ఎలక్షన్ ర్యాలీలో మోదీ

**గహౌతి(జనంసాక్షి):** కాంగ్రెస్ పార్టీ పాకిస్థాన్‌తో సంబంధాలు నెరుపుతున్నట్టు దేశ ప్రధాని మోదీ తీవ్ర విమర్శలు గుప్పించారు. అస్సాంలో జరిగిన ఎలక్షన్ ర్యాలీలో పాల్గొన్న మోదీ దేశ భద్రతపై ప్రతిపక్షం వ్యవహరిస్తోన్న తీరుకు ఇప్పటికే పలుమార్లు భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వచ్చిందని విమర్శించారు. “సిందూర్ సమయంలో కూడా కాంగ్రెస్ పాక్ పాటే పాడింది. ఈ సంబంధం ఇప్పటిది కాదు.. ఎప్పటి నుంచో సాగుతోంది. ఇది జాతీయ భద్రతను తీవ్రంగా దెబ్బతీస్తోంది” అని మోదీ పేర్కొన్నారు. “నిన్న పవన్ ఖేరా, గౌరవ్ గొగోయ్ ఢిల్లీలో, గువాహటిలో రెండు ప్రెస్ కాన్ఫరెన్స్‌లు నిర్వహించారు. అయితే వీటిలో సమాచారాన్ని పాక్ సామాజిక మాధ్యమాల నుంచి తీసుకున్నట్టు గుర్తించాం. అస్సాం ఎన్నికలను ప్రభావితం చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. రాష్ట్రంలో ఎన్నికలు దగ్గరపడుతున్న సమయంలో పాకిస్థాన్ ఛానల్ 11 టాక్ షోలు నిర్వహించింది. ఇలా ఇంతకు ముందెప్పుడూ జరగలేదు. ప్రతి షోలోనూ చివరకు కాంగ్రెస్ గెలవాలని చెబుతూ ముగించారు. పాక్ జోక్యం స్పష్టంగా వెల్లడైంది” అని అస్సాం సీఎం హిమంత బిశ్వశర్మ పేర్కొన్నారు. అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మ సతీమణి రిణికి భూయాన్ శర్మకు 3 దేశాల పాస్‌పోర్టులు ఉన్నాయని, దీంతోపాటు ఆమె ఆస్తులను ఆయన అఫిడవిట్‌లో వెల్లడించకుండా దాచిపెట్టారని కాంగ్రెస్ పార్టీ ఆరోపించింది. “సాక్ష్యం లేకుండా తప్పుడు ఆరోపణలు మిగతా 2లో..

## జమిలి, ఉమ్మడి పౌరస్మృతి అమలుకు

# వేగంగా అడుగులు


- ఈ విషయంలో సానుకూల పురోగతి కనిపిస్తోంది
- ప్రధాని మోదీ కీలక వ్యాఖ్యలు

2లో..

## చంద్రుడి కక్ష్యలోకి

# ఆర్టెర్‌మిస్-2

**నేటి తెల్లవారు జామున చేరుకునే అవకాశం**



**వాషింగ్టన్(జనంసాక్షి):** చంద్రుడిని చుట్టి వచ్చేందుకు అమెరికా అంతరిక్ష పరిశోధన సంస్థ నాసా చేపట్టిన ఆర్టెర్‌మిస్-2 మిషన్ మరి కొన్ని గంటల్లో సరికొత్త రికార్డు నెలకొల్పనుంది. ఈ మిషన్‌లో భాగంగా నలుగురు వ్యోమగాములతో కూడిన ఒరాయన్ వ్యోమనౌక ఇప్పటికే చంద్రుడి గురుత్వాకర్షణ ప్రభావం పరిధిలోకి వెళ్లింది. ఈస్టర్న్ డేలైట్ టైమ్ అమెరికా కాలమానం ప్రకారం, 6న సాయంత్రం 7.07 గంటలకు భూమి నుంచి గరిష్ఠంగా 252,757 మైళ్ల దూరానికి వ్యోమనౌక చేరుకుంటుంది. భారత కాలమానం ప్రకారం మంగళవారం తెల్లవారుజామున సుమారు 4.35 గంటల సమయంలో వ్యోమనౌక ఈ గరిష్ఠ దూరానికి చేరుకుంటుంది. దీంతో, ఇది భూమ్మీద నుంచి అత్యధిక దూరానికి చేరిన మానవసహిత యాత్రగా నిలిచిపోతుంది. 1970లో నాసా చేపట్టిన అపోలో-13 మిషన్ కంటే 4,102 మైళ్ల అధిక దూరానికి ఒరాయన్ నౌక చేరుకుంటుంది. ఈ మిషన్‌లో భాగంగా నాసా ఆస్ట్రోనాట్స్ రీడ్ మిగతా 2లో..

## సీఈసీపై విపక్షాల అభిశంసన నోటీసు

# తిరస్కరణ

**న్యూఢిల్లీ(జనంసాక్షి):** కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్‌కుమార్‌పై విపక్షాలు ఇచ్చిన అభిశంసన తీర్మానం తిరస్కరణకు గురైం ది. ఈ తీర్మానాన్ని పార్లమెంటులో ప్రవేశపెట్టాలని కోరుతూ ప్రతిపక్షాలు గత నెలలో అందజేసిన నోటీసును రాజ్యసభ ఛైర్మన్ సీపీ రాధాకృష్ణన్ తిరస్కరించారు. ఈ విషయాన్ని రాజ్యసభ సచివాలయం విడుదల చేసిన బులెటిన్‌లో పేర్కొంది. అలాగే, అటు లోక్‌సభలోనూ ఈ నోటీసు తిరస్క రణకు గురైంది. సీఈసీని విధుల నుంచి తొలగించాలంటూ విపక్షాలు ఇచ్చి న అభిశంసన నోటీసును లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా సైతం తిరస్కరించారు. సీఈసీ జ్ఞానేశ్ కుమార్ భాజపాకు అనుకూలంగా పనిచేస్తున్నారని ఆరోపిస్తూ ఆయనపై విపక్షాలు మొత్తం ఏడు అభియోగాలను మోపాయి. అందువల్ల ఆయన్ను విధుల నుంచి తొలగించాలని కోరుతూ ఇండియా కూటమి పక్షాలు ఉభయ సభల్లోనూ నోటీసులు సమర్పించాయి. 130 మంది మిగతా 2లో..



## గంజాయి పట్టివేత.. ఇద్దరు యువకులు అరెస్ట్



**హనుమకొండ ప్రతినిధి/ పరకాల, ఏప్రిల్ 6 (జనంసాక్షి) :** దామెర పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి అక్రమ రవాణాపై పోలీసులు చర్యలు చేపట్టి ఇద్దరు యువకులను అరెస్ట్ చేశారు. సోమవారం ఉదయం 10:30 గంటల సమయంలో ఎస్ఐ కొంక అశోక్ తన సిబ్బందితో కలిసి లాదెల్ల గ్రామ శివారు శ్రీ అన్నపూర్ణ రైస్ మిల్లు సమీపంలోని సిరి క్రషర్ క్రాస్ రోడ్డులో వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా నెంబర్ ప్లేట్ లేని మోటార్ సైకిల్‌పై వచ్చిన ఇద్దరు వ్యక్తులు పోలీసులను చూసి పారిపోవడానికి ప్రయత్నించగా వారిని అదుపులోకి తీసుకున్నారు. తనిఖీలో వారి వద్ద 210 గ్రాముల గంజాయి లభించడంతో స్వాధీనం చేసుకుని పంచనామా నిర్వహించారు. పట్టుబడిన వారు మేకల అనిల్ కుమార్ (23), బైరపాక రాజేష్ (19)గా గుర్తించారు. వీరు నడికూడ మండలం కంఠాత్మకూర్ గ్రామానికి చెందినవారు. విచారణలో బొల్లికుంట వద్ద బుస్స అరవింద్, ఊకంటి పూర్ణచందర్ రెడ్డి ఏ సన్నీ రెడ్డి వద్ద గంజాయి కొనుగోలు చేసి తీసుకువస్తున్నట్లు ఒప్పుకున్నారు. అనంతరం కేసు నమోదు చేసి పరకాల రూరల్ సీఐ పి. రంజిత్‌రావు నిందితులను రిమాండ్‌కు తరలించి దర్యాప్తు కొనసాగిస్తున్నారు. స్వాధీనం చేసుకున్న గంజాయి విలువ సుమారు రూ.10,000 వరకు ఉంటుందని పోలీసులు తెలిపారు.

## ప్రయివేటు మెడికల్ కళాశాల అక్రమ అధిక ఫీజు వసూళ్లను అరికట్టాలి

### సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ



**హైదరాబాద్ (జనంసాక్షి) :** ప్రయివేటు మెడికల్ కళాశాల అక్రమ అధిక ఫీజు వసూళ్ళను అరికట్టాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలోని ప్రైవేటు మెడికల్ కాలేజీలలో యాజమాన్యం విద్యార్థుల నుండి నాలుగున్నర సంవత్సరాలకు బదులుగా ఐదు సంవత్సరాలకు అక్రమంగా అదనపు ఫీజులు వసూలు చేయడాన్ని వ్యతిరేకిస్తూ, ఉపసంహరించుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రైవేటు మెడికల్ కాలేజీలలో 2091 మంది బి కేటగిరీ విద్యార్థుల నుండి రూ. 11, 50,000లు, 872 మంది సి కేటగిరీకి చెందిన విద్యార్థుల నుండి రూ.23 లక్షల నుండి 26 లక్షల వరకు అధిక ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రులపై 209 కోట్ల రూపాయల అదనపు భారాన్ని వేశారని, కెఎనఆర్‌యుహెచఎస్ రిజిస్ట్రార్ ప్రైవేటు మెడికల్ కాలేజీల ప్రిన్సిపాల్స్‌కు అధిక ఫీజులు వసూలు చేయరాదని సర్క్యులర్ జారీ చేసినా, ప్రయివేటు యాజమాన్యాలు యధావిధిగా వసూలు చేయడం, పైగా విద్యార్థులను మార్కులు తక్కువగా వేసి ఫెయిల్ చేస్తామని బెదిరించినట్టు దృష్టికి వచ్చిందని, ప్రైవేటు మెడికల్ కాలేజీయ యాజమాన్యం రాజకీయ పలుకుబడి కలిగిన వారే యజమానులుగా వుండటం వల్ల తమ రాజకీయ ప్రాబల్యంతో, అధికార పార్టీ అండదండలతో బెదిరింపులకు దిగుతున్నారని, ప్రభుత్వం ఈ విషయంలో వెంటనే జోక్యం చేసుకొని అక్రమంగా అధిక ఫీజులు వసూలు చేస్తున్న సదరు యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా ఇప్పటి వరకు విద్యార్థులను నుండి అదనంగా వసూలు చేసిన ఫీజులను వెంటనే తిరిగి విద్యార్థులకు యిప్పించేందుకు తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## డీజీపీని కలిసిన హ్యాట్రిక్ 'ఓవరాల్ ఛాంపియన్' విజేతలు



**హైదరాబాద్, ఏప్రిల్ 06 (జనంసాక్షి) :** మహారాష్ట్రలోని నాగ్‌పూర్‌లో ఇటీవల ముగిసిన అఖిలభారత పోలీస్ డ్యూటీ మీట్ లో హ్యాట్రిక్ ఓవరాల్ ఛాంపియన్షిప్ పొందిన తెలంగాణ పోలీస్ ప్రతినిధులు డిజిపి బి శివధర్ రెడ్డిని సోమవారం నాడు డిజిపి కార్యాలయంలో కలిశారు. అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన రాష్ట్ర పోలీస్ బృందం, వరుసగా మూడో ఏడాది 'ఓవరాల్ ఛాంపియన్' ట్రోఫీని కైవసం చేసుకుని అద్భుతమైన హ్యాట్రిక్ సాధించిన విషయం విధితమే. 2023-24లో ఉత్తరప్రదేశ్‌లోని లక్నోలో, 2024-25లో జార్ఖండ్‌లోని రాంచీలో జరిగిన పోటీల్లోనూ విజేతగా నిలిచిన తెలంగాణ, ఇటీవల నాగ్‌పూర్ వేదికగా ముగిసిన డ్యూటీ మీట్ లో హ్యాట్రిక్ ఓవరాల్ ఛాంపియన్షిప్ సాధించింది. ఈ సందర్భంగా తనను కలిసిన విజేతలను, అధికారులను డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ బి. శివధర్ రెడ్డి అభినందనలు తెలియజేశారు. సిఐడి అడిషనల్ డిజిపి చారుసిన్హా ,కోచ్ లు డి. ప్రతాప్, ఎం. రామకృష్ణ , టీమ్ మేనేజర్ కె. ప్రసాద్ , వివిధ విభాగాల విజేతలు డిజిపిని కలిసిన వారిలో ఉన్నారు.

## డీజీపీని కలిసిన నార్త్ ఈస్టర్న్ పోలీస్ అకాడమీ అధికారులు



**హైదరాబాద్ (జనంసాక్షి) :** మేఘాలయలోని కేంద్ర హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖకు చెందిన నార్త్ ఈస్టర్న్ పోలీస్ అకాడమీలో ప్రాథమిక శిక్షణ పొందుతున్న తొమ్మిది మంది ప్రొబేషనరీ డీఎస్పీలు, ఐదుగురు క్యాడెట్ సబ్ ఇన్‌స్పెక్టర్ల బృందం 'భారత దర్శన్' అధ్యయన యాత్రలో భాగంగా తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ బి. శివధర్ రెడ్డిని సోమవారం నాడు కలిసింది. డిజిపి కార్యాలయంలో జరిగిన సమావేశంలో వారు తెలంగాణ రాష్ట్ర పోలీస్ పనితీరును, ఇక్కడ అమలు చేస్తున్న అత్యాధునిక సాంకేతిక విధానాలను, శాంతిభద్రతల పరిరక్షణలో అనుసరిస్తున్న విధానాలను గురించి తెలుసుకున్నారు. వివిధ రాష్ట్రాల్లోని పోలీస్ వ్యవస్థల పనితీరు, అక్కడి వృత్తిపరమైన సంస్కృతిని అధ్యయనం చేయడం ద్వారా తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకోవడం ఈ శిక్షణ యాత్ర ప్రధాన ఉద్దేశమని అధికారులు తెలిపారు. దేశంలోని భిన్నత్వాన్ని గమనిస్తూ, జాతీయ సమగ్రతను కాపాడటంలో పోలీసుల పాత్రను అర్థం చేసుకోవడం ఈ పర్యటనలో మరో కీలక అంశమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా డిజిపి బి. శివధర్ రెడ్డి శిక్షణార్థులతో మాట్లాడుతూ... వృత్తిపరమైన మెళకువలను వివరించడమే కాకుండా, ప్రజా సేవలో అంకితభావంతో పనిచేయాలని వారికి దిశానిర్దేశం చేశారు. తెలంగాణ పోలీసు విభాగం సాధించిన ప్రగతిని, ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానాలను యువ అధికారులు అడిగి తెలుసుకున్నారు. శాంతిభద్రతల అదనపు డిజిపి మహేష్ ఎం భగవత్, డిప్యూటీ అసిస్టెంట్ డైరెక్టర్ పర్వేజ్ షేక్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పాతబస్తీని మజ్లిస్‌కు రాసిచ్చారా?

- దౌర్జన్యాలు, దోపిడీ, దొంగతనాలు చేసుకోవడానికి అనుమతిచ్చారా?
- జీహెచ్ఎంసీ అధికారులు, పోలీసులపై దాడులు చేస్తున్నా చర్యలు తీసుకోరా?
- కాంగ్రెస్ పాలనలో హిందువులకు రక్షణ లేదు
- రేవంత్ రెడ్డిపై నిప్పులు చెరిగిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్
- పాతబస్తీలోని మురళీధర్ ఆలయాన్ని దర్శించుకున్న బండి సంజయ్



**హైదరాబాద్ (జనంసాక్షి) :** అక్రమ నిర్మాణాల కూల్చివేతకు వెళ్లిన జీహెచ్ఎంసీ అధికారులు, పోలీసులపై దాడులకు తెగబడ్డ మజ్లిస్ నేతలను అరెస్ట్ చేయకపోవడంపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మండిపడ్డారు. అక్రమ నిర్మాణాలు కూల్చిన చోటే గంటల వ్యవధిలో మళ్లీ నిర్మాణాలు చేపట్టినా చేష్టలూడిగిపోవడం సిగ్గు చేటు అని విమర్శించారు. "సీఎం గారు... పాతబస్తీని మజ్లిస్ కు రాసిచ్చారా? వాళ్లు ఎవరిపైనైనా దాడులు, దౌర్జన్యాలు, దోపిడీలు, దొంగతనాలు చేసుకోవడానికి పర్మిషన్ ఇచ్చారా? పాతబస్తీకి ఒక రూల్, ఇతర ప్రాంతాలకు మరో రూల్ ను అమలు చేస్తున్నారా?"అని ప్రశ్నించారు. సోమవారం సాయంత్రం పాతబస్తీలోని హైకోర్టు సమీపంలోని మురళీధర్ ఆలయాన్ని సందర్శించిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ అనంతరం బెంగాలీ కుటుంబాలతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. చొరబాటు దారుల ఓట్లతో గెలవాలని మమతా బెనర్జీ కుట్రలు చేస్తోందన్నారు. బంగ్లా చొరబాటుదారులతో దేశ భద్రతకు ముప్పు వాటిల్లిందని ఆందోళన వ్యక్తం చేశారు. బెంగాల్ సరిహద్దుల్లో ఫెన్సింగ్ వేయనీయకుండా మమతా బెనర్జీ ప్రభుత్వం ఇబ్బందులు సృష్టిస్తోందదన్నారు. దేశభక్తులకు, దేశ ద్రోహులకు మధ్య జరుగుతున్న ఎన్నికల్లో బీజేపీకి ఓట్లు వేయించి గెలిపించాలని బెంగాలీ కుటుంబాలను అభ్యర్థించారు. అనంతరం బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధులు ఎన్వీ సుభాష్, జె.సంగప్ప, పుల్లారావు యాదవ్, బీజేపీ జిల్లా అధ్యక్షులు ఉమామహేందర్, లంకల దీపక్ రెడ్డి తదితరులతో కలిసి బండి సంజయ్ మీడియాతో మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డిపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. హైదరాబాద్‌లో దాదాపు 60 వేల మంది బెంగాలీలు నివసిస్తున్నారు. పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో ఇక్కడున్న వాళ్ల బంధువులు, స్నేహితులు, శ్రేయోభిలాషులతో మాట్లాడి బీజేపీకి ఓటేయించాలని కోరారు. బీజేపీకి ఓటేయిస్తామని హైదరాబాద్ లోని బెంగాలీ సమాజమంతా హామీ ఇచ్చారు. బెంగాల్ లో మమతా బెనర్జీ శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తోంది. బంగ్లాదేశ్ చొరబాటుదారులకు రెడ్ కార్పెట్ పరుస్తూ దేశ భద్రతకు ముప్పు కలిగేలా చేస్తున్నారు. బెంగాల్‌లో ఉండలేక చాలా మంది బెంగాలీలు హైదరాబాద్ వచ్చి స్థిరపడ్డారని, పాతబస్తీలోనూ బెంగాలీ కుటుంబాలు ఉండలేని విధంగా పరిస్థితులు నెలకొన్నాయని, 2014 కంటే ముందే యూపీఏ పాలనలో బంగ్లాదేశ్, ఇతర దేశాల నుండి అక్రమంగా వేల మంది హైదరాబాద్‌కు వచ్చారని, కాంగ్రెస్, బీఆర్ఎస్ పాలకులు రోహింగ్యాలకు రేషన్ కార్డులు, ఓటర్ కార్డులిచ్చి రెడ్ కార్పెట్ పర్చారు. చొరబాటుదారులతో దేశ భద్రతకు ముప్పు వాటిల్లే ప్రమాదం ఏర్పడిందని, బెంగాల్ సరిహద్దుల్లో ఫెన్సింగ్ వేసేందుకు కేంద్రం ముందుకొస్తే... మమతా బెనర్జీ అడ్డంకులు సృష్టిస్తోందని, చొరబాటుదార్ల ఓట్లతో గెలవాలని మమతా బెనర్జీ ప్రభుత్వం కుట్రలు చేస్తోందని, దేశభక్తులకు, దేశ ద్రోహులకు మధ్య బెంగాల్ లో ఎన్నికలు జరగబోతున్నాయి. బీజేపీకి ఓటేసి దేశ భద్రతలో భాగస్వాములు కావాలని బెంగాల్ ప్రజలను కోరారు. పాతబస్తీలో కొంత మంది బెంగాలీ కుటుంబాల పిల్లలను మజ్లిస్ గూండాలు డ్రగ్స్ ఎరవేసి లోబర్చుకునే ప్రయత్నం చేశారని, మజ్లిస్ గూండాల అరాచకాలకు పోలీసులూ వత్తాసు పలకడం సిగ్గు చేటు. పాతబస్తీలో అక్రమ నిర్మాణాలను కూల్చేందుకు వెళ్లిన జీహెచ్ఎంసీ అధికారులు, పోలీసులపై మజ్లిస్ ఎమ్మెల్సీ, నాయకులు అడ్డుకుని దౌర్జన్యం చేసినా చర్యలు తీసుకునే పాపాన పోలేదని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతగానితనానికి నిదర్శనమని, మజ్లిస్ కు రేవంత్ రెడ్డి పూర్తిగా దాసోహమయ్యారని, ఫలితంగా జీహెచ్ఎంసీ కూల్చిన అక్రమ నిర్మాణాల స్థలంలో మళ్లీ మజ్లిస్ నేతలు నిర్మాణాలు చేపట్టినా చేష్టలుడిగి చూస్తుండటం సిగ్గు చేటు. రేవంత్ రెడ్డి సీఎంగా, హోం మంత్రిగా ఉన్నా ఏమీ చేయలేని అసమర్థుడి మిగిలారని తెలిపారు. హైడ్రా పేరుతో పేదల ఇండ్లు కూలుస్తుంటే అడ్డుకుంటే బీజేపీ కార్యకర్తలపై, పేదలపై లాఠీ ఛార్జ్ చేసి కేసులు పెట్టారు. పాతబస్తీలో మాత్రం అక్రమ నిర్మాణాలను కూలుస్తున్న అధికారులపై మజ్లిస్ దాడులు చేస్తున్నా కనీసం కేసులు పెట్టలేని అసమర్థ సర్కార్ నడుస్తోంది. పాతబస్తీని మజ్లిస్ నేతలకు పూర్తిగా ధారాదత్తం చేశారా? పాతబస్తీలో ఒక రూలు... ఇతర ప్రాంతాలకు మరో రూల్ అమలు చేస్తున్నారా? మజ్లిస్ నేతలు పాతబస్తీలో దొంగతనాలు, దోపిడీలుసహా ఏదైనా చేసేందుకు లైసెన్స్ ఇచ్చారా? అని ప్రశ్నించారు.

## స్మశానాలనూ వదలకుండా ఆక్రమణలు

- హైడ్రా ప్రజావాణికి 53 ఫిర్యాదులు



**హైదరాబాద్, ఏప్రిల్ 06 (జనంసాక్షి) :** స్మశానవాటికలను కూడా కబ్జాదారులు వదలడంలేదు. తాత ముత్తాతలు నుంచి వినియోగించే స్మశాన వాటికను ఇంటి స్థలాలుగా మార్చేసి కబ్జాలు చేస్తున్నారని పలువురు హైడ్రా ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. మల్కాజిగిరి పాత నేరేడ్‌మెట్ న్యూ విద్యానగర్ కాలనీ సర్వేనంబరు 153/1 లో గల 7 గుంటల స్థలం మండల రెవెన్యూ రికార్డుల ప్రకారం స్మశానవాటికగా నమోదైంది. దీనిని ఇంటి స్థలంగా పేర్కొంటూ కబ్జా చేస్తున్నారని.. వెంటనే కాపాడాలని హైడ్రా ప్రజావాణిలో నేరేడ్‌మెట్ ముదిరాజ్ సంఘం విజ్ఞప్తి చేసింది. కుత్బుల్లాపూర్ మండలం, గ్రామంలోని సర్వే నంబరు 148 - 155 సర్వే నంబర్ల మధ్య ఉన్న ప్రభుత్వ భూమి మొగుల్ల చెరువు బఫర్‌లో ఉన్న 23 గుంటల స్థలం కబ్జాలను ఆపాలని ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. శేరిలింగంపల్లి మండలంలోని గోపన్నపల్లిలో 6.18 ఎకరాల్లో వసుంధర ఎస్టేట్స్ పేరిట 1999లో లే ఔట్ వేయగా.. ఇందులోని 2.10 ఎకరాల భూమిని వ్యవసాయ భూమిగా మళ్లీ అమ్మేశారని.. పాత లే ఔట్ ప్రకారం అందులోని రహదారులు, పార్కులు కాపాడి.. ఆ లే ఔట్‌కు జీవం పోయాలని పలువురు హైడ్రాను కోరారు. అత్తాపూర్ సమీపంలోని మొఘల్ కా నాలా ప్రాంతంలో కొందరు వ్యక్తులు మూసీ నదిలో ఆక్రమణలకు పాల్పడుతున్నారని.. రోజుకు సుమారు 50 ట్రక్కుల చెత్తను అక్కడ పోసి చదును చేస్తున్నారని అక్కడి స్థానికులు ఫిర్యాదు చేశారు. దేవాదాయ శాఖకు చెందిన భూమిని నకిలీ క్లెయిమ్‌లు చేస్తున్నారని మరో ఫిర్యాదు వచ్చింది. కుకట్‌పల్లి గ్రామం, బాలానగర్ మండల పరిధిలో ఉన్న సుమారు 59 ఎకరాలు 6 గుంటల విలువైన భూమి (దాదాపు రూ.6,000 కోట్లు)పై తప్పుడు పత్రాలతో హక్కులు క్లైమ్ చేస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇలా హైడ్రా ప్రజావాణికి మొత్తం 53 ఫిర్యాదులందగా.. వాటిని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ పరిశీలించి పరిష్కార బాధ్యతలను సంబంధిత అధికారులకు అప్పగించారు.

## విజేతలకు బహుమతులు అందజేసిన ఉప్పల




**హైదరాబాద్ (జనంసాక్షి) :** క్రీడా రంగంలో మహిళలకు ప్రోత్సాహం అందించే దిశగా నిర్వహిస్తున్న అస్మిత ఖేలో ఇండియా ఉమెన్స్ నేషనల్ సైక్లింగ్ లీగ్ పోటీలను నాగోల్, బండ్లగూడ లో విజయవంతం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మహిళలు క్రీడల్లో ముందుకు రావడం ఎంతో ఆనందదాయకమని, కేంద్ర ప్రభుత్వం క్రీడలకు మరింత ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. యువతిలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించేందుకు ఇటువంటి పోటీలు ఎంతో ఉపయోగకరమని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇస్తూ క్రీడాకారులను అన్ని విధాలా అండగా వుంటుంది అని ఆయన అన్నారు. ఈ సైక్లింగ్ పోటీల్లో 20 రాష్ట్రాల నుండి (సౌత్,ఈస్ట్ ,వెస్ట్, నార్త్) మంది గర్ల్స్ సబ్-జూనియర్, జూనియర్, ఎలైట్ విభాగాల్లో 120 మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

సైక్లింగ్ పోటీల ఫలితాలు ఇలా ఉన్నాయి. మాస్ స్టార్ట్ సబ్ జూనియర్ విభాగంలో బంగారు పతకం దీపిక ఫడతరే (సౌత్ జోన్), సిల్వర్ పతకం మంసీ కిషోర్ మహాజన్ (వెస్ట్ జోన్), బ్రాంజ్ పతకం మినీ (ఈస్ట్ జోన్), మాస్ స్టార్ట్ ఉమెన్ జూనియర్ విభాగంలో బంగారు పతకం నార్కర్ జూయి గజానన్ (వెస్ట్ జోన్), సిల్వర్ పతకం జలవడియా హెనీ మనీష్ కుమార్ (వెస్ట్ జోన్), బ్రాంజ్ పతకం కోకిలా చవాన్ (సౌత్ జోన్), మాస్ స్టార్ట్ ఉమెన్ ఎలైట్ విభాగంలో బంగారు పతకం జ్యోతి కుమావత్ (వెస్ట్ జోన్), సిల్వర్ పతకం కీర్తి నాయక్ (సౌత్ జోన్), బ్రాంజ్ పతకం లక్ష్మి కుమారి (ఈస్ట్ జోన్), (ఇండివిడ్యువల్ టైం ట్రయల్) సబ్ జూనియర్ విభాగంలో బంగారు పతకం దీపిక ఫడతరే (సౌత్ జోన్), సిల్వర్ పతకం పికీ కుమారి (ఈస్ట్ జోన్), బ్రాంజ్ పతకం మంసీ కిషోర్ మహాజన్ (వెస్ట్ జోన్), ఉమెన్ జూనియర్ -ఐటిటి విభాగంలో బంగారు పతకం నార్కర్ జూయి గజానన్ (వెస్ట్ జోన్), సిల్వర్ పతకం జలవడియా హెనీ మనీష్ కుమార్ (వెస్ట్ జోన్), బ్రాంజ్ పతకం కోకిలా చవాన్ (సౌత్ జోన్) సాధించారు.

ఉమెన్ ఎలైట్ మాస్ స్టార్ట్ (2వ ఈవెంట్) విభాగంలో బంగారు పతకం కీర్తి నాయక్ (సౌత్ జోన్), సిల్వర్ పతకం ధాపు, బ్రాంజ్ పతకం జ్యోతి కుమావత్ (వెస్ట్ జోన్), ఆర్డినరీ సైకిల్ కేటగిరీ విభాగంలో బంగారు పతకం నవీన్ వాల్లెటీ (సౌత్ జోన్), సిల్వర్ పతకం దీక్షిత (సౌత్ జోన్), బ్రాంజ్ పతకం దీపిక కున్న (సౌత్ జోన్), రేసింగ్ సైకిల్ కేటగిరీ (12--14 సంవత్సరాలు) విభాగంలో బంగారు పతకం తనిష్కా సాల్వేర్ (సౌత్ జోన్), సిల్వర్ పతకం సహిత్య ఉదారి (సౌత్ జోన్), బ్రాంజ్ పతకం జోహా మిశ్రా (సౌత్ జోన్) సాధించారు. ఈ కార్యక్రమంలో సంజీవ రెడ్డి , శంతన్, సెంట్రల్ వాటర్ బోర్డ్ రీజనల్ డైరెక్టర్ నల్లి జ్యోతి కుమార్, వోబులేశ్ యాదయ్య, మేజర్ జనరల్ శ్రీనివాస్, నిర్వాహకులు డాక్టర్ మాక్స్‌వెల్ శ్రీకాంత్ పాషా పలువురు క్రీడా ప్రముఖులు, నాయకులు, క్రీడాకారిణులు కోచ్ లు, స్థానికులు పాల్గొన్నారు.

# నేచర్ క్యూర్‌లో ఈట్ రైట్ మేళా

- పాల్గొన్న మంత్రి దామోదర రాజనర్సింహ




**హైదరాబాద్, ఏప్రిల్ 6 (జనంసాక్షి) :** ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు, పోషకాహారంపై ట్రైనింగ్ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ మేళాలో సోమవారం సాయంత్రం మంత్రి దామోదర్ రాజనర్సింహ పాల్గొన్నారు. ఉదయం 10 గంటల నుంచి బల్కంపేటలోని నేచర్ క్యూర్ హాస్పిటల్‌లో ఈట్ రైట్ మేళాను నిర్వహించారు. ఈట్ రైట్ మేళాలో భాగంగా ఏర్పాటు చేసిన వివిధ స్టాల్స్‌ను మంత్రి సందర్శించారు. నాణ్యమైన, ఆరోగ్యకరమైన ఆహార పదార్థాలతో పలువురు ఫుడ్ వెంటర్స్ స్టాల్స్ ఏర్పాటు చేశారు. మిల్లెట్లతో తయారు చేసిన ఆహార పదార్థాలతో ఏర్పాటు చేసిన స్టాల్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. మిల్లెట్స్‌తో తయారు చేసిన ఐస్ క్రీమ్, కాఫీ, తదితర పదార్థాలను మంత్రి రుచి చూసి, తయారీ పద్ధతిని అడిగి తెలుసుకున్నారు. పాలు, పండ్లు, కాయగూరలు, మసాల దినుసులు, చిరుధాన్యాలు, టీ పౌడర్ , పప్పు దినుసుల్లో కల్తీని ఎలా గుర్తించాలో తెలుపుతూ ఫుడ్ సేఫ్టీ అధికారులు స్టాల్స్ ఏర్పాటు చేశారు. ఆహార పదార్థాల్లో జరిగిన కల్తీని ఎలా గుర్తించాలో, ఫుడ్ సేఫ్టీ అధికారులు, సైంటిస్టులు మంత్రికి వివరించారు. ఆయా పద్ధతులను ప్రజల్లోకి తీసుకెళ్లి, వారికి అవగాహన కలిగేలా విస్తృతంగా ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని ఈ సందర్భంగా ఆరోగ్యశాఖ అధికారులకు మంత్రి సూచించారు. ఇప్ప పువ్వుతో లడ్డులు, ఇతర ఆహార పదార్థాలను తయారు చేసి.. సక్సెస్‌ఫుల్‌గా బిజినెస్ రన్ చేస్తున్న మహిళా సంఘం సభ్యురాలిని మంత్రి ప్రత్యేకంగా అభినందించారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం అమలు చేస్తున్న, ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాన్ని ఈ సందర్భంగా మంత్రి గుర్తు చేశారు. స్టాళ్ల సందర్శన అనంతరం జరిగిన సభలో స్ట్రీట్ ఫుడ్ వెండర్స్‌కు మంత్రి రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్లు అందించారు. ఫుడ్ సేఫ్టీ నిబంధనలు పాటిస్తూ, ఆహార నాణ్యత ప్రమాణాలు పాటిస్తున్న పలు హోటళ్లు, రెస్టారెంట్ల ప్రతినిధులకు హైజీన్ సర్టిఫికెట్లను మంత్రి అందజేశారు. ఫుడ్ సేఫ్టీ - న్యూట్రీషియస్ ఫుడ్ ట్రైనింగ్‌లో పాల్గొన్న వారికి పార్టిసిపేషన్ సర్టిఫికెట్లు అందజేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. ఏం తినాలో, ఎంత తినాలో తెలుసుకోవడం ఎంత ముఖ్యమో, మనం తింటున్న ఆహార నాణ్యత గురించి తెలుసుకోవడం కూడా అంతే ముఖ్యం అని పేర్కొన్నారు. 'మంచి ఆహారపు అలవాట్ల గురించి, ఆరోగ్యకరమైన ఆహార పదార్థాల గురించి తెలుసుకోవడానికి ఈట్ రైట్ మేళా వంటి కార్యక్రమాలు ఇందుకు ఎంతో దోహదపడుతాయి. ఆరోగ్యం బాగున్నప్పుడే, జీవితం ఆనందంగా ఉంటుందన్న విషయాన్ని బిజీ లైఫ్‌లో పడి మనం మర్చిపోతున్నాం. డబ్బు, ఉద్యోగం, సౌకర్యాలు అన్నీ ఉన్నా? ఆరోగ్యం లేకపోతే వాటికి విలువ ఉండదు. ఇటీవలి కాలంలో మన ఆహారపు అలవాట్లు మారిపోయాయి. బయట ఆహారం, ప్రాసెస్డ్ ఫుడ్ వినియోగం పెరిగింది. దీంతో పాటు, శారీరక శ్రమ, ఫిజికల్ యాక్టివిటీ తగ్గిపోయింది. ఇది ఆందోళన కలిగించే విషయం. రోజూ కనీసం 30 నిమిషాలైనా వ్యాయామం చేయడం చాలా అవసరం. వాకింగ్, యోగా, గేమ్స్... ఏదైనా ఒకటి మన నిత్య జీవితంలో భాగం కావాలి. శరీరం కదిలితేనే ఆరోగ్యం బాగుంటుంది. శారీరక ఆరోగ్యం మాత్రమే కాదు.. మానసిక ప్రశాంతత కూడా అంతే ముఖ్యమైనది. ఈ రోజుల్లో ఒత్తిడి, ఆందోళన ఎక్కువవుతున్నాయి. సమయానికి తినకపోవడం, నిద్రలేమి, వ్యాయామం లేకపోవడం వంటివన్నీ మన మనసుపై కూడా ప్రభావం చూపుతున్నాయి. సరైన ఆహారం, వ్యాయామం, మంచి నిద్ర ఉంటేనే మనిషి సంపూర్ణ ఆరోగ్యంతో ఉంటారు. ఈ పరిస్థితుల్లో, 'ఈట్ రైట్' అనే భావన చాలా కీలకం. మనము తినే ఆహారమే, మన ఆరోగ్యంపై ప్రభావం చూపుతుంది కాబట్టి, ఏం తినాలో, ఎక్కడ తినాలో ప్రజలు తెలుసుకోవాలి. వీలైనంత వరకూ ఇంట్లో వండిన ఆహార పదార్థాలనే తినడం మంచిది. ఆహారంతో పాటు ప్రతిరోజు వ్యాయామం చేయాలి, మనసుకు ప్రశాంతత కలిగించే జీవనశైలిని అలవరచుకోవాలి. ఆహార కల్తీ జరుగుతున్నట్టు మీ దృష్టికి వస్తే, వెంటనే పోలీసులకు లేదా ఫుడ్ సేఫ్టీ అధికారులకు లేదా ఆరోగ్యశాఖ అధికారులకు సమాచారం ఇవ్వండి. తక్షణమే కఠిన చర్యలు తీసుకునే బాధ్యత మాది.' అని మంత్రి ప్రజలకు సూచించారు.

జనంసాక్షి
www.janamsakshi.org
మంగళవారం
7 ఏప్రిల్ 2026

# ప్రపంచ వ్యాప్తంగా "ప్రజాస్వామ్యానికి" ప్రమాదం దాపురించిందా?




ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్యంగా చెప్పబడే అమెరికా రాజకీయ వ్యవస్థ ఈరోజు ఒక ప్రమాదకర మలుపు వద్ద నిలిచింది. వ్యక్తి ప్రవర్తన, అధికార దుర్వినియోగం వంటి అంశాలను మాత్రమే చూసి సమస్యను అర్థం చేసుకోవడం సరిపోదు. అసలు సమస్య వ్యవస్థలోనే దాగి ఉంది. అధికార కేంద్రాలు, కార్పొరేట్ ప్రయోజనాలు, రాజకీయ సంస్థలు ఇవి అన్నీ కలిసి ఒక కొత్త విధమైన శక్తి నిర్మాణాన్ని సృష్టించాయి. ఇది ప్రజాస్వామ్యానికి బదులుగా "పెట్రోక్రసీ"గా మారిపోతున్నదనే వాదనను విస్మరించలేం.

అధ్యక్ష పదవి అమెరికాలో రాజ్యాంగపరంగా పరిమితుల మధ్య ఉండాల్సినది. కానీ ఇటీవలి కాలంలో కార్యనిర్వాహకుని ఆదేశాల (ఎక్సిక్యూటివ్ ఆర్డర్స్) విపరీత వాడకం ఒక కొత్త ధోరణిని చూపుతోంది. సాధారణంగా కాంగ్రెస్ (అమెరికా లో పార్లమెంట్) లో చర్చించి, చట్టాలు రూపొందించాల్సిన అంశాలను ఒక్క వ్యక్తి (డోనాల్డ్ ట్రంప్) నిర్ణయాలుగా మారుస్తున్న ఈ పద్ధతి ప్రజాస్వామ్య సూత్రాలపై ప్రత్యక్ష దెబ్బ. ముఖ్యంగా రెండో సారి అమెరికా అధ్యక్షుడిగా పదవిని చేపట్టిన మెదటి సంవత్సర కాలం లోనే వందలాది ఎక్సక్యూటివ్ (ఆర్డర్స్) ఆదేశాలు జారీ చేయడం అనేది అధికార కేంద్రీకరణకు సంకేతం. చరిత్రలో ఇంత భారీ స్థాయిలో ఈ విధమైన నిర్ణయాలు తీసుకున్న ఉదాహరణలు చాలా అరుదు. ఇది కేవలం పరిపాలనా శైలి కాదు. వ్యవస్థలను తనకు అనుకూలంగా మలుచుకొనే ప్రయత్నం.

ఇక్కడ ప్రధాన మైన సందేహాలతో కూడిన ప్రశ్నలు వస్తుంటాయి… ఇలాంటి నియంతృత్వ నిర్ణయాలు జరిగి పోతుంటే అమెరికాలో… పార్లమెంట్ (కాంగ్రెస), ఫెడరల్ కోర్టులు, ఇతర రాజ్యాంగ సంస్థలు ఎందుకు అడ్డుకోలేకపోతున్నాయి? దీని సమాధానం రాజకీయ ఆర్థిక సంబంధాల్లో ఉంది. అమెరికా ఎన్నికల వ్యవస్థలో కార్పొరేట్ నిధుల పాత్ర గత రెండు దశాబ్దాల్లో గణనీయంగా పెరిగిపోయింది. ప్రత్యేకంగా ఆయిల్ అండ్ గ్యాస్ పరిశ్రమలు ఎన్నికలపై భారీగా పెట్టుబడులు పెట్టడం వల్ల, విధానాలు కూడా అదే దిశలో మలచబడుతున్నాయి. 2024 ఎన్నికలలో మాత్రమే ఈ రంగం వందల మిలియన్ల డాలర్లు ఖర్చు చేసింది. దానికి ప్రతిఫలంగా పన్ను మినహాయింపులు, పర్యావరణ చట్టాల సడలింపులు, పునరుత్పాదక శక్తిపై తగ్గించిన ప్రోత్సాహాలు కనిపిస్తున్నాయి. అంతర్జాతీయంగా ఐఎంఎఫ్ అంచనాల ప్రకారం ప్రపంచవ్యాప్తంగా ఫాసిల్ ఫ్యూయెల్ సబ్సిడీలు ప్రతి సంవత్సరం ట్రిలియన్ల డాలర్ల స్థాయిలో ఉన్నాయి. ఇది కేవలం ఆర్థిక అంశం మాత్రమే కాదు. పాలనా విధానాలను నిర్దేశించే శక్తి కూడా.

ఇప్పుడు అమెరికాలో న్యాయవ్యవస్థ కూడా పూర్తిగా స్వేచ్ఛగా, స్వతంత్రంగా పనిచేయలేని పరిస్థితి ఏర్పడుతోంది. కోర్టులు కొన్ని నిర్ణయాలను నిలిపివేసినా, వాటిని అమలు చేయడంలో ప్రభుత్వ యంత్రాంగం నిర్లక్ష్యం చూపడం లేదా ఆలస్యం చేయడం ఒక కొత్త ధోరణిగా మారింది. "చట్టపరమైన భాషలోనే చట్టాన్ని తప్పించుకోవడం" అనే విధానం నిరంకుశ పాలనలలో కనిపిస్తోంది. టర్కీ, హంగరీ, రష్యా వంటి దేశాల్లో ఇదే నమూనా అమలు చేయబడింది. ఇప్పుడు అదే విధానం అమెరికాలో కూడా కనిపించడం ఆందోళనకరం. (మీరు సరిగ్గా పరిశీలించి చూస్తే మన భారత దేశంలో కూడా ఇలాంటి ధోరణి అన్ని వ్యవస్థలు కేంద్ర ప్రభుత్వానికి అనుకూలంగా పనిచేస్తున్న ధోరణి సూఛాయగ కనిపిస్తున్నాయి.)

ఇప్పుడు… అంతర్జాతీయ రాజకీయాల్లో కూడా ఈ ప్రభావం స్పష్టంగా కనిపిస్తోంది. వాణిజ్య యుద్ధాలు, అధిక టారిఫ్‌లు, ఆర్థిక ఒత్తిడులు ఇవి అన్నీ ప్రపంచ ఆర్థిక వ్యవస్థను అస్థిరత వైపు నెడుతున్నాయి. చైనా, యూరప్, భారత్ వంటి దేశాలపై అమెరికా విధించిన టారిఫ్‌లు… సార్వభౌమాధికారం కలిగిన దేశాల మధ్య స్వేచ్ఛగా జరిగే ఎగుమతులు, దిగుమతుల వాణిజ్య ఒప్పందాల సరఫరా గొలుసులను విచ్ఛిన్నం చేస్తున్నాయి. భారతదేశం వంటి అభివృద్ధి చెందుతున్న దేశాలపై ఇది ద్వంద్వ ప్రభావం కలిగిస్తోంది. ఒకవైపు ఐటీ, ఫార్మా రంగాలపై ఒత్తిడి పెరుగుతుండగా, మరోవైపు గ్లోబల్ మాంద్యం ప్రమాదం ఉద్యోగ అవకాశాలను దెబ్బతీస్తోంది. ఇక పై హైదరాబాద్, బెంగళూరు , తమిళనాడు వంటి నగరాల్లో ఐటీ ఆధారిత ఉపాధిపై దీని ప్రభావం మరింత ప్రభావవంతంగా స్పష్టంగా కనిపించే అవకాశం ఉంది. ఇప్పటికే ఈ ప్రక్రియ ప్రారంభం అయింది.

ఇంకా ప్రమాదకర అంశం ఏమిటంటే? అణు ఆయుధాల నియంత్రణ. ఒకే వ్యక్తి చేతిలో అమెరికా దేశం అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ చేతిలో అణు దాడి నిర్ణయం (పిచ్చోడి చేతిలో రాయిలా) ఉండటం. ప్రజాస్వామ్య సూత్రాలకు విరుద్ధం మాత్రమే కాదు, మానవాళి భవిష్యత్తుకే ముప్పు. ప్రపంచంలో ఉన్న అణు శస్త్రాగారాలు చూస్తే, ఒక తప్పు నిర్ణయం కోట్లాది ప్రాణాలను క్షణాల్లో నాశనం చేయగలదు. అంతర్జాతీయ చట్టాలు, సంస్థలు ఉన్నప్పటికీ, పెద్ద దేశాలపై వాటి ప్రభావం పరిమితమే. ఐక్యరాజ్యసమితి వంటి సంస్థల్లో వీటో అధికారాలు ఉన్నంత వరకు, శక్తివంతమైన దేశాలు తమ బాధ్యతల నుంచి తప్పించుకునే అవకాశాలు కొనసాగుతూనే ఉంటాయి.

ఈ మొత్తం పరిస్థితిని విశ్లేషిస్తే, ఇది కేవలం వ్యక్తి నాయకత్వం వల్ల వచ్చిన సంక్షోభం మాత్రమే కాదు. ఇది వ్యవస్థలోని లోపాల ఫలితం కూడా. మార్క్సిస్టు దృక్పథంలో చూస్తే, రాష్ట్రం (దేశం)(రాజ్యం) ( స్టేట్) పాలక వర్గాల ప్రయోజనాలను రక్షించే సాధనం. గ్రాంసీ చెప్పినట్లు, మీడియా, సంస్కృతి, రాజకీయాలు…ఇవి అన్నీ కలగలిసి ప్రజలపై ఈ అంగీకారాన్ని సృష్టిస్తాయి. (ఇది చాలా ప్రమాదకరమైన పరిణామం) (మన వేలు తోనే మన కన్ను పొడుచుకొనే ప్రక్రియ) అంబేద్కర్ హెచ్చరించినట్లు, రాజ్యాంగం ఎంత గొప్పగా ఉన్నా దాన్ని అమలు చేసే వ్యక్తులు, సంస్థలు బలహీనపడితే ప్రజాస్వామ్యం నిలబడదు. ఇప్పటికే మన భారత దేశంలో రాజ్యాంగ ప్రక్రియ ద్వారా బ్రూటల్ మెజారిటీతో మోదీ ప్రభుత్వం పార్లమెంటులో ఎలాంటి చర్చలు లేకుండానే విపక్షాల ఆందోళనలను, అభ్యంతరాలు లెక్క చేయకుండానే ప్రజా వ్యతిరేక, కార్మిక,కర్షక, బిల్లులు అనేకం ఆమోదం పొంది. రాష్ట్రపతి అనుమతి సంతకంతో అవి చట్టాలుగా రూపొందుతాయి.

అయితే ఈ సమస్యలకు పరిష్కారం ఏమిటి? వ్యక్తులను (పాలకులను) మార్చడం మాత్రమే సరిపోదు. వ్యవస్థాత్మక మార్పులు అవసరం. ఎన్నికల నిధులపై కఠిన నియంత్రణ, కార్పొరేట్ ప్రభావాన్ని తగ్గించే చట్టాలు, అణు ఆయుధాల నియంత్రణపై సమిష్టి నిర్ణయాలు, పర్యావరణ పరిరక్షణకు కట్టుబాటు…ఇవి అన్నీ అవసరం. అంతేకాదు, అంతర్జాతీయ స్థాయిలో కూడా సంస్కరణలు లేకుండా సమస్యకు పూర్తి పరిష్కారం కనిపించదు. బ్రిక్స్ వంటి వేదికలు డాలర్ ఆధిపత్యానికి ప్రత్యామ్నాయం చూపే ప్రయత్నం చేస్తున్నాయి, కానీ అవి ఇంకా ప్రారంభ దశలోనే ఉన్నాయి.

చివరగా చెప్పాల్సింది ఒకటే…."ప్రజాస్వామ్యం" అనేది ఒక "స్థిరమైన వ్యవస్థ" కాదు; అది నిరంతరం ప్రజలు జాగరూకతతో, చైతన్యం కలిగి పోరాడాల్సిన ప్రక్రియ. కార్పొరేట్ శక్తులు, రాజకీయ అధికారాలు కలిసి, మెలిసి "చెట్టాపట్టాలేసుకుని" పనిచేస్తున్నప్పుడు, ప్రజాస్వామ్యం కేవలం ఓ సిద్ధాంత రూపకల్పనగా మిగిలిపోతుంది. ఈ పరిస్థితిని గుర్తించి, వ్యవస్థను సరిచేసే దిశగా కదలకపోతే, భవిష్యత్తులో ప్రపంచం మరింత అస్థిరత, అసమానత, ఘర్షణల వైపు నడుస్తుంది. ఇది కేవలం అమెరికా సమస్య మాత్రమే కాదు. ప్రపంచ ప్రజాస్వామ్యాలందరికీ ఒక హెచ్చరిక.



డాక్టర్ కోలాహలం రామ్ కిశోర్
9849328496.

# యుద్ధం: విధ్వంసం నుండి విముక్తి వరకు

యుద్ధం అనగా రెండు లేదా అంతకంటే ఎక్కువ దేశాలు, రాజ్యాలు లేదా గుంపుల మధ్య కలిగే సాయుధ సంఘర్షణ. ఇది సాధారణంగా భూభాగం, అధికారం, ధర్మం లేదా స్వార్థ ప్రయోజనాల కోసం జరుగుతుంది.

ప్రస్తుత ప్రపంచం యుద్ధాల నిప్పుల మధ్య కూరుకుపోయి, ప్రతి నిమిషం నెత్తుటి సాక్షిగా మారుతోంది. ఈ సందర్భంలో యుద్ధ వ్యతిరేకతను, శాంతి సందేశాన్ని కవిత్వంగా మలిచిన ఈ సంకలనం ఒక అక్షరాయుధం. 341 మంది ప్రముఖ కవుల రచనలతో నిర్మించబడిన ఈ గ్రంథం, మానవాళి రక్తచరిత్రకు అద్దం పడుతూ, శాంతి కోసం సామూహిక ప్రార్థన చేస్తుంది. ఈ సంకలనం కేవలం ఒక కవితల పుస్తకం కాదు; ఇది మానవజాతి చరిత్రలో ఆరుగాలం సాగుతున్న రక్తపాతానికి వ్యతిరేకంగా వినిపించిన సామూహిక ఆర్తనాదం. అనాదిగా అగ్రరాజ్యాల ఆధిపత్య పోరులో బలైపోతున్న సామాన్యులకు, అమాయకులకు బ్రతుకు చిత్రం. డాక్టర్ జల్ది విద్యాధరరావు, సరికొండ నరసింహారాజుల సంపాదకత్వంలో వెలువడిన "యుద్ధం – శాంతి" కవితా సంకలనం."అనాదిగా అగ్ర రాజ్యాల ఆధిపత్యం కోరులో అశువులు బాసిన ఎందరో అమాయకులకు ఆర్తనాధాలకు ప్రతిరూపం. మొదటి ప్రపంచ యుద్ధం నుంచి నేటి రష్యా–ఉక్రెయిన్, ఇజ్రాయిల్–పాలస్తీనా, ఇరాన్–అమెరికా ఉద్రిక్తతల వరకు, యుద్ధాన్ని కాలాతీతంగా దర్శించారు."బహిరంగ యుద్ధమే కాదు ఇది బతుకు యుద్ధం ఇది జీవన్మరణ యుద్ధం"అంటూ మనిషి పుట్టుక నుండి చావు వరకు దేహం నుండి దేశం వరకు సాగిన యుద్ధాల గురించి రాజకీయ ఆర్థిక కుటుంబ భౌగోళిక సంబంధాల బంధాలను పెంచుకోవడం కోసం జరిగిన ఈ పోరాటం యుద్ధంగా మారి చివరికి శాంతిని కోరుకున్న తీరును గురించి ప్రముఖ కవుల కలాల నుండి జాలువారిన ప్రపంచ ప్రజల రక్త చరిత్రకు అక్షర రూపం ఈ యుద్ధం శాంతి కవిత సంకలనం."యుద్ధం లేని నేల భూగోళం మీద లేదు హద్దులు దాటిన యుద్ధమే, హద్దుల్లోపల యుద్ధమే"రష్యాకి ఉక్రేనికి మధ్య జరిగే యుద్ధం, ఇజ్రాయిల్ కి పాలస్తీనాకు ఈ మధ్య జరిగే యుద్ధం, ఇరాన్ కు అమెరికాకు మధ్య జరిగే యుద్ధం. గెలుపు ఓటముల మధ్య పోరాటం తెలియాలంటే రక్తం ఏరులై ప్రవహిస్తూనే యుద్ధం అనుకునే దృక్పథంలో మార్పు అనివార్యం అంటూ ప్రముఖ కవి ఆచార్య కోలాకలూరి ఇనాక్ యుద్ధ దృక్పథంలో మార్పును తెలియజేశారు."ప్రపంచంతో ప్రేమలో పడు/యుద్ధం మాయమవుతుంది/యుద్ధం చీకటి కంటే చాలా చిక్కనైనది/చీకటి ఎంత కఠినమైన/జగతిని నిద్రలేపే తెల్లారిని పిలుస్తుంది/యుద్ధభేరీల మధ్య ఆట బొమ్మ కోసం/ పసిపిల్లల ఏడుపు ద్వారా యుద్ధ వైభవం యొక్క పిచ్చితనాన్ని .కే శివారెడ్డి తన కవితలో వ్యక్తపరిచారు.

దేహాన్ని లెక్కచేయక/దేశమాత సేవలో/కుటుంబాలకు దూరంగా/దేశం భుజం మీద తుపాకీయై/దేశభక్తితో గర్జించే సైనికుల/నిస్వార్థ త్యాగాలను ఆత్మ బలిదానాలను/ కనులారాగాంచాను/ జీవితం కలగలిసిన సరిహద్దు రేకపై నిలబడి/బతుకు యుద్ధం చేస్తున్నాను/నన్ను నేను ఆవిష్కరిస్తున్నా/ఒక నిత్య సత్యమై అని అంతరంగ యుద్ధాన్ని ఆవిష్కరించారు. ఝాన్సీ కొప్పిశెట్టి "నేను నన్ను ఆవిష్కరించుకునే నిత్యసత్యం"గా అంతరంగ పోరాటాన్ని వివరించారు -- ఇది సైనికుల మానసిక సంఘర్షణకు అద్దం పడుతుంది. ప్రతి కవిత యుద్ధ భూమిని తలపిస్తుంది శాంతిని కోరుకుంటుంది.

లియో టాల్‌స్టాయ్ 'వార్ అండ్ పీస్' నవల ఏ స్థాయిలో మానవత్వాన్ని చర్చించిందో, ఈ 341 మంది కవుల కవిత్వం కూడా అదే స్థాయిలో ప్రపంచ శాంతి కోసం తపిస్తోంది. "యుద్ధం లేని నేల భూగోళం మీద లేదు" అన్న చేదు నిజం నుండి "ప్రపంచంతో ప్రేమలో పడు/యుద్ధం మాయమవుతుంది" అన్న తీపి ఆశ వరకు ఈ సంకలనం ప్రయాణించింది. ఈ గ్రంథం నేటి తరానికి యుద్ధం పట్ల వైరాగ్యాన్ని, శాంతి పట్ల మమకారాన్ని కలిగిస్తుందనడంలో సందేహం లేదు. సంపాదకులు డాక్టర్ జల్ది విద్యాధరరావు మరియు సరికొండ నరసింహారాజు గారు పడ్డ శ్రమ అక్షరరూపంలో చిరస్థాయిగా నిలిచిపోతుంది."అక్షరం చిందించే సిరా.. యుద్ధం చిందించే రక్తాన్ని ఆపగలిగినప్పుడే కవిత్వానికి సార్థకత." ఈ సంకలనం ఆ దిశగా వేసిన బలమైన అడుగు.

డా. పూసపాటి వేదాద్రి
9912197694



## నా నీలికన్ను సంద్రమా!!!

నిరంతరం అనంతమై
ఉవ్వెత్తున ఎగరకే సంద్రమా!"
కనిపించని జైళ్లలో నిన్ను
బంధించారు
వినిపించని నీ ఆర్తనాదాల్ని
కాసులుగా మార్చుకుంటున్న
లోహ ప్రపంచం ఇది!!
సబ్ మెరైన్లను నీ ఛాతిలో
ఇనుప గాలిపటాల్లా త్రిప్పుతూ
నీ వీపు మీద యుద్ధ నౌకలతో
వాతలు పెట్టించి
దుస్వప్నాలు కంటున్న
అగ్రరాజ్య దాడుల కఠిననిజం ఇది
నీ కడుపులో అణుబాంబులు
మిగిల్చిన గోతులు
ఇంకా ఎగిసిపడుతూనే వున్నాయి
యుద్ధ ప్రళయాన్నీ
ఎన్ని రోజులనీ!!దాస్తావు??
విధించిన గడువులు
జారీ చేసిన అల్టిమేటాలు
చర్చలకే దొరకని దౌత్య వర్గాల
ఆలోచన జాడలు…
నిత్యం దుఃఖమై నీ మీదకి
లంఘిస్తుందని తెలుసు

అందరికి అవసరమైన
హార్ముజ్ గొంతు
బారెల్లోంచి దూసుకొస్తున్న
తూటాలతో నిరంతరం తల్లడిల్లుతుంది
సముద్రమా! నా నీలి కన్ను
సముద్రమా
నీ నీలిరెక్కలు విప్పి ఎగరవే
మా అందరి నాడుల్లో పాటవై
ప్రాణంలో తీపివై ఎగరవే!!
ప్రశాంత పలవరింతవై
సంఘర్షణలుమాని
పులకరించవే
నా వన్నెల నీలి సంద్రమా!!
స్వేచ్ఛాగా యెగిసిపడు
ఆకాశమంత చిరునవ్వుతో
చల్లగా సాగిపో…
ఆధిపత్యపోరును అణచివేసి
ఆకలి కేకలకు చరమగీతమై
స్నేహ హస్తం అందించు

అనిత కృష్ణ గండమళ్ళ
9490876621

## సమ సమాజం!



నాకు ఏ మతమైనాఒక్కటే!
నా మతం మానవత్వం!
మీ మతం సనాతనం!
దాని అర్థం చాతుర్వర్ణం !
ఆ నాటి 'పెద్దలు' చెప్పిన
నాలుగు మంచి మాటలు!
వైషమ్యాలు పెరగకుండా
శాంతి సహనాల బోధన!
అంతవరకే ఏ'మత'మైనా
ఇంక దానితో పనేముంది?
మామిడిపండు బాగుందని
టెంక తింటామా–పడేస్తాము!
మతంకూడాఅంతే అందలి
అశాస్త్రీయతను వదిలేస్తాం!
తనపిల్లల్ని తానే తినేసింది
అంటరానివాళ్ళను చేసింది!
ఇదే కదా 'మన' మతం!
విడదీసేది సనాతనమా?
అది సామాజిక అన్యాయం
ఇప్పటికైనా సరిదిద్దాలి!
చీలిక పీలికలైపోయిన
మనుషులశక్తిని పెంచాలి!
మతం వ్యక్తిగతం –అది
గుమ్మం దాటటానికి వీల్లేదు!
ఎవరి 'మతం' వారిది
ఎవరి 'దేవుడు' వారికి!
ఇది లౌకిక రాజ్యం!
దేవుడు ఒక విశ్వాసం!
దేవుడు కావాలనుకుంటే
హిమాలయాలకు వెళ్ళండి!
సనాతనధర్మం కాపాడే
ఋషులు ఆపనే చేసారు!
కాషాయం ధరించిన వారు
వనసీమలకు వెళ్ళండి!
దండకమండలాలుధరించి
దేవునికై తపస్సు చేయండి!
కాషాయం త్యాగానికి గుర్తు
రాజకీయాలు చెయ్యొద్దు!
ఏ వేషం వెయ్యకుండానే
సమాజ సేవ మాది!
సనాతన అన్యాయాన్ని
సరి దిద్దటం మా పని!
ఏమతమైనా సంకుచితం
మతాల అవసరం లేదు!
మతాలను'బ్యాన్'చేస్తాం!
మానవత్వం ప్రకటిస్తాం!
విడదీయటానికి మీకు
వేల సంవత్సరాలు పట్టింది!
సమాజపు తెల్లకాగితం పై
మీరు పిచ్చిగీతలు గీసారు!
కష్టమైనా వాటిని చెరిపి
సమతా చిత్రం గీస్తాం!
అడ్డంకులన్నీ తొలగించి
'సమసమాజం' నిర్మిస్తాం!

తమ్మినేని అక్కిరాజు
హైదరాబాద్

# ప్రజాస్వామ్య స్థిరత్వానికి న్యాయం -పరిపాలన - మీడియా పాత్ర!




న్యాయం, కార్యనిర్వహణ వ్యవస్థలు ఒకే లక్ష్యంతో పని చేస్తే ప్రజాస్వామ్యం బలపడుతుంది అనే భావన ఆధునిక ప్రజాస్వామ్య వ్యవస్థలో అత్యంత ప్రాధాన్యత గల సిద్ధాంతాలలో ఒకటి. ఈ అంశం కేవలం రాజ్యాంగ పరిమితుల్లోనే కాకుండా, ప్రజ ల జీవన ప్రమాణాలు, హక్కుల రక్షణ, పరిపా లనా పారదర్శకత వంటి అనేక అంశాలతో సన్నిహిత సంబంధం కలిగి ఉంటుంది. ఈ నేపథ్యంలో న్యాయ వ్యవస్థ కార్యనిర్వహణ వ్యవస్థ పరస్పర సహకారంతో పని చేయడం ప్రజాస్వామ్య వికాసానికి ఎలా దోహదపడుతుందో సమగ్రంగా పరిశీలించడం అవసరం. ప్రజాస్వామ్య నిర్మాణంలో న్యాయం, కార్యనిర్వహణ వ్యవస్థల పాత్ర ప్రజాస్వామ్యంలో నాలుగు ప్రధాన స్తంభాలు ఉంటాయి: శాసన వ్యవస్థ, కార్యనిర్వహణ వ్యవస్థ, న్యాయ వ్యవస్థ. పత్రికా వ్యవస్థ ఇందులో కార్యనిర్వహణ వ్యవస్థ ప్రభుత్వ విధానాలను అమలు చేస్తుంది. న్యాయ వ్యవస్థ చట్టాల సరైన అమలు జరుగుతున్నదో లేదో పర్యవేక్షిస్తుంది. ఈ రెండు వ్యవస్థలు పరస్పరం సహకరించి పని చేస్తే ప్రజలకు న్యాయం వేగంగా అందుతుంది.

భారతదేశంలో 1950లో రాజ్యాంగ అమలులోకి వచ్చిన తర్వాత న్యాయవ్యవస్థకు స్వతంత్ర స్థానం కల్పించారు. 1973లో జరిగిన కేసవానంద భారతి కేసులో సుప్రీంకోర్టు "బేసిక్ స్ట్రక్చర్" సిద్ధాంతాన్ని ప్రతిపాదించడం ద్వారా న్యాయవ్యవస్థ ప్రాధాన్యత మరింత పెరిగింది. ఈ నిర్ణయం తరువాత ప్రభుత్వ చర్యలు రాజ్యాంగానికి విరుద్ధంగా ఉన్నప్పుడు న్యాయస్థానాలు వాటిని నిలిపివేసే అధికారం కలిగాయి.

### సమన్వయం వల్ల కలిగే ప్రయోజనాలు

న్యాయం, కార్యనిర్వహణ వ్యవస్థలు ఒకే లక్ష్యంతో పనిచేస్తే ప్రజాస్వామ్యానికి అనేక ప్రయోజనాలు కలుగుతాయి. మొదటగా, న్యాయం వేగంగా అందుతుంది. భారతదేశంలో పెండింగ్ కేసులు 2024 నాటికి సుమారు 5 కోట్లు దాటాయి. ఇందులో సుమారు 87% కేసులు దిగువ కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్నాయి. కార్యనిర్వహణ వ్యవస్థ సరైన మౌలిక సదుపాయాలు కల్పిస్తే కేసుల పరిష్కారం వేగవంతమవు తుంది. రెండవది, అవినీతి తగ్గుతుంది. ట్రాన్స్‌పరెన్సీ ఇంటర్నేషనల్ నివేదిక ప్రకారం 2023లో భారతదేశం అవినీతి సూచీలో 40 స్కోర్ సాధించింది. న్యాయవ్యవస్థ, కార్యనిర్వహణ వ్యవస్థ కలిసి పనిచేస్తే అవినీతి కేసులపై వేగంగా చర్యలు తీసుకోవచ్చు.

మూడవది, ప్రజల నమ్మకం పెరుగుతుంది. 2019లో జరిగిన ఒక సర్వే ప్రకారం సుమారు 65% ప్రజలు న్యాయవ్యవస్థపై విశ్వాసం వ్యక్తం చేశారు. అదే సమయంలో ప్రభుత్వంపై విశ్వాసం సుమారు 55% మాత్రమే ఉంది. ఈ రెండు వ్యవస్థలు సమన్వయంతో పని చేస్తే ప్రజల విశ్వాసం 70% పైగా పెరిగే అవకాశం ఉంటుంది.

### విభేదాల వల్ల కలిగే సమస్యలు

న్యాయవ్యవస్థ, కార్యనిర్వహణ వ్యవస్థల మధ్య విభేదాలు ఉంటే ప్రజాస్వామ్యం బలహీనమవుతుంది. ఉదాహరణకు, 1975లో భారతదేశంలో ఎమర్జెన్సీ ప్రకటించినప్పుడు న్యాయవ్యవస్థపై ఒత్తిడి పెరిగింది. దీనివల్ల ప్రజల హక్కులు తీవ్రంగా దెబ్బతిన్నాయి. ఇటీవల కాలంలో కూడా కొన్ని సందర్భాల్లో ప్రభుత్వ నిర్ణయాలను న్యాయస్థానాలు రద్దు చేయడం వల్ల పరస్పర ఉద్రిక్తతలు ఏర్పడ్డాయి. ఈ పరిస్థితులు ప్రజలలో గందరగోళం సృష్టిస్తాయి.

### అంతర్జాతీయ అనుభవాలు

అమెరికాలో న్యాయవ్యవస్థ, కార్యనిర్వహణ వ్యవస్థల మధ్య స్పష్టమైన పరిమితులు ఉన్నాయి. అయినప్పటికీ కొన్ని సందర్భాల్లో సహకారం కూడా కనిపిస్తుంది. ఉదాహరణకు, 2001లో జరిగిన 9/11 దాడుల తరువాత భద్రతా చర్యల్లో న్యాయవ్యవస్థ కీలక పాత్ర పోషించింది.

యునైటెడ్ కింగ్‌డమ్‌లో 2005లో రాజ్యాంగ సంస్కరణల తరువాత న్యాయవ్యవస్థ స్వతంత్రత పెరిగింది. ఈ మార్పుల తరువాత ప్రజల నమ్మకం సుమారు 10% పెరిగినట్లు అధ్యయనాలు సూచిస్తున్నాయి.ల

రెండవది, న్యాయస్థానాలకు మౌలిక వసతులు పెంచాలి. 2025 నాటికి భారతదేశంలో ప్రతి 10 లక్షల జనాభాకు సుమారు 21 న్యాయమూర్తులు మాత్రమే ఉన్నారు. ఇది అభివృద్ధి చెందిన దేశాలతో పోలిస్తే చాలా తక్కువ. ప్రజాస్వామ్యంలో ప్రజల హక్కులు రక్షించబడాలి. అదే సమయంలో ప్రభుత్వ పనితీరు సమర్థవం తంగా ఉండాలి. ఈ రెండు లక్ష్యాలు సాధించ దానికి న్యాయవ్యవస్థ, కార్యనిర్వహణ వ్యవస్థలు సమన్వయంతో పని చేయడం అత్యవసరం.

భారతదేశం వంటి విభిన్నతలతో కూడిన దేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థ బలంగా ఉండటం అత్యంత అవసరం. 1950లో రాజ్యాంగం అమలులోకి వచ్చినప్పటి నుండి ఇప్పటి వరకు ప్రజాస్వామ్యం ఎన్నో సవాళ్లను ఎదుర్కొంది. 1975 అత్యవసర పరిస్థితి సమయంలో ప్రజల హక్కులు పరిమితం కావడం, పత్రికా స్వేచ్ఛపై నియంత్రణలు రావడం వంటి సంఘటనలు ప్రజాస్వామ్యానికి ఎంతటి ప్రమాదం కలిగిస్తాయో చూపించాయి. ఆ అనుభవాల నుండి భారతదేశం ఎంతో నేర్చుకుంది.

2024 నాటికి దేశంలో సుమారు 5 కోట్ల కేసులు పెండింగ్‌లో ఉండటం న్యాయవ్యవస్థ ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య. ఇందులో సుమారు 87% కేసులు దిగువ కోర్టుల్లో ఉండటం గమనించదగ్గ విషయం. ఈ పరిస్థితిని మార్చాలంటే కార్యనిర్వహణ వ్యవస్థ తగిన మౌలిక వసతులు, న్యాయమూర్తుల నియామకాలు, సాంకేతిక సదుపాయాలు అందించాలి. 2023లో ఈ-కోర్ట్ విధానాల ద్వారా సుమారు 25% కేసులు వేగంగా పరిష్కారమవడం ఈ దిశలో ఒక సానుకూల పరిణామం. అవినీతి సమస్య ప్రజాస్వామ్యానికి ప్రధాన అడ్డంకి. ట్రాన్స్‌పరెన్సీ ఇంటర్నేషనల్ నివేదిక ప్రకారం 2023లో భారతదేశం అవినీతి సూచీలో 40 స్కోర్ సాధించింది. ఈ పరిస్థితిలో న్యాయవ్యవస్థ కఠిన చర్యలు తీసుకోవడం, కార్యనిర్వహణ వ్యవస్థ పారదర్శక విధానాలు అమలు చేయడం అవసరం. ఇక్కడ పత్రికా వ్యవస్థ పాత్ర మరింత కీలకం. పరిశోధనాత్మక జర్నలిజం ద్వారా అవినీతి కేసులను వెలుగులోకి తీసుకురావడం ప్రజాస్వామ్యాన్ని రక్షించే ఒక ముఖ్యమైన చర్య. ప్రజల విశ్వాసం ప్రజాస్వామ్యానికి ప్రాణం. ఒక అధ్యయనం ప్రకారం 2019లో సుమారు 65% ప్రజలు న్యాయవ్యవస్థపై విశ్వాసం వ్యక్తం చేశారు. మీడియాపై సుమారు 60% విశ్వాసం నమోదైంది. ప్రభుత్వంపై విశ్వాసం సుమారు 55% మాత్రమే ఉంది. ఈ సంఖ్యలు స్పష్టంగా చూపుతున్నాయి ప్రజాస్వామ్యంలో సమన్వయం ఎంత అవసరమో. ఈ నాలుగు వ్యవస్థలు కలిసి పని చేస్తే ఈ విశ్వాసం 70% పైగా పెరిగే అవకాశం ఉంది.

అంతర్జాతీయంగా చూస్తే అభివృద్ధి చెందిన దేశాలు తమ ప్రజాస్వామ్య వ్యవస్థలను బలపరచడంలో ఈ నాలుగు స్తంభాల సమన్వయాన్ని ప్రధానంగా తీసుకుంటున్నాయి. అమెరికాలో న్యాయవ్యవస్థ స్వతంత్రతకు ప్రాధాన్యత ఉన్నప్పటికీ కార్యనిర్వహణ వ్యవస్థతో సమన్వయం కూడా కొనసాగుతుంది. యునైటెడ్ కింగ్‌డమ్‌లో 2005లో జరిగిన సంస్కరణల తరువాత న్యాయవ్యవస్థపై ప్రజల విశ్వాసం సుమారు 10% పెరిగింది. ఈ ఉదాహరణలు మనకు మార్గదర్శకం.

భారతదేశంలో ముందుకు వెళ్లాలంటే కొన్ని కీలక సంస్కరణలు అవసరం. ప్రతి 10 లక్షల జనాభాకు కనీసం 50 న్యాయమూర్తులు ఉండేలా చర్యలు తీసుకోవాలి. ప్రస్తుతం 2025 నాటికి ఈ సంఖ్య సుమారు 21 మాత్రమే ఉంది. న్యాయవ్యవస్థలో ఖాళీలను భర్తీ చేయడం అత్యవసరం. డిజిటల్ టెక్నాలజీ వినియోగాన్ని పెంచి కేసుల పరిష్కారాన్ని వేగవంతం చేయాలి.

పత్రికా వ్యవస్థ స్వతంత్రతను కాపాడటం కూడా అంతే ముఖ్యమైనది. మీడియాపై ఒత్తిడులు పెరిగితే ప్రజాస్వామ్యం బలహీనమవుతుంది. సమాచార హక్కు చట్టం వంటి విధానాలు ప్రజలకు శక్తినిస్తాయి. ప్రజలు తమ హక్కులు తెలుసుకొని వ్యవస్థలను ప్రశ్నించే స్థాయికి రావాలి.

ప్రజాస్వామ్యం బలపడాలంటే ప్రజల పాత్ర కూడా కీలకం. ప్రజలు చైతన్యవంతంగా ఉండాలి. ఎన్నికల్లో పాల్గొనడం మాత్రమే కాకుండా, ప్రభుత్వ చర్యలను గమనించడం, ప్రశ్నించడం, స్పందించడం అవసరం. ఈ విధంగా ప్రజలు సజాగ్రత్తగా ఉంటేనే వ్యవస్థలు సక్రమంగా పనిచేస్తాయి.

మొత్తం మీద చూస్తే న్యాయవ్యవస్థ, కార్యనిర్వహణ వ్యవస్థ, శాసన వ్యవస్థ, పత్రికా వ్యవస్థ పరస్పరం సహకారంతో పని చేయడం ప్రజాస్వామ్యానికి బలాన్ని ఇస్తుంది. పరస్పర నియంత్రణతో పాటు పరస్పర గౌరవం కూడా అవసరం. ఒక వ్యవస్థ మరొక వ్యవస్థపై ఆధిపత్యం చెలాయించకుండా, తమ తమ బాధ్యతలను నిబద్ధతతో నిర్వహిస్తేనే ప్రజాస్వామ్యం సుస్థిరంగా ఉంటుంది. 21వ శతాబ్దంలో ప్రపంచం వేగంగా మారుతోంది. సాంకేతిక పరిజ్ఞానం పెరుగుతోంది. ఈ పరిస్థితుల్లో ప్రజాస్వామ్య వ్యవస్థలు కూడా మార్పులకు అనుగుణంగా ఉండాలి. ఈ-గవర్నెన్స్, డిజిటల్ న్యాయం, పారదర్శక మీడియా వంటి అంశాలు భవిష్యత్తు ప్రజాస్వామ్యానికి కీలకం. 2030 నాటికి భారతదేశం ప్రపంచంలో అగ్రగామి ప్రజాస్వామ్యంగా నిలవాలంటే ఈ నాలుగు స్తంభాల సమన్వయం అత్యవసరం. సరైన విధానాలు, పారదర్శకత, ప్రజల భాగస్వామ్యం, మీడియా స్వేచ్ఛ, న్యాయవ్యవస్థ స్వతంత్రత.



డాక్టర్ రక్కిరెడ్డి ఆదిరెడ్డి
కాకతీయ విశ్వవిద్యాలయం

# ప్రజాస్వామ్యాన్ని ప్రశ్నిస్తున్న చివరి అధ్యాయం



భారతదేశ అంతర్గత భద్రతకు దశాబ్దాల పాటు అతిపెద్ద సవాలుగా నిలిచిన నక్సలిజం ఇక ముగిసిపోయిందని కేంద్ర హోంమంత్రి ప్రకటించడం ఒక చారిత్రక మలుపుగా చెప్పవచ్చు. ఒకప్పుడు పది రాష్ట్రాలకు పైగా ప్రభావం చూపిన సాయుధ ఉద్యమం ఇప్పుడు కొద్ది జిల్లాలకు పరిమితమైందన్న వాస్తవం కూడా దీనికి బలం చేకూరుస్తోంది. కానీ ప్రశ్న మాత్రం ఇంకా నిలిచే ఉంది, నక్సలిజం అంతమైందా? లేక దానికి కారణమైన అన్యాయాలు ఇంకా జీవిస్తున్నాయా? నక్సలిజం ఒక రోజు పుట్టిన ఉద్యమం కాదు. ఇది సామాజిక అసమానతలు, భూస్వామ్య దోపిడీ, ఆదివాసీల హక్కుల నిరాకరణ, విద్యా–ఆరోగ్య అవకాశాల లోపం వంటి సమస్యల నుంచి పుట్టిన ప్రతిస్పందన. అణచివేతకు గురైన వర్గాలకు ఒక దశలో ఇది ఆశ్రయం అయ్యింది. విద్యార్థులు, మేధావులు, రైతులు, ఆదివాసీలు.. చాలామంది ఈ ఉద్యమం వైపు ఆకర్షితులయ్యారు. గ్రామీణ ప్రాంతాల్లో సామంత వ్యవస్థను సవాలు చేయడంలో ఈ ఉద్యమం కీలక పాత్ర పోషించింది.

అయితే కాలక్రమేణా ఈ ఉద్యమం సాయుధ మార్గాన్ని ఎంచుకోవడం దాని బలాన్ని తగ్గించింది. ప్రజాస్వామ్య వ్యవస్థలో హింసకు స్థానం లేదని చరిత్ర పలుమార్లు నిరూపించింది. అభివృద్ధి కార్యక్రమాలు అడవి ప్రాంతాలకు చేరుకోవడం, రహదారులు, విద్యుత్, మొబైల్ టవర్లు, గురుకుల పాఠశాలలు, నైపుణ్య కేంద్రాలు ఏర్పాటు కావడం వల్ల ప్రజలు ప్రత్యామ్నాయ మార్గాలను గుర్తించారు. ప్రభుత్వ సంక్షేమ చర్యలు కూడా ఉద్యమాన్ని బలహీనపరిచాయి. ఇదే సమయంలో భద్రతా బలగాల ఆధునికీకరణ, నిఘా వ్యవస్థ బలోపేతం, గ్రేహౌండ్స్ వంటి ప్రత్యేక దళాల చర్యలు నక్సలిజాన్ని భౌతికంగా వెనక్కు నెట్టాయి. కేంద్రం భారీగా నిధులు కేటాయించడం, దండకారణ్యంలో ఆపరేషన్లు నిర్వహించడం వంటి చర్యలు ఉద్యమాన్ని తీవ్రంగా ప్రభావితం చేశాయి. ఈ నేపథ్యంలో సాయుధ నక్సలిజం క్షీణించడం సహజ పరిణామమే.

కానీ ఒక ముఖ్యమైన అంశాన్ని విస్మరించరాదు. నక్సలిజం కేవలం తుపాకీ కాదు; అది ఒక భావజాలం. ఆ భావజాలానికి కారణమైన సామాజిక సమస్యలు ఇంకా పూర్తిగా తొలగిపోలేదు. అడవి–నీరు–భూమిపై స్థానికుల హక్కులు, ఆదివాసీల జీవన భద్రత, సమాన అవకాశాలు, న్యాయమైన అభివృద్ధి.. ఇవన్నీ ఇంకా సమగ్రంగా అమలు కావాల్సి ఉంది. ఆకలి, నిరుద్యోగం, వివక్ష కొనసాగుతున్నంత కాలం అసంతృప్తి పూర్తిగా అదృశ్యం కావడం కష్టం.

ఇప్పటి పరిస్థితుల్లో నక్సలిజం తన రూపాన్ని మార్చుకుంది. అడవుల్లో తుపాకీతో కనిపించిన పోరాటం ఇప్పుడు రాజ్యాంగబద్ధమైన హక్కుల కోసం జరుగుతున్న చట్టపరమైన ఉద్యమాల రూపంలో బయటపడుతోంది. పౌర సమాజ సంస్థలు, సామాజిక ఉద్యమాలు, ప్రజాస్వామ్య వేదికలు.. ఇవే ఇప్పుడు కొత్త పోరాట మార్గాలు. ఇది ప్రజాస్వామ్యానికి శుభసూచకం.

అయితే ప్రభుత్వం సాధించిన సైనిక విజయం నిజమైన విజయంగా మారాలంటే మూల కారణాలను పరిష్కరించాల్సిందే. అట్టడుగు వర్గాలకు విద్య, ఆరోగ్య భద్రత, ఉపాధి, గౌరవప్రద జీవితం అందించినప్పుడే ఈ విజయం స్థిరపడుతుంది. లేకపోతే ఉద్యమం మళ్లీ మరో రూపంలో పునరావృతమయ్యే అవకాశం ఉంటుంది. ఆరు దశాబ్దాల నక్సల్ పోరాటం వేలాది కుటుంబాలకు కన్నీళ్లు మిగిల్చింది. ఇరుపక్షాల నుంచి ప్రాణాలు కోల్పోయిన అమరుల త్యాగం వృథా కాకూడదంటే.. సమసమాజ నిర్మాణమే అసలైన నివాళి కావాలి. అంతిమంగా చెప్పాలంటే, నక్సలిజం తుపాకీ రూపంలో తగ్గిపోయి ఉండొచ్చు. కానీ సమానత్వం కోసం పోరాటం మాత్రం ఇంకా కొనసాగుతోంది. ఆ పోరాటాన్ని అహింసా మార్గంలో విజయవంతం చేయడం ప్రభుత్వాలూ, సమాజమూ కలిసి చేయాల్సిన బాధ్యత. ఇదే నిజమైన ప్రజాస్వామ్య విజయం.



- సిద్ధగౌని సుదర్శన్
సెక్రటరీ, తెలంగాణ జర్నలిస్టుల ఫోరమ్,
97017 03684

# నిమ్స్ దవాఖానను సందర్శించిన నిజాం వారసులు



**ఖైరతాబాద్, ఏప్రిల్ 6 (జనం సాక్షి) :** నిమ్స్ ఆసుపత్రిని నిజాం నవాబ్ మీర్ ఉస్మాన్ అలీ ఖాన్ 140 వ జయంతి సందర్భంగా ఆయన వారసుడు నవాబ్ నజాఫ్ అలీఖాన్ సందర్శించారు. ఈ సందర్భంగా నవాబ్ మీర్ ఉస్మాన్ అలీ ఖాన్ చిత్రపటానికి, ఇతర మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా నిమ్స్ బోర్డు రూమ్‌లో జరిగిన సమావేశంలో మీర్ ఉస్మా న్ అలీ ఖాన్ ను స్మరించుకున్నారు. అనంతరం డైరెక్టర్ ప్రొఫెసర్ నగరి బీరప్ప, డీన్ డా.లిజా రాజ శేఖర్, ఎగ్జిక్యూటివ్ రిజిస్ట్రార్ శాంతి వీర్, మెడికల్ సూపరింటెండెంట్ డా. నిమ్మ సత్యనారాయణ, వైద్యులు డా. గంగాధర్, డా.సదాశివుడు, డా.అమరేశ్వర్, అసిస్టెంట్ మెడికల్ సూపరింటెం డెంట్ డా.సల్మాన్ లను నవాబ్ నజాఫ్ అలీ ఖాన్ శాలువాలతో సత్కరించారు. అదే విధంగా నిమ్స్ యాజమాన్యం కూడా నవాబ్ నజాఫ్ అలీ ఖాన్ ను ఘనంగా సత్కరించింది. ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ మీర్ ఉస్మాన్ అలీ ఖాన్ మానవ తా విలువలకు ప్రతీకగా నిలిచారని పేర్కొన్నారు. ప్రజా సంక్షేమం, ముఖ్యంగా ఆరోగ్య రంగంలో ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని తెలిపారు. నిమ్స్ స్థాపనకు సంబంధించిన ఒక విశేషాన్ని గుర్తుచేస్తూ, ఉస్మానియా జనరల్ ఆసుపత్రి సంద ర్శన సమయంలో ఒక బాలుడి పరిస్థితి చూసి, ప్రత్యేక వైద్య సంస్థ అవసరాన్ని గుర్తించి, నిమ్స్ స్థాపనకు పునాది వేసారని వివరించారు. నిజాం చారిటబుల్ ట్రస్ట్ ద్వారా నిమ్స్‌ను ప్రభుత్వానికి 99 ఏళ్లపాటు సంవత్సరానికి కేవలం ఒక రూపా యి లీజ్‌తో అందజేసిన విషయాన్ని గర్వంగా ప్రస్తావించారు. డైరెక్టర్ డా. భీరప్ప నాయకత్వంలో నిమ్స్ మరింత అభివృద్ధి చెందుతూ, ఆధునిక వైద్య సేవలు అందిస్తున్నదని ప్రశంసించారు. భవి ష్యత్తులో నిమ్స్‌ను సుమారు 3,500 పడకల సామర్థ్యంతో దేశంలోనే అతిపెద్ద ఆసుపత్రిగా తీర్చిది ద్దే దిశగా చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. ఈ సందర్భంగా డైరెక్టర్ ప్రొఫెసర్ నగరి బీరప్ప మాట్లాడుతూ నిమ్స్ అభివృద్ధి దిశగా పలు కీలక చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఆధునిక వైద్య సదుపాయాలను మరింత విస్తరించి, రోగు లకు అత్యుత్తమ చికిత్స అందించడమే లక్ష్యమని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో నిమ్స్‌ను దేశంలో ప్రముఖ వైద్య సంస్థగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తు న్నామని తెలిపారు. అనంతరం నవాబ్ నజాఫ్ అలీ ఖాన్ నిమ్స్ డయాలసిస్ వార్డును సందర్శిం చి, అక్కడి రోగులకు పండ్లు పంపిణీ చేసి వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. ఈ కార్యక్ర మంలో నిజాం కుటుంబానికి చెందిన వారసులు నవాబ్ నజాఫ్ అలీ ఖాన్(మిర్ కరమ్ అలీ ఖాన్ మనవడు)తో పాటు మిర్ కుతుబుద్దీన్ అలీ ఖాన్, మహమ్మద్ మాసియుద్దీన్ ఖాన్(ముని మనవళ్లు), డా.సల్మాన్, మీడియా రిలేషన్స్ ఆఫీసర్ సత్యగౌడ్, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

## నిజాంపేట్ సర్కిల్లోని అక్రమ షెడ్లను వెంటనే తొలగించాలి

- సిపిఐ బాచుపల్లి మండల కార్యదర్శి పాలభిందెల శ్రీనివాస్




**నిజాంపేట్, ఏప్రిల్ 6 (జనం సాక్షి) :** నిజాంపేట్ సర్కిల్ పరిధిలోని ప్రగతి నగర్, నిజాంపేట్, బాచుపల్లిలోని అక్రమ షెడ్లను వెంటనే తొలగించాలని ప్రజవానిలో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో నిజాంపేట్ సర్కిల్ కార్యాలయంలో సోమవారం ఫిర్యాదు చేశారు. అనంతరం సిపిఐ బాచుపల్లి మండల కార్యదర్శ పాలభిందెల శ్రీనివాస్ మాట్లాడుతూ నిజాంపేట్ సర్కిల్ పరిధిలో అనేక చోట్ల మున్సిపల్ నిబంధనలు అధిగమించి అక్రమ షెడ్లు వేస్తున్న నిజాంపేట్ సర్కిల్ అధికారులు టౌన్ ప్లానింగ్ సిబ్బంది కీ ఎన్ని సార్లు పిర్యాదులు చేసిన పట్టించుకోవడం లేదని వారు గుర్తు చేశారు. కనుక వెంటనే అక్రమ షెడ్లను తొలగించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ. నాయకులు పొన్నకంటి దస్తగిరి, టి. రత్న, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## మూడుచింతలపల్లి ఎంపీ నిధులు కేటాయించాలి



**శామీర్‌పేట్, ఏప్రిల్ 6 (జనం సాక్షి) :** మూడుచింతలపల్లి మునిసిపాలిటీలోని నూతనంగా ఎన్నికైన గెలిచిన 9 మంది కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లతో మూడుచింతల పల్లి మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోసకాయల వెంకటేశం అధ్వర్యంలో సోమవారం రోజు మేడ్చల్ - మల్కాజ్‌గిరి జిల్లా ఎంపి ఈటల రాజేందర్‌ని మర్యాదపూర్వకంగా కౌన్సిల్లర్లు కలిసి మూడు చింతలపల్లి మున్సిపాలిటీకి అభివృద్ధికి ఎంపీ నిధులు కేటాయించాలని కోరారు. దీనికి సాను కూలంగా ఎంపీ ఈటెల నిధులు కేటాయిస్తానని మూడుచింతల పల్లి మున్సిపల్ అభివృద్ధికి పాటు పడుతనని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కౌన్సిలర్లు బీజేపీ కౌన్సిలర్లు ముధం పాపి రెడ్డి, కటికాల శ్రీవాణి వైద్యనాథ్,దోసకాయల లతా వెంకటేశం,పెద్దిరెడ్డి శ్రీలత వెంకట్ రెడ్డి,మేరెపాటి గోవర్ధన్ రెడ్డి,ఇర్రి స్వప్న రవీందర్ రెడ్డి,బొమ్మల పల్లి మల్లేష్ యాదవ్,రాజిగల్ల లతా భూపాల్,పులి ప్రభాకర్,ప్రియాంక శ్రీకాంత్ రెడ్డిలతోపాటు బీజేపీ జిల్లా అధ్యక్షుడు భుద్ది శ్రీనివాస్,మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి నేమూరి విష్ణు గౌడ్, మామిల శ్రీను, మామిల అశోక్,తదితరులు పాల్గొన్నారు.

# జై శ్రీరామ్ నామస్మరణలతో మార్మోగిన ధ్వజ స్తంభ ప్రతిష్ట

- ఏకశిలపై 108 శ్రీరామ నామాలు
- 10 వేల మంది భక్తులకు అన్న ప్రసాద వితరణ

**పెబ్బేరు ఏప్రిల్ 6 (జనం సాక్షి) :** వనపర్తి జిల్లా పెబ్బేరు మున్సిపాలిటీ కేంద్రంలోని 12వ వార్డ్ నందు స్వయంభూ శ్రీ మిట్ట హనుమాన్ దేవాలయం భతో కళకళలాడింది. "జై శ్రీరామ్" నామస్మరణతో ఆలయ ప్రాంగణం మారుమోగుతూ ఆధ్యాత్మిక వాతావరణం నిండిపోయింది. పూలతో అద్భుతంగా అలంకరించిన దేవాలయం దర్శనార్థం వచ్చిన భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ సందర్భంగా ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య పవిత్ర క్రతువులు జరగగా, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని కార్యక్రమాన్ని ఘనంగా తీర్చిదిద్దారు. అలాగే నవగ్రహాల ప్రతిష్ట కూడా నిర్వహించగా, భక్తులు ప్రత్యేక పూజలు చేసి తమ కోరికలను వెల్లడించారు. ఇక శివాలయ నిర్మాణానికి సంబంధించిన భూమి పూజ కూడా నిర్వహించడం ఈ వేడుకకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అలాగే సీతారాముల కల్యాణ మహోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా ధ్వజస్తంభంపై ఏకశిలపై 108 సార్లు "జై శ్రీరామా" అక్షరాలను చెక్కించడం ఒక ప్రత్యేక



విశేషంగా నిలిచింది. కనివిని ఎరగని రీతిలో ఈ అద్భుతాన్ని ఆలయ అర్చకులు భక్తులకు చూపించి ఆకట్టుకున్నారు. అంతేకాక, హనుమంతుడికి వాహనం కూడా ఉంటుందని తెలియజేస్తూ, హనుమంతుడి వాహనంగా ఒంటెను ప్రతిష్టించడం మరో విశేషంగా మారింది. సాధారణంగా ప్రజలకు తెలియని ఈ అంశాన్ని ఆలయ అర్చకులు, ఆలయ నిర్వాహకులు ఉంటే విగ్రహాన్ని ప్రతిష్టించడం భక్తుల్లో ఆసక్తి రేకెత్తించారు. వాల్మీకి రామాయణంలో లేని ఈ విశేష కథనంపై పూర్తి వివరాలు తెలుసుకోవాలంటే ఆలయ అర్చకులతో ప్రత్యేకంగా మాట్లాడాల్సి ఉందని, త్వరలో మా ఛానల్ ద్వారా పూర్తి కథనం అందిస్తామన్నట్లు నిర్వాహకులు తెలిపారు. మొత్తానికి, భక్తి, సంప్రదాయం, విశేష ఆచారాల సమ్మేళనంగా ఈ మహోత్సవం పెబ్బేరు పట్టణంలో ఆధ్యాత్మిక ఉత్సాహాన్ని నింపింది. ఈ కార్యక్రమంలో పెబ్బేరు పట్టణ ప్రజలే కాకుండా ఇతర ప్రాంతాల నుంచి కూడా పెద్ద ఎత్తున తరలివచ్చారు. వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆలయ కమిటీ సభ్యులు అన్ని వసతులు ఏర్పాటు చేసి 10 వేల మంది భక్తులకు అన్న ప్రసాద వితరణ ఘనంగా ఏర్పాటు చేశారు.

**ఆలయ సందర్శన**

మాజీ వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి భక్తాంజనేయ స్వామి ఆలయాన్ని దర్శించుకున్నారు. భవిష్యత్తులో ఆలయం వైభవం చాటుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, వైస్ చైర్మన్ సుమిత్ర, మార్కెట్ వైస్ చైర్మన్ విజయవర్ధన్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గౌని బుచ్చారెడ్డి, మున్సిపల్ 12 వ వార్డ్ కౌన్సిలర్ సౌజన్యదిలీప్ కుమార్ రెడ్డి, కౌన్సిలర్స్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, ఆలయ కమిటీ సభ్యులు, అధిక సంఖ్యలో మహిళలు భక్తాదులు పాల్గొన్నారు.

## ఉప్పల్ హిల్స్ కురుమనగర్‌లో రూ.2.50 కోట్లతో అభివృద్ధి పనులు ప్రారంభం



**ఉప్పల్, ఏప్రిల్ 6 (జనం సాక్షి) :** ఉప్పల్ డివిజన్ పరిధిలోని ఉప్పల్ హిల్స్ కురుమనగర్ ప్రాంతంలో రూ.2 కోట్ల 50 లక్షల వ్యయంతో అభివృద్ధి పనులు ప్రారంభమయ్యాయి. ఈ పనులను కాంగ్రెస్ నాయకుడు పరమేశ్వర్ రెడ్డి, ఉప్పల్ మాజీ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి పరిశీలించారు. డివిజన్‌లో అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయని, ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు అందించేందుకు కృషి చేస్తున్నామని వారు తెలిపారు. ఈ క్రమంలో సోమవారం ఉప్పల్ హిల్స్ కాలనీ, సమాధాన్ సొసైటీ, కురుమనగర్ ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించారు.ఈ ప్రాంతాల్లో రూ.1 కోటి 72 లక్షల వ్యయంతో సీసీ రోడ్ల నిర్మాణ పనులు, రూ.72 లక్షలతో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ అభివృద్ధి పనులను కాలనీ వాసులతో కలిసి పరిశీలించారు. డ్రైనేజీ సమస్యలు తలెత్తకుండా ఆధునిక సదుపాయాలతో కొత్త డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. త్వరలోనే సీసీ రోడ్ల పనులను పూర్తి చేస్తామని రజిత పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దుర్గం నవీన్, అబ్బయ్య, సుధాకర్ యాదవ్, గోవింద్ కుమారస్వామి, శ్రీనివాస్ రెడ్డి, సల్లా ప్రభాకర్ రెడ్డి, మహేందర్, గోవింద్ కుమార్ రాజు చారి, శ్రీనివాస్ గౌడ్, సుధాకర్ రెడ్డి, సత్యనారాయణ చారి, అక్కు రవి, టి. శ్రీనివాస్ రెడ్డి, పి. మహేందర్, కే. బీరయ్య, అమృత రాజ్ కుమార్, అమృత రమేష్, కే. రమేష్ యాదవ్, కే. మధు, గోవింద్ కొమురయ్య, స్వామి, మహేందర్, సంజయ్, అనిత, విమల్ హుస్సేన్, కుమార్, వెంకటేష్, ఆటో చందు, పూల చందు, శ్రీనివాస్, నరేష్, కే. రాజు, కేసని మల్లేష్, సందీప్, నరసింహ గౌడ్, మల్లయ్య, ఎల్లయ్య, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులను సత్వరం పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా
- ప్రజావాణిలో 107 ఫిర్యాదుల స్వీకరణ

**మహబూబ్ నగర్ బ్యూరో, ఏప్రిల్ 5 (జనం సాక్షి) :** ప్రజావాణి లో అర్జిదారుల నుండి స్వీకరించిన ఫిర్యాదులను సత్వరంగా పరిష్కరించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని, జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా ఆదేశించారు. కలెక్టర్ కార్యాలయం సమావేశం మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి లో జిల్లా కలెక్టర్ ఖుష్బూ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జిదారుల ఫిర్యాదులను జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా స్వీకరించి వారి సమస్యలను సావధానంగా విని సంబంధిత అధికారులతో మాట్లాడి ఫిర్యాదులు పరిశీలించి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మండలాల నుండి తహశీల్దార్లు, యం.పి.డి.ఓలు ఆన్లైన్ ద్వారా ప్రజావాణిలో తప్పనిసరిగా హాజరుకావాలని అన్నారు. ఈ సందర్భంగా చిన్న చింత కుంట మండల తహసీల్దార్ తో మాట్లాడుతూ మండలానికి సంబంధించిన ఫిర్యాదులను ప్రస్తావిస్తూ వెంటనే వాటిని పరిశీలించి పరిష్కారం చూపే విధంగా



చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రజావాణిలో మొత్తం 107 పిర్యాదులను అధికారులు నమోదు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, రెవెన్యూ ఆదనపు కలెక్టర్ జె.ఎల్.బి హరిప్రియ, డి.ఆర్.ఓ. రామ్ రెడ్డి, జెడ్.పి. సి.ఈ.ఓ ఇంచార్జి డి.పి.ఓ వెంకట్ రెడ్డి, ఆర్.డి.ఓ .నవీన్, డి.ఆర్.డి.ఓ నరసింహులు, జిల్లా అధికారులు, అర్జిదారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా కాపాడాలి

**నిజాంపేట్, ఏప్రిల్ 6 (జనంసాక్షి) :** మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో ప్రభుత్వ భూములు భారీ స్థాయిలో అన్యాక్రాంతం అవుతున్నాయని ఆకుల సతీష్ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ఆయన సోమవారం ప్రజావాణిలో అధికారులకు ఫిర్యాదు చేశారు. ఆయన మాట్లాడుతూ నిజాంపేట్ -- సర్వే నెం. 233/22, 24, 25, 26, 27 అంశం 1964-65 సంవత్సరాల్లో సుమారు 14 ఎకరాల లావణ్య పట్టా భూమిని నిజాంపేట్ ప్రాంతానికి చెందిన కొంతమంది రైతులకు వ్యవసాయం కోసం కేటాయించారు. అయితే, అసైన్ రైతులు సంబంధిత అధికారుల నుంచి ఎన్‌వోసీ పొందకుండా ఈ భూమిని అక్రమంగా వెంచర్‌గా(2008) మార్చి ప్లాట్లుగా విక్రయించారు. ఈ అక్రమాలపై అప్పటి రంగారెడ్డి జిల్లా కలెక్టర్ భూమి బదిలీలను/ప్లాట్స్ చేయడం (2010)రద్దు చేశారని తెలిపారు. ప్రస్తుతం ప్రైవేట్ వ్యక్తులు గత 5 రోజులుగా ఈ భూమిని ఆక్రమించి భూమి చదును చేయడం, నిర్మాణ పనులు చేపట్టడం జరుగుతోంది. ప్రగతి నగర్‌లోని సర్వే నెం. 186లో సుమారు 15 గుంటల ప్రభుత్వ భూమిని సర్వే నెం. 182గా చూపిస్తూ అక్రమంగా ప్లాట్లుగా రిజిస్ట్రేషన్ చేశారు. అనంతరం ఈ భూమిని సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి బి.వి. రాఘవులకు గిఫ్ట్ డీడ్ ద్వారా బదిలీ చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఇంకా, ప్రభుత్వ భూమిలోనే నిర్మాణ అనుమతులు కూడా పొందినట్లు తెలుస్తోంది. ఈ విషయంపై ఇప్పటికే ఫిర్యాదు చేసినప్పటికీ, అధికారులు కేవలం సర్వే నిర్వహించి అది ప్రభుత్వ భూమి అని నిర్ధారించినప్పటికీ, ఇప్పటివరకు ఎలాంటి కఠిన చర్యలు తీసుకోలేదు. ఇప్పటికైనా అధికారులు నిజాంపేట్‌లోని 14 ఎకరాల ప్రభుత్వ భూమిపై జరుగుతున్న ఆక్రమణలను వెంటనే నిలిపివేయాలన్నారు. హైకోర్టులో తక్షణమే అప్పీల్ పిటిషన్ దాఖలు చేయాలి. భూమిని ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకుని ప్రజాప్రయోజనాల కోసం వినియోగించాలి (మినీ స్టేడియం/హాస్పిటల్/జూనియర్ కాలేజ్) ప్రగతి నగర్ సర్వే నెం. 186లోని ప్రభుత్వ భూమిని వెంటనే స్వాధీనం చేసుకోవాలన్నారు. హెచ్ఎండీఏ ఇచ్చిన




అక్రమ నిర్మాణ అనుమతులను రద్దు చేయాలన్నారు

**బాధ్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి**

ప్రభుత్వ భూములు ప్రజల ఆస్తి కాబట్టి వాటిని కాపాడటం ప్రభుత్వ బాధ్యత అని ఆకుల సతీష్ పేర్కొన్నారు. ఈ అంశాలపై జిల్లా కలెక్టర్ తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పాండు, ఎల్లస్వామి తదితరులు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల వాణిజ్య సముదాయాలను వేలం వేయొద్దు

- సిపిఎం మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కార్యదర్శి సత్యం

**నిజాంపేట్, ఏప్రిల్ 6 (జనంసాక్షి) :** డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో ఉన్న వాణిజ్య సముదాయాలను ఇక్కడ నివాసముంటున్న స్థానికులకే ఇవ్వాలని ఎట్టి పరిస్థితుల్లో వేలం వెయ్యొద్దని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి పి సత్యం తెలిపారు. ఈ మేరకు ఆదివారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో దుండిగల్ , డి .పోచంపల్లి లో ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో సిపిఎం పార్టీ నాయకులు పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలతో కలిసి డబల్ బెడ్ రూమ్ ఇండ్లలో ఉన్న సమస్యలను తెలుసుకోవడం జరిగింది ప్రజలు అనేక సమస్యలతో డబల్ బెడ్ రూమ్ ఇండ్లలో నివాసం ఉంటున్నారని తెలిపారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి పి సత్యం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కే రవి మాట్లాడుతూ గత ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించి ఇచ్చిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను వాటి యొక్క మెంటెనెన్స్ కు ఉపయోగపడే విధంగా వాణిజ్య సముదాయాలను ఏర్పాటు చేశారని దాని ద్వారా వచ్చే ఆదాయంతో లిఫ్ట్ , ఇతర



సౌకర్యాలకు ఉపయోగపడతాయని వాణిజ్య సముదాయాలు నిర్మిస్తే, ఇప్పుడు వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అతి దుర్మార్గంగా వాణిజ్య సముదాయాలను వేలం వేసి అమ్మే ప్రయత్నం చేస్తుందని తెలిపారు తక్షణమే ప్రభుత్వం ఈ వేలాన్ని ఆపాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రజలందరిని సమీకరించి ఈ ప్రభుత్వ విధానానికి వ్యతిరేకంగా పోరాటం నిర్వహిస్తామని వేలంపాటను అడ్డుకుంటామని తెలిపారు. ఇప్పటికే వేలంపాటను ఆపాలను కలెక్టర్ కార్యాలయంలో ధర్నా నిర్వహించామని చలో అసెంబ్లీ కార్యక్రమాన్ని నిర్వహించామని శాసనసభ్యులందరికీ వినతి పత్రాలు ఇచ్చామని తెలిపారు. అదేవిధంగా డబుల్ బెడ్ రూమ్ వాసులకు మౌలిక సౌకర్యాలు కల్పించాలని మంచినీటి సమస్య పరిష్కారం చేయాలని వీధిలైట్లు ఏర్పాటు చేయాలని డ్రైనేజీ వ్యవస్థను బాగు చేయాలని అంగన్వాడి కేంద్రాన్ని ప్రభుత్వ పాఠశాలను ప్రభుత్వ ఆసుపత్రిని ఏర్పాటు చేయాలని డబుల్ బెడ్ రూమ్ వాసులందరికీ జీరో కరెంటు బిల్లు అమలు చేయాలని స్మశాన వాటికను ఏర్పాటు చేయాలని కోరారు. సిపిఎం బృందానికి స్థానిక ప్రజలు అనేక సమస్యలు వివరించారు ఈ సమస్యల పరిష్కారం కోసం భవిష్యత్తులో ప్రజలందరు సమీకరించి పోరాటం నిర్వహిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అశోక్ రాజశేఖర్ జిల్లా కమిటీ సభ్యులు శంకర్ లింగస్వామి సంతోష్ సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు సత్యనారాయణ వీరమల్లు కమల కుమారి శ్రీనివాస్ రవి నాయక్ డబల్ బెడ్ రూమ్ అసోసియేషన్ నాయకులు రహీం రాజేంద్రప్రసాద్ సురేష్ విజయ్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు. 0

## విద్యార్థులకు ప్రాథమిక విద్యనే పునాది

- మేడ్చల్ జిల్లా ఆర్‌టిఏ మెంబర్ జైపాల్ రెడ్డి



**శామీర్‌పేట్, ఏప్రిల్ 6 (జనం సాక్షి) :** ఒక వ్యక్తి ఎంత ఉన్నత స్థానాన్ని అధిరోహించిన తనకు పునాది మాత్రం ప్రాథమిక విద్యనని, ప్రాథమిక స్థాయిలో అభ్యసించిన విద్య భవిష్యత్తు లో సాధించబోయే విజయాలన్నీటికి స్ఫూర్తి అని మేడ్చల్ జిల్లా ఆర్ టి ఏ మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి అన్నారు. సోమవారం మల్కాజ్గిరి కార్పొరేషన్ కీసర సర్కిల్ షామీర్ పేట్ డివిజన్ దేవరయంజాల్ ప్రాథమిక పాఠశాలలో ఐదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ కార్య క్రమానికి ముఖ్యఅతిథిగా మేడ్చల్ జిల్లా ఆర్టిఏ మెంబర్ జైపాల్ రెడ్డి విచ్చేసి మాట్లాడుతూ.. విద్యార్థులు చక్కగా చదువుకొని భవిష్యత్తులో అమ్మానాన్నలను మరియు చదువు నేర్పిన గురువులను, గుడిలాంటి బడిని మరిచిపోవద్దని, ఉన్నత పాఠశాలకు వెళ్లి అక్కడ కూడా బాగా చదువుకోవాలని అందరికీ మంచి పేరు తీసుకు రావాలని మాట్లాడారు. అనంతరం విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కళ్యాణి, అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ కట్టా మీనా కుమారి,శ్రీ సీతారామస్వామి ఆలయ మాజీ చైర్మన్ పెండం లక్ష్మీనారాయణ,ఉపాధ్యాయులు ఎం.రవీంద్ర చారి,లలిత,శివలక్ష్మి, రాఖి,మమత మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
మంగళవారం
07 ఏప్రిల్ 2026

## ప్రజావాణి ఫిర్యాదులను సత్వరం పరిష్కరించండి

- జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి



**వనపర్తి బ్యూరో, ఏప్రిల్ 6 (జనంసాక్షి) :** ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి స్వీకరించిన ఫిర్యాదులు, అర్జీలను వేగంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఖీమ్యా నాయక్, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, జెడ్పి సీఈవో యాదయ్యతో కలిసి హాజరై ప్రజల నుంచి అర్జీలు, వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యలకు పరిష్కారం చూపే బాధ్యత అధికారులపై ఉందన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో 40 దరఖాస్తులు వచ్చాయని కలెక్టర్ తెలిపారు. ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులు, అర్జీలను పరిశీలించి, సత్వర పరిష్కారం చూపేలా సంబంధిత శాఖల జిల్లా స్థాయి అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను పరిశీలించి, వెంటనే పరిష్కరించేలా తగు చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. సీఎం, జిల్లా మంత్రి ప్రజావాణి నుంచి వచ్చిన, పెండింగ్ లో ఉన్న అర్జీలను సైతం వారంలో పరిష్కరించాలని అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అప్రూవల్ పేరుతో రోగులకు అత్యవసర సేవలు ఆపొద్దు

- వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి

**వనపర్తి బ్యూరో, ఏప్రిల్ 6 (జనంసాక్షి) :** జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఆరోగ్య శ్రీ అప్రూవల్ రాలేదనే పేరుతో రోగులకు అత్యవసర సేవలు ఆపవద్దని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి సూచించారు. సోమవారం కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో హాస్పిటల్ డెవలప్మెంట్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తో కలిసి స్థానిక శాసన సభ్యులు తూడి మేఘారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, ఎం సి హెచ్ ఆసుపత్రుల్లో ప్రస్తుతం అందిస్తున్న సేవల గురించి వివరించారు. అనంతరం ఎమ్మెల్యే గత ఏడాది కాలంలో ఆయా ఆసుపత్రుల్లో నమోదైన ఒపీడీ, ఐపీడి, రెఫర్ కేసుల వివరాలను ఆరా తీశారు. దీనిపై సూపరింటెండెంట్ స్పందిస్తూ జనవరి 2025 నుంచి డిసెంబర్ 2025 వరకు మొత్తం 3.65 లక్షల ఒపీడీ నమోదు కాగా, 33 వేల ఐపీడి నమోదైనట్లు తెలిపారు. నెలకి సగటున 90 నుంచి 150 కేసులను మహబూబ్నగర్ కు రిఫర్ చేస్తున్నట్లు తెలిపారు. హై రిస్క్ ఉన్న కేసులను సిస్టం లో ఎంట్రీ చేసిన తర్వాత సమాచారం అందించి రిఫర్ చేయాల్సి వస్తుందని తెలిపారు. ఎమ్మెల్యే స్పందిస్తూ జిల్లాలోని ఆసుపత్రికి వచ్చే రోగులను, లేదా అత్యవసర కేసులను ఇతర ప్రాంతాలకు రిఫర్ చేయకుండా ఉండేందుకు ఇక్కడ కావాల్సిన సౌకర్యాలను కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని, అందుకోసం ఏమేం అవసరం ఉన్నాయో నివేదిక అందించాలని అధికారులకు సూచించారు. వైద్యుల నివేదిక ప్రకారం ఆస్పత్రులకు కావాల్సిన



సామాగ్రిని కొనుగోలు చేయడానికి అవకాశం ఉంటుందని తెలియజేశారు. అదేవిధంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జిల్లాలో ఐసీయూ ఏర్పాటు చేయడానికి ఏమేం సౌకర్యాలు ఉండాలని ప్రశ్నించారు. ఆయా సౌకర్యాలకు సంబంధించి వైద్యశాఖ అధికారులు నివేదిక అందించి ఐసీయూ ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఆరోగ్య శ్రీ అప్రూవల్ రాలేదనే పేరుతో రోగులకు అత్యవసర సేవలు ఆపవద్దని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో రోగులకు కావాల్సిన కనీస మౌలిక వసతులు కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే అధికారులకు ఆదేశించారు. జిజిహెచ్, ఎం సి హెచ్ లలో కనీస మౌలిక వసతులకు సంబంధించి ఏమైనా అవసరాలు ఉంటే వెంటనే పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలని సూచించారు. అదేవిధంగా పెబ్బేర్ లో ఆసుపత్రి నిర్మాణ పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. ఖిల్లా గణపురం మండలం లోని ప్రభుత్వ ఆసుపత్రికి అంబులెన్స్ సౌకర్యం కల్పించడంపై ఎమ్మెల్యే అధికారులకు తగు సూచనలు చేశారు. నైట్ టైం ఆస్పత్రుల్లో సీనియర్ వైద్యులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. ఇక వనపర్తి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య మెరుగ్గా ఉందని, అదేవిధంగా చిన్నపిల్లల వైద్యం, కంటి చికిత్స సంబంధించిన విభాగాల్లో వనపర్తి వైద్యశాఖ పనితీరు బాగుందని ఎమ్మెల్యే అభినందించారు. కలెక్టర్ మాట్లాడుతూ జీజిహెచ్, ఎం సి హెచ్ కు సంబంధించి ఏర్పాటు చేయాల్సిన సౌకర్యాలపై సంబంధిత విభాగాల హెచ్వోడీలు అందరూ కలిసి నివేదిక రూపొందించి సమర్పించాలని తద్వారా వాటిని ఏర్పాటు చేసేందుకు ముందుకెళ్లడం జరుగుతుందని తెలిపారు. వీటితో పాటుగా ఆసుపత్రుల్లో ఆయా విభాగాల్లో సిబ్బంది కొరత ఉందని అధికారులు ప్రస్తావించగా ఔట్సోర్సింగ్ లో ఉన్నవారిలో సర్దుబాటు చేయాలని సూచించారు. ఆస్పత్రిలో ప్రభుత్వం ద్వారా మంజూరు చేసిన వైద్య సామాగ్రిని చక్కగా వినియోగించుకొని వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో పీహెచ్సీలు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లలో చేపడుతున్న కార్యక్రమాల్లో ప్రజా ప్రతినిధులను కూడా ఆహ్వాని ఆయా కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. సమావేశంలో మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ మల్లికార్జున్, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపర్డెంట్ అరుణ కుమారి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సాయినాథ్ రెడ్డి, ఆర్ఎంవో రెడ్డి కుమారి, ఐఎంఏ ప్రెసిడెంట్, మున్సిపల్ వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**వనపర్తి బ్యూరో, ఏప్రిల్ 6 (జనం సాక్షి) :** రాష్ట్ర ముఖ్యమంత్రి వనపర్తి జిల్లా పర్యటన సందర్భంగా మంజూరు జిల్లా అభివృద్ధికి మంజూరు చేసిన అభివృద్ధి పనులను వంద శాతం గ్రౌండింగ్ చేసేందుకు అధికారులు సత్వర చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లాలోని వివిధ శాఖల ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. మార్చి, 2, 2025న రాష్ట్ర ముఖ్యమంత్రి వనపర్తి జిల్లాలో పర్యటించి జిల్లాలో రూ. 879.80 కోట్ల నిధులతో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారని, వాటి గ్రౌండింగ్ ఎంతవరకు వచ్చింది అనే విషయాలను సంబంధిత శాఖల అధికారులతో వివరాలు అడిగి తెలుసుకున్నారు. ముఖ్యమంత్రి శంకుస్థాపనలు చేసిన పనుల పురోగతిపై ముఖ్యమంత్రి కార్యాలయం ప్రత్యేక దృష్టి పెట్టిందని అందువల్ల ఆయా శాఖల పరిధిలో ఉన్న పనుల పురోగతిపై ప్రత్యేక దృష్టి సారించి యుద్ధప్రాతిపదికన పనులు



పూర్తి అయ్యేవిధంగా చూడాలని ఆదేశించారు.

శ్రీరంగాపూర్ ఆలయం పర్యాటక రంగానికి సంబంధించిన 1.5 కోట్ల పనులు ఈ నెలాఖరులోగా పూర్తి చేయాలని టూరిజం అధికారిని ఆదేశించారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణ పనులు పురోగతిలో ఉన్నట్లు తెలిపారు.

అగ్రిమెంట్ పూర్తి అయిన పనులను వెంటనే గ్రౌండింగ్ చేసేవిధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. (ట్రాన్స్కో) విద్యుత్ శాఖకు సంబంధించిన పనులు వేగవంతం చేయాలని, భూసేకరణకు సంబంధించి ఏమైనా పెండింగ్ లో ఉంటే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు.

### పట్టణంలోని ఆడిటోరియం ను మనుగడలోకి తీసుకురావాలి

వనపర్తి పట్టణంలో నిర్మించిన ఆడిటోరియం భవనాన్ని సాధ్యమైనంత త్వరగా మనుగడలోకి తీసుకురావాలని టౌన్ ప్లానింగ్ కార్యనిర్వాహక ఇంజనీరును ఆదేశించారు. పంచాయతీ రాజ్ శాఖ నుండి తీసుకొని అవసరమైన మార్పు చేర్పులు, కుర్చీలు, సౌండ్ సిస్టమ్ ఏర్పాటు చేసి మనుగడలోకి తీసుకురావాలని ఆదేశించారు. టౌన్ ప్లానింగ్ కార్యనిర్వాహక ఇంజనీరు విజయ్ భాస్కర్ రెడ్డి, డీఎస్పీ బాలాజీ నాయక్, రోడ్లు భవనాల శాఖ కార్యనిర్వాహక ఇంజనీరు దేశ్యా నాయక్, పంచాయతీ రాజ్ కార్యనిర్వాహక ఇంజనీరు విజయ్ కుమార్, ఇరిగేషన్, పర్యాటక తదితర శాఖల ఇంజనీర్లు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులు వెంటనే పరిష్కరించాలి



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 6 (జనంసాక్షి) :** ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులను సంబంధిత శాఖలకు వెంటనే పంపించి జాప్యం లేకుండా పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ మను చౌదరి అధికారులను ఆదేశించారు. సోమవారం మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అర్జీదారుల నుంచి డిఆర్ఓ చంద్రావతితో కలిసి కలెక్టర్ మొత్తం 177 దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలు ఎంతో వ్యయప్రయాసలతో తమ సమస్యల పరిష్కారం కోసం అధికారులను ఆశ్రయిస్తారని, వారి నమ్మకాన్ని నిలబెట్టుకోవడం ప్రతి అధికారిపై బాధ్యతగా ఉందన్నారు. దరఖాస్తుల పరిశీలనలో ఎలాంటి ఆలస్యం ఉండకూడదని స్పష్టం చేశారు. తిరస్కరించే దరఖాస్తుల విషయమై కారణాలను స్పష్టంగా అర్జీదారులకు తెలియజేయాలని సూచించారు. స్వీకరించిన దరఖాస్తులపై తీసుకున్న చర్యలను ఆన్లైన్లో వెంటనే నమోదు చేయాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యం

- జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు



**గద్వాల నడిగడ్డ, ఏప్రిల్ 6 (జనం సాక్షి) :** జిల్లా పోలీసు కార్యాలయం నందు సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమంలో బాధితుల సమస్యల దిశగా, ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువాయే దిశగా పనిచేయాలని జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు తెలిపారు. గ్రీవెన్స్ డే కార్యక్రమానికి జిల్లా పరిధిలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఆర్జీదారుల నుండి 15 ఫిర్యాదులు స్వీకరించడశీ జరిగింది. అనంతరం ఫిర్యాదుదారుల ముందే సంబంధిత పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ల ద్వారా బాధితులకు చట్టపరంగా అందాల్సిన సహాయాన్ని అందిస్తూ వారి సమస్యలను పరిష్కరించాలని జిల్లా ఎస్పీ ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని, పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వినతులు, ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. తద్వారా ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా, నమ్మకం కలుగుతుందన్నారు. గ్రీవెన్స్ డే లో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్ లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో అని ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్ధవంతంగా సేవలందించడం జరుగుతుందని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా వారి సమస్యలను మా దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.

## పెద్ద ధన్వాడకు బస్సు సౌకర్యం కల్పించండి

- మూడవ రోజు గ్రామస్తుల నిరసన
- బస్సు సౌకర్యం లేక విద్యార్థులు చదువుకు దూరం



**రాజోలి, ఏప్రిల్ 6 (జనంసాక్షి) :** అత్యవసర వేళ ఆస్పత్రికి పరుగులు తీస్తే గమ్యం చేరకముందే ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నాయి. పురిటినొప్పులతో గర్భిణులు ఆస్పత్రికి చేరుకోకముందే మార్గమధ్యలోనే ప్రసవాలు జరుగుతున్నాయి. ఐదో తరగతి పూర్తయిందంటే పిల్లలు ఇంటికే పరిమితమవుతున్నారు. ఇవన్నీ రోడ్డు లేక ఓ మారుమూల పల్లె ఎదుర్కొంటున్న కష్టాలు. స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు గడుస్తున్నా కనీసం రోడ్డు, బస్సు సౌకర్యం లేక రాజోలి మండలంలోని పెద్ద ధన్వాడ గ్రామస్తులు అష్టకష్టాలు పడుతున్నారు. గ్రామానికి నేటికీ బస్సు సౌకర్యం లేకపోవడంతో విద్యార్థుల చదువుకు దూరమవుతున్నరని సోమవారం పెద్ద ధన్వాడ గ్రామస్తులు, విద్యార్థినులు రోడ్డుపై బైఠాయించి ప్లకార్డులతో నిరసన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం ప్రజలకు మాత్రం అందని ద్రాక్ష లాగానే మారిందని మండిపడ్డారు. ఏదైనా అత్యవసర పరిస్థితుల్లో వెళ్లాలంటే ప్రైవేటు వాహనాలను తీసుకొని వెళ్లాల్సిందే ఇదే అదునుగా భావించిన ప్రైవేట్ వాహనదారులు అందిన కాడికి దండిగా డబ్బులు దోచుకుంటున్నారు. అలాగే వాహనాలలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోవడం వలన ప్రమాదాలు జరిగిన సంఘటనలు కూడా చాలా ఉన్నాయన్నారు. తెలంగాణ రాష్ట్రంలో పల్లె పల్లెకు ఆర్టీసీ బస్సులను నడిపిస్తామని అధికారులు చెబుతున్న అది మాత్రం అమలుకు నోచుకోవడం లేదని ఆరోపించారు. ప్రస్తుతం గ్రామం నుండి ఉన్నత విద్యకు వెళ్తున్న విద్యార్థులు, జిల్లా కార్యాలయాలకు, వైద్య సేవలకు, ఇతరత్రా పనులకు వెళ్లేవారు నేరుగా బస్సులు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఇప్పటికైనా సంబంధితధికారులు మా గ్రామానికి రోడ్డు, బస్సు సౌకర్యం కల్పించాలని గ్రామస్తులు కోరారు.

## ప్రజావాణి విజ్ఞప్తులను సత్వర పరిష్కారం చూపాలి

- వివిధ సమస్యలపై ప్రజల నుండి 98 దరఖాస్తుల స్వీకరణ
- జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్



**మెదక్ జిల్లా బ్యూరో చీఫ్, ఏప్రిల్ 6 (జనం సాక్షి) :** ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులు, విజ్ఞప్తులకు సత్వర పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో జిల్లా అదనపు కలెక్టర్ నగేష్, జడ్పీ సీఈఓ ఎల్లయ్యలతో కలిసి ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా కేంద్రంతో పాటు వివిధ ప్రాంతాల నుంచి వ్యయప్రయాసలకోర్చి వస్తున్న ప్రజల సమస్యలను సత్వరం పరిష్కరించేందుకు అధికారులు కృషి చేయాలన్నారు. ఫిర్యాదులను శాఖల వారీగా స్వీకరించి వాటి పరిష్కారానికి ప్రాధాన్యమివ్వాలన్నారు. ప్రజావాణిలో వస్తున్న ఫిర్యాదులను పెండింగ్లో ఉంచకుండా వెంటనే పరిష్కరించాలని, తిరస్కరించిన పక్షంలో అందుకు గల కారణాలను అర్జీదారుడికి తెలియజేస్తూ లిఖితపూర్వక వివరణ అందజేయాలన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 98 దరఖాస్తులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో క్రీడల పట్ల ప్రభుత్వం కృషి చేయాలి

- మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితారెడ్డి

**మొయినాబాద్, ఏప్రిల్ 6 (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్రంలో క్రీడల పట్ల ప్రభుత్వం కృషి చేయాలని రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలో దాదాపు 1800 మంది పీటీ సార్లు లేక విద్యార్థులు క్రీడలకు దూరం అవుతున్నారని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి అన్నారు. మండల పరిధిలోని రెడ్డిపల్లి గ్రామానికి చెందిన కీర్తిశేషులు మోర శంకరయ్య జ్ఞాపకార్థంగా కుమారులు మాజీ ఎంపీటీసీ మోర శ్రీనివాస్, వెంకటేష్ కుటుంబ సభ్యులు కలిసి మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ను వారం రోజుల పాటు నిర్వహించారు. సోమవారం ముగింపు సమావేశంలో సబితారెడ్డి, రాష్ట్ర బిఆర్ఎస్ నాయకులు కొంపల్లి అనంతరెడ్డి, అఖిల భారత యాదవ సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముదిగొండ రవియాదవ్ లు పాల్గొని క్రికెట్ టోర్నమెంట్లో రెడ్డిపల్లి టీమ్ విజేతగా, కుత్బుద్దీన్ గూడ టీమ్ రన్నర్ గా నిలిచిన వారి మొదటి స్థానంలో నిలిచిన వారికి 27 వేలు, రెండవ స్థానం టీమ్కు 17 వేలు నగదును మాజీ మంత్రి చేతుల మీదుగా అందజేసి షీల్డ్ పంపిణి చేశారు. వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో దాదాపు 1800 మంది పీటి సార్లు లేక విద్యార్థులు క్రీడలకు దూరం అవుతున్నారన్నారు. ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోని నియామకాలకు కృషి చేయాలన్నారు. క్రీడలు ఆడడం వలన శరీర దారుఢ్యానికి ఎంతో దోహదపడుతుందని తెలిపారు. మండల స్థాయి క్రీడలతో పలు గ్రామాల క్రీడాకారులు పాల్గొని సత్ సంబంధాలు పెంపొందించుకోవడంతో పాటు స్నేహం పెరుగుతుందన్నారు. వారం రోజుల పాటు మోర శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ ప్రశాంతంగా ముగియడంతో వారిని అభినందించారు. మండల కేంద్రంలో ప్రభుత్వం క్రికెట్ గ్రౌండ్ ఏర్పాటు చేయాలని రెడ్డిపల్లి సర్పంచ్ మాణిక్యం, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్లు కలిసి మాజీ మంత్రికి వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వ భూములు మండల కేంద్రంలో అనేకం ఉన్నాయని క్రీడా మైదానాలను ఏర్పాటు చేయించేందుకు కృషి చేస్తానని తెలిపారు. అనంతరం




క్రీడాకారులతో కలుస్తు అభినందించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కొంపల్లి అనంతరెడ్డి, ముదిగొండ రవియాదవ్, కోట్ల నరోత్తంరెడ్డి, అంజయ్యగౌడ్, కృష్ణారెడ్డి, జెవంతు, మండల సర్పంచ్ల సంఘం అధ్యక్షులు చింతకింది ప్రవీణ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి మాడి రాజేందర్రెడ్డి, నాయకులు, క్రీడాకారులు, అభిమానులు పాల్గొన్నారు.

## చట్ట విరుద్ధంగా నడుపుతున్న హూక్కా సెంటర్ సీజ్



**హయత్నగర్, ఏప్రిల్ 6 (జనం సాక్షి) :** వనస్థలిపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని విజయవాడ హైవే ఆగమయ్య నగర్ సుబ్బయ్య గారి హోటల్ ప్రక్కన చిల్లక్ కేఫ్ లో ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా, చట్ట విరుద్ధంగా హూక్కా సెంటర్ నడుపుతున్నారనే సమాచారం మేరకు వనస్థలిపురం ఎస్ హెచ్ ఓ ఆధ్వర్యంలో ఉక్కా సెంటర్ పై రైడ్ చేసి హూక్కా తాగుతున్న గోగు నరహరి, లంకపోతుల సాయికుమార్, దేవసాని మల్లేష్, ఆకాశ గుప్తా, ఎనముల రాజు లను అదుపులోకి తీసుకున్నామని రవిబాబు తెలిపారు. హూక్కా సెంటర్ నిర్వాహకుడు చరణ్, వర్కర్ మహమ్మద్ అబ్బసాలి లను అదుపులోకి తీసుకొని, హూక్కా సెంటర్ లోని వస్తువులను సీజ్ చేసి, నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ హెచ్ ఓ రవి బాబు తెలిపారు. ఈ సందర్భంగా రవిబాబు మాట్లాడుతూ హుక్కా నిషేధించినది, కావున ఎవరు హుక్కా కేఫ్ లను నడిపించవద్దని వారు తెలియజేశారు.

## రేపాక హత్య కేసును ఛేదించిన పోలీసులు

- వాహనాల తనిఖీలో పట్టుబడ్డ నిందితులు
- హత్యకు వాడిన గొడ్డలి,రక్తపు బట్టలు,25 గ్రా బంగారం స్వాధీనం
- నిందితులను రిమాండ్‌కు తరలింపు




**రేగొండ, ఏప్రిల్ 06 (జనం సాక్షి):** మండలంలోని రేపాక గ్రామంలో ఆదివారం తెల్లవారుజామున జరిగిన హత్య కేసును రేగొండ పోలీసులు చాకచక్యంగా ఛేదించారు.రేపాక గ్రామానికి చెందిన కుర్ర చేరాలు (55) అనే వ్యక్తిని శనివారం అర్ధరాత్రి 1:20 గంటలకు అతని కుమారులు కుర్రే రామ్,లక్ష్మణ్‌లు గొడ్డలితో దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు. గాయపడిన వ్యక్తిని ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ ఆదివారం ఉదయం మరణించాడు.పోలీసుల పరిశీలనలో మృతుడు..అదే గ్రామానికి చెందిన ఒక మహిళతో అక్రమ సంబంధం కొనసాగించడం కారణంగా కుటుంబంలో విభేదాలు ఏర్పడి, పూర్వ వైరం పెరిగినట్లు తెలిసింది. ఈ నేపథ్యంతో నిందితులు ముందస్తు ప్రణాళిక ప్రకారం ఈ ఘాతుకానికి పాల్పడినట్లు బయటపడింది. ఘటన అనంతరం పరారైన నిందితులను భూపాలపల్లి సీఐ డి. నరేష్ కుమార్ ఆధ్వర్యంలో రేగొండ పోలీసులు ప్రత్యేక బృందాలతో గాలింపు చేపట్టి, రేగొండ చెక్‌పోస్ట్ వద్ద వాహనాల తనిఖీ సమయంలో అదుపులోకి తీసుకున్నారు. విచారణలో నిందితులు తమ నేరాన్ని ఒప్పుకున్నారు. వారి వద్ద నుండి హత్యకు ఉపయోగించిన గొడ్డలి, రక్తపుమరకలున్న బట్టలు, ఒక టూ వీలర్ వాహనం, రెండు మొబైల్ ఫోన్లు బాధిత మహిళ నుండి అపహరించిన సుమారు 25 గ్రాముల బంగారు పుస్తెల తాడు స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసును త్వరితగతిన ఛేదించిన భూపాలపల్లి సీఐ డి నరేష్ కుమార్ , ఘనపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సిహెచ్.కరుణాకర్ రావు,రేగొండ ఎస్సై డి.సుధాకర్ రేగొండ పోలీస్ సిబ్బందిని ఉన్నతాధికారులు అభినందించారు.

## అంత్య పుష్కరాలకు వచ్చే భక్తులకు ఇబ్బందులు రాకుండా ఏర్పాట్లు చేయాలి




**కాళేశ్వరం, ఏప్రిల్ 07 (జనం సాక్షి) :** సరస్వతి అంత్య పుష్కరాలకు వచ్చే భక్తులకు ఇబ్బందులు రాకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ తెలిపారు. సోమవారం కాళేశ్వరంలో దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పి సిరిశెట్టి సంకీర్త్, ధార్మిక సలహాదారు గోవింద హరి లతో కలిసి సరస్వతి ఘాట్, మ్యూజియం, మ్యూజియంలో ఏర్పాటు చేయనున్న విగ్రహాలు పరిశీలించారు. అనంతరం ఈఓ కార్యాలయంలో దేవాదాయ, ఇరిగేషన్, ఆర్ అండ్ బి, పిఆర్ ఇంజినీరింగ్, విద్యుత్తు, మిషన్ భగీరథ, వైద్య, ఆర్టీసి అధికారులతో శాశ్వత, తాత్కాలిక పనులపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా శాఖల వారిగా చేపట్టిన శాశ్వత, తాత్కాలిక పనులు పురోగతిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సెక్రటరీ మాట్లాడుతూ తాత్కాలిక మరుగుదొడ్లు, సురక్షిత మంచినీరు ఏర్పాటు చేయాలని మిషన్ భగీరథ ఇంజినీరింగ్ అధికారులకు సూచించారు. సరస్వతి పుష్కరాలలో వచ్చిన సమస్యలు పునరావృతం కాకుండా సమగ్రమైన ప్రణాళికలు తయారు చేయాలని తెలిపారు. పారిశుద్ధ్యం పకడ్బందీగా ఉండాలని ఎలాంటి సమస్య రాకుండా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. 540 మరుగు దొడ్లు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. లోకేషన్లు, కెపాసిటీ ప్రణాళికలు తయారు చేయాలని తెలిపారు. బస్టాండ్ లో సౌకర్యాల కల్పన కు ప్రతిపాదనలు పంపాలని సూచించారు. ఘాట్ వద్ద క్లాడింగ్, రైలింగ్ ఏర్పాటు చేయాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. లైటింగ్ లోకేషన్లు ఏర్పాటు చేయాలని దేవాదాయ శాఖ ఇంజినీర్లను ఆదేశించారు. మే మొదటివారంలో పనులు ప్రారంభించడానికి ఏర్పాట్లు చేయాలని తెలిపారు. హెలిప్యాడ్, బారికేడ్లు ఏర్పాటుతో పాటు నదిలో భక్తుల భద్రతకు చర్యలు చేపట్టాలని ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు. భక్తులు పుణ్యస్నానాలు చేసేందుకు నదిలోకి వెళ్ళడానికి అనువుగా మ్యాట్స్ , చలువ పందిళ్లు ఏర్పాటు చేయాలని తెలిపారు. 12 రోజుల పాటు హారతి కార్యక్రమాలు నిర్వహించాలని, దేవాలయాన్ని విద్యుద్దీకరణ చేయాలని , పబ్లిక్ అడ్రెస్ సిస్టం ఏర్పాటు చేయాలని తెలిపారు. సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహణకు ఏర్పాట్లు చేయాలని ఆమె సూచించారు. కాళేశ్వర మహత్యంపై తెలుగు, ఇంగ్లీష్, హిందీ భాషల్లో పుస్తకాలు ప్రచురణ చేయాలని తెలిపారు. పీఠాధిపతులచే యాగ కార్యక్రమాలు నిర్వహించాలని అందుకు అనుగుణంగా షెడ్యూల్ తయారు చేయాలని తెలిపారు. ఆహ్వాన పత్రికలు తయారు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ధార్మిక అడ్వైజర్ గోవిందహరి, దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు, ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, అటవీశాఖ అధికారి నవీన్ రెడ్డి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, గ్రంధాలయ సంస్థ చైర్మన్ రాజబాబు, దేవాదాయ, ఇరిగేషన్, ఆర్ అండ్ బి, పీఆర్, మిషన్ భగీరథ, ఆర్టీసీ, వైద్య, విద్యుత్తు, పర్యాటక తదితర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వైద్య శాఖ నిర్వహించే శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ




**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** ఆరోగ్య వారోత్సవాలలో భాగంగా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో సోమవారం భూపాలపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి డా బిఆర్ అంబేద్కర్ విగ్రహం వరకు ఈట్ రైట్ వాక్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్ హాజరై మాట్లాడుతూ ఈ నెల 6 నుండి 11వరకు వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ప్రజారోగ్యంపై ప్రతి రోజు జిల్లాలో వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజారోగ్యాన్ని మరింత బలోపేతం చేయడం, ప్రజల్లో ఆరోగ్యంపై అవగాహన పెంపొందించడం, ఆరోగ్య సేవలను ప్రజలకు చేరువ చేయడం లక్ష్యంగా ఆరోగ్య వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ వారోత్సవాల సందర్భంగా ప్రతి రోజుకు ప్రత్యేక థీమ్‌లను నిర్ణయించి, అనుసంధానిత కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా మధుసూదన్, ఆహార తనిఖీ అధికారి వరుణ్ రెడ్డి, ప్రోగ్రాం అధికారులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులు సత్వరమే పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్



**మహబూబాబాద్ బ్యూరో, ఏప్రిల్ 06(జనం సాక్షి):** సోమవారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో (స్థానిక సంస్థలు), రెవెన్యూ అదనపు కలెక్టర్లు లెనిన్ వత్సల్ టొప్పో, కె.అనిల్ కుమార్, అన్ని విభాగాల జిల్లా అధికారులు, తొర్రూరు, మహబూబాబాద్ రెవెన్యూ డివిజనల్ అధికారులు గణేష్, క్రిష్ణవేణి లతో కలిసి జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ సమస్యల పరిష్కారం నిమిత్తం వచ్చిన దరఖాస్తుదారులతో కలెక్టర్ స్వయంగా ఫిర్యాదులు తీసుకొని వారి యొక్క వినతులను సవివరంగా విని సంబంధిత విభాగాల అధికారులకు వెంటనే పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేశారు. జిల్లాలో పనిచేస్తున్న అన్ని విభాగాల జిల్లా అధికారులు ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కి తప్పక హాజరు కావాలని లేనిచో శాఖాపరమైన చర్యలను ఎదుర్కోవలసి వస్తుందన్నారు. ఈ సందర్భంగా కురవి మండలం కంచెర్ల గూడెం గ్రామానికి చెందిన బి. కవిత తన భర్త అనారోగ్యం కారణంగా చనిపోయాడని ఆర్థికంగా ఇబ్బంది ఉందని వితంతు పెన్షన్ ఇప్పించి ఆదుకోవాలని కోరారు.

ప్రజావాణి లో వచ్చిన 195 దరఖాస్తులను సంబందిత శాఖల అధికారులకు సత్వర పరిష్కారానికి ఆదేశించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో డి.ఆర్.డి.ఓ మధుసూదనరాజు, జడ్పీ సీఈవో పురుషోత్తం,డి.పి.ఓ హరిప్రసాద్, జిల్లా వైద్యాధికారి డాక్టర్ బి. రవి రాథోడ్, ట్రైబల్ వెల్ఫేర్ అధికారి దేశీరాం, జిల్లా పరిశ్రమల అధికారి శ్రీమన్నారాయణ, ఎస్సీ కార్పొరేషన్ అధికారి శ్రీనివాసరావు, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి కిరణ్ కుమార్, జిల్లా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ శాఖ అధికారి కిరణ్ కుమార్, లీడ్ బ్యాంకు మేనేజర్ యాదగిరి, డి వై.ఎస్.ఓ జ్యోతి, డి.ఈ.ఓ రాజేశ్వర్, డి.డబ్ల్యూ ఓ సబిత, మెప్మా పి.డి విజయ, హౌసింగ్ అధికారి భీమ్లు, ఎస్.ఈ ఏన్.పి.డి.సి.ఎల్ విజేందర్ రెడ్డి, ఫుడ్ సేఫ్టీ అధికారి ధర్మేందర్, జిల్లా ఉపాధి అధికారి రజిత, పరిపాలన అధికారి పవన్ కుమార్, భూభారతి జిల్లా కో.ఆర్డినేటర్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆహారం తీసుకునే విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలి

- ర్యాలీని జెండా ఊపి ప్రారంభించిన పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి




**హనుమకొండ ప్రతినిధి ఏప్రిల్ 6 (జనం సాక్షి) :** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన -ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఏప్రిల్ 6 నుండి 11వ తేదీ వరకు ఆరోగ్య వారోత్సవాలను నిర్వహించడం జరుగుతున్నదని ఒక్కొక్క రోజు ఒక్కొక్క ఆరోగ్య అంశం పైన అవగాహన కార్యక్రమాలు, శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగా సోమవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ మరియు ఫుడ్ సేఫ్టీ విభాగం వారి ఆధ్వర్యంలో పబ్లిక్ గార్డెన్ నుండి కాళోజీ జంక్షన్ వరకు నిర్వహించిన ర్యాలీని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య భద్రత విషయంలో ప్రభుత్వం అనేక కార్యక్రమములు చేపడుతున్నదని అందులో ప్రజలు కూడా భాగస్వాములు కావాలని, చదువుకున్న వారు ఇతరులకు అన్ని ఆరోగ్య అంశముల పట్ల అవగాహన కలిగించాలనితినే ఆహారం మరియు మంచినీటి విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని , జంక్ ఫుడ్ కు దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఏ అప్పయ్య, ఎన్సిడి ప్రోగ్రాం అధికారి డాక్టర్ శ్రీనివాస్, ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ శ్రీ బ్రహ్మాజీ, జిల్లా మాస్ మీడియా అధికారి వి అశోక్ రెడ్డి పోచమ్మ కుంట ,జిఎంహెచ్ లస్కర్ సింగారం ఆరోగ్య కేంద్రాలకు చెందిన హెల్త్ అసిస్టెంట్లు ఏఎన్ఎంలు ,ఆశాలు, రోహిణి స్కూల్ ఆఫ్ నర్సింగ్ మరియు ఏకశిలా నర్సింగ్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు

## ఆహార భద్రతపై అవగాహన

- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా




**జనగామ ప్రతినిధి, ఏప్రిల్ 6(జనంసాక్షి):** 99 రోజుల ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశాల మేరకు ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఆహార భద్రతపై ప్రత్యేక దినోత్సవం సందర్భంగా సోమవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని రెండవ అంతస్తులో గల కాన్ఫరెన్స్ హాల్లో ఆహార నిర్వాహకులకు (వంటవాళ్లు, పాఠశాల/వసతి గృహాల వార్డెన్లు, వంటశాల సిబ్బంది) ఆహార భద్రతపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆహార భద్రతా అంశాలపై వివరణ. ఈ సందర్భంగా ఆహార పరిశుభ్రత, భద్రతా ప్రమాణాలు, సరైన ఆహార నిర్వహణ విధానాలు, ఆహారంలో కలిగే ప్రమాదాల గురించి, ముఖ్యంగా రసాయన (కెమికల్ ), జీవ సంబంధ (బయాలజికల్ ) హానికర అంశాలు ఎలా ఆహారాన్ని ప్రభావితం చేస్తాయో ట్రైనర్ తెలియజేశారు. అలాగే ఆహారం కలుషితత (కాంటమినేషన్ ) ఎలా జరుగుతుందో, దానిని నివారించే మార్గాలను సూచించారు. ఆహార భద్రతా చర్యలు -- పాటించాల్సిన నియమాలు ఆహారాన్ని తయారు చేసే వారు తప్పనిసరిగా పరిశుభ్రత పాటించాలని, చేతులు శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఆప్రాన్, హెడ్ క్యాప్, మాస్క్ వంటి వాటిని ధరించడం ఎంతో అవసరమని తెలిపారు. వంట చేసే ప్రదేశం పరిశుభ్రంగా ఉండాలని, వాడే పాత్రలు శుభ్రంగా ఉండాలని పేర్కొన్నారు. ఆహార నిర్వహణలో జాగ్రత్తలు– ఆహార పదార్థాలను సరిగ్గా నిల్వ చేయడం, వేడి, చల్లని పదార్థాలను వేర్వేరుగా ఉంచడం వంటి విషయాలపై అవగాహన కల్పించారు. ఆహారాన్ని సరిగ్గా వండడం, సరైన ఉష్ణోగ్రతలో నిల్వ చేయడం వల్ల ఆరోగ్య సమస్యలను నివారించవచ్చని తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమంలో డీఎంహెచ్ఓ మల్లికార్జున రావు, ఫుడ్ ఇన్స్పెక్టర్ వినీల్ కుమార్, ఏబీసీడీఓ రవీందర్, ట్రైనర్ వేణుగోపాల కృష్ణ, కుక్ లు, వసతి గృహాల వార్డెన్లు, వంటశాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## ఆకాశంలో మేఘాల అద్భుతం!

- ఇంటిని తాకినట్లుగా కనిపించిన మేఘాలు...

**చెన్నారావుపేట, ఏప్రిల్ 6 ( జనం సాక్షి) :** ఆకాశంలో మేఘాలు చాలా అద్భుతంగా కనిపించాయి. ఇంటిని తాకినట్లుగా మేఘాలు మేఘామృతమై చేతికందే అంత ఎత్తులో కనిపిస్తూ పలువురిని కనువిందు చేశాయి. మండలంలోని అక్కల్ చెడ గ్రామంలో సోమవారం సాయంత్రం మేఘాలు ఓ ఇంటిని తాకినట్లుగా కిందికి కనిపిస్తూ పలువురిని ఆశ్చర్యతిలకితుల్ని చేశాయి. ఈ దృశ్యాన్ని గ్రామానికి చెందిన పలువురు యువకులు సెల్ ఫోన్లలో బంధించి సోషల్ మీడియాలో వైరల్ చేశారు.

## పేకాటరాయులపై పోలీసుల ఉక్కుపాదం

**చిట్యాల, ఏప్రిల్ 06 (జనం సాక్షి):** మండల పరిధిలోని తిరుమలాపూర్ గ్రామ శివారులో పేకాట ఆడుతున్న జూదరుల సమాచారం అందుకున్న చిట్యాల పోలీసులు మెరుపు దాడి నిర్వహించారు. ఎస్ఐ పోచంపల్లి సతీష్ ఆదేశాల మేరకు కానిస్టేబుళ్లు లాల్ సింగ్, రంజిత్ లు ఘటనా స్థలానికి చేరుకొని ఐదుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. తిరుమలాపూర్ శివారులో పేకాట ఆడుతున్న తొంగరి మోతీలాల్, కుమ్మరి రాము, ఆరెల్లి సతీష్, కంచర్ల నాగరాజు కంచర్ల మధు నిందితులను పట్టుకున్నారు. వారి వద్ద నుండి నగదు 3,300 రూపాయలు 52 పేక ముక్కలను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్ఐ సతీష్ తెలిపారు.

## బోనస్ చెల్లించాలని ప్రజావాణిలో కలెక్టర్ ఎదుట ధర్నా



**కాటారం ఏప్రిల్ 6 (జనంసాక్షి) :** కాటారం మండలానికి చెందిన గంగారం, దామరకుంట విలాసాగర్, మలహర్ రావు మండలానికి చెందిన సన్న వడ్లకి బోనస్ రాణి రైతులు మూకుమ్మడిగా ప్రజావాణిలో కలెక్టర్ ఎదుట ధర్నా నిర్వహించారు. వడ్లు అమ్మిన రైతులు నాలుగు నెలల నుండి సన్న రకం వడ్ల బోనస్ పడుతుందని ఆశించి భంగపడ్డారు. కలెక్టరేట్కు గత మూడు నెలల నుండి తిరుగుతూనే ఉన్నారు. ప్రతి సోమవారం ప్రజావాణిలో దరఖాస్తు ఇచ్చి తిరిగి వస్తున్నారు. మూకుమ్మడిగా కలెక్టర్ ముందు ధర్నా కార్యక్రమం నిర్వహించారు. పోలీసులు సర్ది చెప్పి బోనస్ డబ్బులు పడతాయని పంపారు. ప్రకృతి పగబట్టినట్టు కొంతమంది రైతులకు బోనస్ రాక చాలా ఇబ్బంది పడుతున్నారు. పిల్లల కాలేజీ ఫీజులు కడతామని ఆశించి బంగపడ్డారు. కాటారం సబ్ డివిజన్ పరిధిలోని కాటారం మహాదేవపూర్ మహా ముత్తారం పలిమెల మలహర్ మండల చెందిన 30% రైతులకి బోనస్ పడలేదు. దీనిపై ఉన్నత అధికారులు స్పందించి వెంటనే పడేట్లు చూడాలని రైతులు కోరుతున్నారు

### బోనస్ పడతాయా లేదా..?

కాటారం సబ్ డివిజన్ ప్రాంతంలో 70% రైతులకు బోనస్ చెల్లించి మిగతా వారికి రాకపోవడంతో ఈ కథ ముగిసినట్లు అని అనుమాన పడుతున్నారు. సబ్ డివిజన్ పెద రైతులు చాలామందికి ఒకటి రెండు ఎకరాలు సన్నారకం పండించి బోనస్ కొరకు ఎదురుచూస్తున్నారు. అసలే పేద రైతులు అందులో దొరికారు. మూల్గే నక్కపై తాటి పండు పడ్డట్లు ఈ ప్రాంత పేద రైతులే ప్రభుత్వానికి దొరికారు. రాష్ట్రప్రభుత్వం రైతుబంధు నిధులు విడుదల చేయడం పట్ల ప్రభుత్వము దగ్గర నిధులు లేవని అనుమానిస్తున్నారు. ఈ బోనస్ కథ కంచికేనని చాలామంది మేధావులు తెలియజేస్తున్నారు. సబ్ డివిజన్ మారుమూల గ్రామాలకు పెట్టింది పేరు రైతులు కష్టపడి ఎంతో కొంత పంట పండిస్తే కాటారం సబ్ డిజిటల్ లోనే సన్న రకం బోనస్ రాకపోవడం పట్ల రైతులు ఆవేదన చెందుతున్నారు.

## ప్రజావాణి దరఖాస్తులు త్వరితగతిన పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి




**వరంగల్ (ప్రతినిధి, ఏప్రిల్ 6 జనం సాక్షి):** వివిధ సమస్యలపై వచ్చే ప్రజా వాణి దరఖాస్తులను సంబంధిత శాఖ అధికారులు త్వరితగతిన పరిష్కరించే విధంగా కృషి చేయాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద దేవి అన్నారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా. సత్య శారద ప్రజల నుండి వినతి పత్రాలను స్వీకరించారు.ప్రజావాణి కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై తమ సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చి దరఖాస్తులు సమర్పించారు. ఈ సందర్భంగా సమర్పించిన వినతిపత్రాలను పరిశీలించిన కలెక్టర్, సంబంధిత శాఖల అధికారులతో దరఖాస్తుదారుల సమక్షంలోనే చర్చించి సమస్యలపై వివరాలు తెలుసుకున్నారు. ప్రజావాణిలో అందిన వినతులను ఆలస్యం చేయకుండా త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మొత్తం 150 దరఖాస్తులు అందినట్లు కలెక్టర్ తెలిపారు. అందులో రెవెన్యూ శాఖకు చెందినవి 58, జీడబ్ల్యూఎంసీ కి చెందినవి 27, ఇతర శాఖలకు సంబంధించినవి 65 దరఖాస్తులు ఉన్నట్లు వెల్లడించారు.రెవెన్యూ శాఖకు సంబంధించిన దరఖాస్తులు అధికంగా వచ్చిన నేపథ్యంలో, వాటిని సంబంధిత తహసీల్దార్లకు ఎండార్స్ చేసి త్వరితగతిన పరిష్కారం కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ ప్రజావాణిలో వినూత్నంగా, దరఖాస్తుదారుల సమస్యలను నేరుగా తెలుసుకునేందుకు జూమ్ వీడియో కాల్ ద్వారా సంబంధిత మండలాల తహసీల్దార్లు, ఎంపీడీవోలతో కలెక్టర్ సమన్వయం చేసి, దరఖాస్తుదారుల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని పరిష్కారానికి చర్యలు చేపట్టారు. అదేవిధంగా, వృద్ధులకు సంబంధించిన దరఖాస్తులను శిశు సంక్షేమ మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖతో పాటు సఖి సెంటర్ కోఆర్డినేటర్ శ్రీలతకు పంపించారు. ఈ సందర్భంగా జిల్లా అధికారులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ, శాఖల్లో పెండింగ్‌లో ఉన్న ఫైళ్లను ఎప్పటికప్పుడు క్లియర్ చేస్తూ ప్రజలకు వేగవంతమైన సేవలు అందించాలని సూచించారు. ప్రజావాణికి వచ్చే దరఖాస్తుదారులకు సహాయార్థం, రిటైర్డ్ సీనియర్ సిటిజన్ ఆధ్వర్యంలో హెల్ప్ డెస్క్‌ను ఏర్పాటు చేసి, వారి సమస్యలను తెలుసుకుని లిఖితపూర్వకంగా దరఖాస్తులు తయారు చేసి అందిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.ప్రజావాణి ఆలస్యమవడంతో, దరఖాస్తుదారులకు అరటిపండ్లు మరియు మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేయడం జరిగింది. దీనిపై దరఖాస్తుదారులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు సంధ్యారాణి, వై.వి. గణేష్, జెడ్పీ సీఈవో రామ్ రెడ్డి, నర్సంపేట ఆర్డీవో ఉమారాణి, డీఎంహెచ్ఓ డా. సాంబశివరావు, డీపీఓ కల్పన, విద్యాశాఖ అధికారులు, తదితర జిల్లా అధికారులు మరియు ప్రజలు పాల్గొన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
మంగళవారం
07 ఏప్రిల్ 2026

# కల్తీ ఆహారం అమ్మితే కఠిన చర్యలు తప్పవు

- జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్

**నల్లగొండ ప్రతినిధి, ఏప్రిల్ 6 (జనం సాక్షి) :** ఆహార భద్రతలో భాగంగా ప్రజలు ఆహార పదార్థాల కొనుగోలు సమయంలో నాణ్యత ప్రమాణాలను పరిశీలించి కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ కోరారు.ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ప్రజలలో అవగాహన కల్పించే నిమిత్తం సోమవారం జిల్లా ఆహార భద్రత నియంత్రణ శాఖ ,జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సంయుక్త ఆధ్వర్యంలో నల్గొండ జిల్లా కేంద్రంలోని క్లాక్ టవర్ నుండి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయం వరకు ఈట్ రైట్ స్టే హెల్తీ పేరున నిర్వహించిన నడక ను క్లాక్ టవర్ వద్ద జండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో ప్రజలు వ్యక్తిగత ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, దైనందిన జీవితంలో ఆహారంతో పాటు, వ్యాయామం చాలా అవసరమని ,అలాగే ప్రజలు కల్తీ ఆహారం బారినపడకుండా ఆహార పదార్థాలు కొనే ముందు జాగ్రత్తగా చూసి కొనుగోలు చేయాలని, నాణ్యతను, ఎక్స్పైరీ డేట్ ను చూడాలని, ఎక్కడైనా ఆహార వస్తువులు కల్తీ



అయినట్లయితే తక్షణమే ఫిర్యాదు చేస్తే వెంటనే ఆహారభద్రత అధికారులకు ఫోన్ చేస్తేఆహార భద్రత అధికారులు దాడులు నిర్వహించి తగిన చర్యలు తీసుకుంటారని తెలిపారు. ప్రభుత్వం తరపున ప్రజల ఆరోగ్య సంరక్షణకై నల్గొండ పట్టణంలో సుమారు 100 మంది వీధి వ్యాపారులకు ఫుడ్ సేఫ్టీ శాఖ తరపున లైసెన్సులు మంజూరు చేసినట్లు ఆయన తెలియజేయడమే కాకుండా వీధి వ్యాపారులకు లైసెన్స్ లు అందజేశారు. ఆహారం కల్తీ కావడం వల్ల ప్రజల ఆరోగ్యానికి హాని కలిగే అవకాశం ఉందని, అందువల్ల ప్రజల ఆరోగ్య భద్రతను దృష్టిలో ఉంచుకొని కల్తీ లేకుండా ఆహార పదార్థాలు అమ్మాల్సిన అవసరం ఉందని వ్యాపారులకు సూచించారు. ప్రజలు, వ్యాపారులు అందరికీ అవగాహన కల్పించే నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఈనెల 6 నుండి 11 వరకు ఆరోగ్య వారోత్సవం నిర్వహిస్తున్నదని, అందులో భాగంగానే ఈట్ రైట్ స్టే హెల్తీ నడక కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని, అలాగే ప్రజలకు అవగాహన కల్పించే నిమిత్తం ప్రచార వాహనాన్ని కూడా ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు.ఈ ప్రచార వాహనం పది రోజులపాటు, జిల్లా వ్యాప్తంగా పర్యటించి ప్రజలలో కల్తీ ఆహార వస్తువుల వల్ల జరిగే ప్రమాదాలు, కల్తీ ఆహార పదార్థాలు కొనకుండా తీసుకోవాల్సిన ముందు జాగ్రత్త చర్యల పై వివరిస్తుందని తెలిపారు.ఆహార భద్రత జోనల్ అధికారి జ్యోతిర్మయి, ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ శివ శంకర్ రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్, డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి, జిల్లా క్షయ నియంత్రణ అధికారి డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, ప్రధాన ఆసుపత్రి సూపరింటిండెంట్ నరసింహారావు నేత,డాక్టర్లు, తదితరులు ఈ నడక కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్న వ్యక్తి అరెస్టు రిమాండ్‌కు తరలింపు




**మేళ్లచెరువు, ఏప్రిల్ 6 (జనం సాక్షి) :** మేళ్లచెరువు మండల కేంద్రానికి చెందిన చందమాల శ్రీకాంత్ అనే వ్యక్తి గత 14 సంవత్సరములుగా డ్రైవింగ్ చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు ఇతను గతంలో కూడా అనేక నేరాలకు పాల్పడినాడు 2021 నుండి ఇప్పుడు వరకు ఏడు కేసులు మేళ్లచెరువు పోలీస్ స్టేషన్లో నమోదయి ఉన్నాయి ఈ కేసుల్లో ముఖ్యంగా గ్రామంలో వ్యాపారస్తులను ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తూ అక్రమాలకు పాల్పడేవాడు అదే విధంగా ఈ నెల నాలుగో తారీఖున రాత్రి పది గంటల సమయంలో మన డాబా దగ్గర ఇదే గ్రామానికి చెందిన బత్తుల నవీన్ అనే వ్యక్తిని తీవ్రంగా కొట్టి గాయపరిచి అతని దగ్గర ఉన్న బైకును సెల్ ఫోన్ దొంగలించుకొని పారిపోయారు దీంతో బాధితుడు ఫిర్యాదు మేరకు శ్రీకాంత్ ను పట్టుబడి చేసి పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసి రిమాండ్ కి తరలించినట్టు ఎస్సై పరమేష్ తెలిపారు.

## జిల్లా కోర్టు నూతన భవన నిర్మాణం వేగవంతం చేయాలి

- కలెక్టర్‌ను కలిసిన బార్ అధ్యక్షులు నిసంగి విద్యాసాగర్



**భువనగిరి టౌన్, ఏప్రిల్ 6 (జనం సాక్షి) :** యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో జిల్లా కోర్టు నూతన భవన నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని బార్ అసోసియేషన్ అధ్యక్షులు నిసంగి విద్యా సాగర్ జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతిని కోరారు. నూతనంగా ఎన్నికైన బార్ అధ్యక్షులుగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆయన కలెక్టరేట్‌లో కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పలు అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా విద్యా సాగర్ మాట్లాడుతూ, జిల్లా కోర్టు భవనం నిర్మాణం ఆలస్యమవుతున్న నేపథ్యంలో న్యాయవాదులు, ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు. భవన నిర్మాణాన్ని వేగవంతం చేసి త్వరలోనే పూర్తి చేయాలని కోరారు. దీనిపై స్పందించిన కలెక్టర్ అనురాగ్ జయంతి సమస్యను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు ప్రధాన కార్యదర్శి మెడబోయిన యాదగిరి, జాయింట్ సెక్రటరీ ఉడుతల సురేష్, సభ్యులు గడ్డం శ్రీనివాస్, సీనియర్ న్యాయవాదులు బొమ్మ వెంకటేష్, గోద వెంకటేశ్వర్లు, పాశం శ్రీదర్, జంగిటి శివ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందుగుల, చెరువుపల్లి గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



**మాడుగులపల్లి, ఏప్రిల్ 06 (జనం సాక్షి) :** నల్గొండ జిల్లా మాడుగులపల్లి మండల పరిధిలోని ఇందుగుల,చెరువుపల్లి గ్రామాల్లో తిప్పర్తి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సోమవారం అధికారికంగా ప్రారంభించారు ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి నల్గొండ మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, పిఎస్ఎస్ సి ఓ బిక్షమయ్య, చెరువుపల్లి సర్పంచ్ సైదిరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై కొనుగోలు ప్రక్రియను ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రైతులు తాము పండించిన ధాన్యాన్ని దళారులకు అమ్మి నష్టపోకుండా, ప్రభుత్వం కల్పించిన కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి మద్దతు ధర పొందాలని కోరారు ప్రభుత్వం రైతు సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తోందని, కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తూకం, రవాణా, గన్నిస్, రైతులకు త్రాగునీరు వసతులను సిద్ధం చేసినట్లు తెలిపారు రైతులు తమ ధాన్యాన్ని నాణ్యతా ప్రమాణాల మేరకు ఎండబెట్టి, శుభ్రం చేసి కేంద్రాలకు తీసుకురావాలని ఈ సందర్భంగా అధికారులు విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, సొసైటీ సిబ్బంది గ్రామ రైతులు పాల్గొన్నారు.

## అశ్వారావుపేట తహసీల్దార్‌గా డి. కిషోర్ బాధ్యతల స్వీకారం



**అశ్వారావుపేట, ఏప్రిల్ 6 (జనం సాక్షి) :** అశ్వారావుపేట నూతన తహసీల్దార్‌గా డి. కిషోర్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది, ప్రజాప్రతినిధులు ఆయనకు పుష్పగుచ్ఛాలతో స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం డి. కిషోర్ మాట్లాడుతూ, ప్రజలకు పారదర్శకంగా, వేగవంతమైన సేవలు అందించడమే తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. రెవెన్యూ శాఖ సేవలను ప్రజలకు మరింత చేరువ చేసే దిశగా కృషి చేస్తానని అన్నారు. ముఖ్యంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను ప్రాధాన్యతగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటానని పేర్కొన్నారు.ప్రజల సమస్యలను సమయానికి పరిష్కరించడం, కార్యాలయానికి వచ్చే ప్రతి ఒక్కరికీ సౌకర్యవంతమైన వాతావరణం కల్పించడం తన బాధ్యతగా భావిస్తానని తెలిపారు. ప్రభుత్వ విధానాలను సమర్థవంతంగా అమలు చేస్తూ, అశ్వారావుపేట అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తానని ఆయన స్పష్టం చేశారు.

## ముందస్తు ఇంటి పన్ను చెల్లింపులకు ఐదు శాతం రాయితీ




**హాలియా, ఏప్రిల్ 6 (జనం సాక్షి) :** హాలియా మున్సిపాలిటీ పరిధిలోని గృహ యజమానులు, వాణిజ్య సముదాయ యజమానులు 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఇంటి ఆస్తి పన్నును ముందుగా చెల్లిస్తే ఐదు శాతం రాయితీ లభిస్తుందని మున్సిపల్ కమిషనర్ రవీందర్ రెడ్డి తెలిపారు. స్థానికంగా సోమవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ రాయితీ ఏప్రిల్ 1 నుండి ఏప్రిల్ 30 వరకు మాత్రమే వర్తిస్తుందని వెల్లడించారు. రాయితీపై అవగాహన కల్పించేందుకు మున్సిపాలిటీ వాహనాల ద్వారా మైక్ ప్రకటనలు నిర్వహించడంతో పాటు, ప్రధాన కూడళ్లలో, ముఖ్య రహదారులపై ప్రచార ఫ్లెక్సీలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రాయితీ వల్ల కలిగే ప్రయోజనాల విషయానికి వస్తే, వెయ్యి రూపాయల పన్ను ఉన్న వారు తొంభై ఐదు రూపాయలు తగ్గించి తొమ్మిది వందల యాభై రూపాయలు మాత్రమే చెల్లించవచ్చు. పది వేల రూపాయల పన్ను ఉన్న వారు తొమ్మిది వేల ఐదు వందల రూపాయలు, యాభై వేల రూపాయల పన్ను ఉన్న వారు నలభై ఏడు వేల ఐదు వందల రూపాయలు మాత్రమే చెల్లించాల్సి ఉంటుంది. కాబట్టి మున్సిపాలిటీ పరిధిలోని గృహ యజమానులు, వ్యాపార సముదాయ యజమానులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని అధికారులు కోరుతున్నారు. మరిన్ని వివరాలకు మున్సిపల్ కార్యాలయం లేదా సంబంధిత బిల్ సేకరించేవారిని సంప్రదించవచ్చు.

## నిజాయితీ చాటుకున్న ఆర్టీసీ సిబ్బంది

- పలువురి ప్రశంసలు, అభినందనలు



**దేవరకొండ, ఏప్రిల్ 6 (జనం సాక్షి) :** దేవరకొండ ఆర్టీసీ డిపో ఉద్యోగులు తమ విధుల పట్ల నిజాయితీ చాటుకున్నారు. దేవరకొండ నుంచి బయలుదేరిన నడిగడ్డ మ్యారేజ్ స్పెషల్ బస్సులో ఓ ప్రయాణికుడు రూ.50,000 విలువైన లాప్ టాప్ తో కూడిన బ్యాగును బస్సులో మర్చిపోయి నడిగడ్డ లో దిగిపోయినాడు . డ్రైవర్ బి యాదయ్య .ఈ .176102 గమనించి భద్రపరిచి డిపో అధికారులకు అందజేయగా విచారణ జరిపి డిపో లో బాధిత ప్రయాణికునికి లాప్ టాప్ తో కూడిన బ్యాగును సోమవారం తిరిగి జాగ్రత్తగా వారి సమక్షంలో అందజేసారు. నిజాయితీ చాటుకున్న ఆర్టీసీ సిబ్బందిని డిపో అసిస్టెంట్ మేనేజర్ పడాల సైదులు విధుల పట్ల నిజాయితీ చాటినందుకు అభినందనలు తెలిపారు.

## ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



**సూర్యాపేట, ఏప్రిల్ 6 (జనంసాక్షి) :** రైతులు ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్ష్మాది, వైస్ చైర్మన్ షఫీ ఉల్లా,మున్సిపల్ కమిషనర్ హనుమంత రెడ్డి అన్నారు.సోమవారం రాంకోటి తండాలో మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్ తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు ప్రభుత్వ నిబంధనల ప్రకారం ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి మద్దతు ధర పొందాలని సూచించారు.కొనుగోలు కేంద్రాల్లో ఏవైనా ఇబ్బందులు ఉంటే రైతులు తమ దృష్టికి తీసుకురావాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అంజద్ అలీ, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరికుంట్ల వేణుగోపాల్, కౌన్సిలర్స్ కొండపల్లి దిలీప్ రెడ్డి, వెంకటి శేఖర్ రెడ్డి, భూక్య జ్యోతి లింగనాయక్, నాయకులు కోతి గోపాల్ రెడ్డి, పందిరి మల్లేష్ గౌడ్, దండు మైసమ్మ దేవాలయం చైర్మన్ తంగెళ్ల కర్ణాకర్ రెడ్డి,గుణగంటి సతీష్, చింతమల్ల రమేష్, చెంచల నిఖిల్ నాయుడు, నాగెల్లి అరుణ్ కుమార్, జిల్లా కోఆర్డినేటర్ రమేష్ నాయక్, టీఎంసీ శ్వేత, సిఓ సువర్ణ, సిఓ ఉమా,ఐకెపి నిర్వాహకులు చిలకమ్మ, లక్ష్మి, శైలజ, వార్డు ఇన్చార్జ్ వాజిదు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మణుగూరు పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన జిల్లా ఎస్పీ




**మణుగూరు, ఏప్రిల్ 6 (జనం సాక్షి) :** సమస్యలతో పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు న్యాయం చేకూర్చే విధంగా బాధ్యతగా మెలగాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ అన్నారు. సోమవారం మణుగూరు పోలీస్ స్టేషన్ ను సందర్శించి పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. అనంతరం అక్కడ ఉన్న పోలీస్ అధికారులు సిబ్బందికి పలు సూచనలు చేశారు.పోలీస్ స్టేషన్ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్కు వచ్చే బాధితులకు సత్వరమే న్యాయం చేకూర్చే విధంగా బాధ్యతగా మెలగాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు.అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలు సైబర్ నేరాల బారిన పడకుండా నిత్యం పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. పెట్రోలింగ్,బ్లూ కోల్ట్స్ వాహనాలతో సంచరిస్తూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు.పోలీస్ స్టేషన్లో పనిచేసే అధికారులు, సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు. నూతనంగా నిర్మాణంలో ఉన్న మణుగూరు పోలీస్ స్టేషన్ భవనాన్ని పరిశీలించారు. పాత పోలీస్ క్వార్టర్స్ పరిసరాలను పరిశీలించి అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మణుగూరు డిఎస్పీ రవీందర్ రెడ్డి, ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్,సీఐ నాగబాబు,ఎస్సై శ్రావణ్,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇన్నోవేషన్ పంచాయతీ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి



**సూర్యాపేట ప్రతినిధి, ఏప్రిల్ 6 (జనంసాక్షి) :** తెలంగాణ ఇన్నోవేషన్ సెల్ రాష్ట్రంలో ఆవిష్కరణలను ప్రోత్సహించడమే లక్ష్యంగా ఈ నెల 11న నల్గొండలో నిర్వహించనున్న ఇన్నోవేషన్ పంచాయతీ కార్యక్రమాన్ని ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ లో ఈ నెల 11న నిర్వహించే ఇన్నోవేషన్ పంచాయతీ కార్యక్రమ పోస్టర్ ఆవిష్కరించి మాట్లాడారు. రాష్ట్రంలో నూతన ఆవిష్కరణలు అంకురాలను ప్రోత్సహించేందుకు కృషి చేస్తున్న తెలంగాణ ఇన్నోవేషన్ సెల్ చేపట్టిన ఇన్నోవేషన్ పంచాయితీ కార్యక్రమం ఈ నెల 11న నల్గొండ ఐటి టవర్ లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.నల్గొండ, సూర్యాపేట,యాదాద్రి జిల్లాల నుండి ఆవిష్కర్తలను, వ్యవస్థాపకులను ప్రోత్సహించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని అన్నారు.ఇన్నోవేషన్ పంచాయతీ కార్యక్రమం అవిష్కర్తలకు అవసరమైన తోడ్పాటును అందించేందుకు ఇన్నోవేషన్ పంచాయితీ ప్రత్యేక వేదికగా నిలుస్తుందన్నారు. పరిశ్రమల ఏర్పాటుపై సందేహాలున్న రాష్ట్రంలోని వ్యవస్థాపక నిపుణులతో సలహాలు అందించడం జరుగుతుందని తెలిపారు.రాష్ట్ర రాజధాని వెలుపల ఉన్న ఆవిష్కర్తలకు వనరులు ఉండేలా స్పష్టమైన సహాయాన్ని అందించడానికి ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొనే వారు నిపుణులతో చర్చించవచ్చని, వ్యాపారం సవాళ్ళను అక్కడికక్కడే పరిష్కరించడం జరుగుతుందని అన్నారు.జిల్లాల నుండి ఔత్సాహిక వ్యవస్థాపకులు పాల్గొనాలని కోరారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కె సీతారామారావు, జిల్లా పరిషత్ సీఈవో శిరీష, రెవెన్యూ డివిజన్ అధికారి వేణుమాధవరావు, సిపిఓ కిషన్, సిఎఫ్ఓ సతీష్, ఈడియం అమిద్, స్టేట్ ఇన్నోవేషన్ సెల్ ప్రణయ్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులపై సత్వరమే చర్యలు తీసుకొని పరిష్కరించాలి



**సూర్యాపేట ప్రతినిధి, ఏప్రిల్ 6 (జనంసాక్షి) :** ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను అధికారులు నిర్లక్ష్యం చేయకుండా పరిష్కరించాలని, నిర్లక్ష్యం చేస్తే వారిపై చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు.సోమవారం కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల వద్ద నుండి అర్జీలను స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో భూ సమస్యలకి సంబంధించి 28 దరఖాస్తులు, మున్సిపాలిటీ 6, డిఆర్డిఏ 4, డిపిఓ 4, మిగిలిన 20 దరఖాస్తులు వివిధ శాఖలకి చెందినవని తెలిపారు.మొత్తం 58 దరఖాస్తులు వచ్చాయని, వాటిని పరిష్కరించేందుకు శాఖల వారీగా పంపించటం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కె.సీతారామరావు, సీఈఓ జడ్పీ శిరీష, ఆర్డీవో వేణు మాధవరావు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇన్నోవేషన్ పోస్టర్‌ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్

**నల్లగొండ ప్రతినిధి, ఏప్రిల్ 6 (జనం సాక్షి) :** ఈ నెల 11న నల్గొండ జిల్లా కేంద్రంలోని ఐటీ టవర్స్ లో తెలంగాణ ఇన్నోవేషన్స్ ఆధ్వర్యంలో ఇన్నోవేషన్ పంచాయత్ ను నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ తెలిపారు. ఇన్నోవేషన్ పంచాయత్‌పై రూపొందించిన గోడ పత్రికను సోమవారం ఆయన జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఆవిష్కరించారు. నూతన ఆవిష్కరణలు, అంకురాలను ప్రోత్సహించే ఉద్దేశంతో తెలంగాణ ఇన్నోవేషన్ సెల్ 'ఇన్నోవేషన్ పంచాయత్' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. నల్గొండ, సూర్యాపేట అలాగే యాదాద్రి జిల్లాల నుండి ఆవిష్కర్తలను, వ్యవస్థాపకులను ప్రోత్సహించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని, ఆవిష్కర్తలకు, వారికి అవసరమైన తోడ్పాటుకు మధ్య ఉన్న భౌగోళిక దూరాన్ని తగ్గించడానికి రూపొందించిన ఒక ప్రత్యేకమైన వేదికగా ఇన్నోవేషన్ పంచాయత్ ను రూపొందించారాని, యువత తమ ఆలోచన, ఆవిష్కరణ అలాగే పారిశ్రామిక ప్రయాణం గురించి సందేహాలుంటే ఈ వేదిక ద్వారా రాష్ట్రంలోని వ్యవస్థాపక నిపుణుల నుండి వ్యక్తిగత, మార్గదర్శకత్వం పై సలహాలు పొందేందుకు ఇది ఒక గొప్ప అవకాశంగా భావించి ఈ అవకాశాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.రాష్ట్ర రాజధాని వెలుపల ఉన్న వ్యవస్థాపకులు, ఆవిష్కర్తలకు వనరులు సమానంగా అందుబాటులో ఉండేలా, తక్షణ మరియు స్పష్టమైన సహాయాన్ని అందించడానికి ఈ కార్యక్రమాన్ని తీర్చిదిద్దారని ఈ కార్యక్రమంలో పాల్గొనేవారు, నిపుణులతో నేరుగా చర్చించవచ్చని వ్యాపారం లేదా సాంకేతిక సవాళ్లను అక్కడికక్కడే పరిష్కరించడానికి మార్గదర్శకత్వం, ఆలోచన ధ్రువీకరణ,నమూనా అభివృద్ధి, వ్యాపారాన్ని విస్తరించే ప్రక్రియపై సలహాలు, ప్రభుత్వ కార్యక్రమాలు, ఇంక్యుబేషన్ సహాయాన్ని నేరుగా పొందడానికి కనెక్షన్లను సులభతరం చేసి అవకాశం ఉంటుందని కలెక్టర్ అన్నారు. అంకురాలకు మద్దతుగా, సమ్మిళిత వాతావరణాన్ని నిర్మించాలనే రాష్ట్ర ప్రభుత్వ నిబద్ధతను ఈ కార్యక్రమం బలపరుస్తుందని, ఈ జిల్లాల నుండి ఆవిష్కర్తలు, ఔత్సాహిక వ్యవస్థాపకులు ,ఈ కార్యక్రమంలో తప్పక పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు ఆసక్తి



ఉన్న వారు క్యూఆర్ కోడ్ ను స్కాన్ చేసి దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ కోరారు.రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, డీఎఫ్ఓ రాజశేఖర్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, ఆర్డీవోలు రమణారెడ్డి శ్రీదేవి, ఈడియం దుర్గారావు,టి జి ఐ సి కో ఆర్డినేటర్లు అనూష,ఫరీన తదితరులు ఉన్నారు.




# సీజ్ ఫైర్‌పై ఆశలు..

## ప్యాకేజీ రూ.80 లక్షలు..

- అందులో సగం కిడ్నాపింగ్ ఇన్సూరెన్స్
- ప్లేస్‌మెంట్ స్టోరీ వైరల్

**న్యూఢిల్లీ:**సంవత్సరానికి ప్యాకేజీ రూ.80 లక్షలు.. కానీ అందులో రూ.40 లక్షలు కిడ్నాపింగ్ ఇన్సూరెన్స్ అంటూ ఓ పాడ్‌కాస్టర్ చెప్పిన స్టోరీ నెట్టింట్లో వైరల్ అవుతోంది. ఐఐఎం కలకత్తాలో ప్లేస్‌మెంట్ సందర్భంగా వచ్చిన ఆఫర్ గురించి వెల్లడించారు. ఇంతకీ విషయం ఏంటంటే..? వ్యాపారవేత్త అమన్ ధత్తర్వాల్‌తో పాడ్‌కాస్టర్ కుశాల్ లోధా మాట్లాడుతూ తన దృష్టికి వచ్చిన ఒక చిత్రమైన ప్లేస్‌మెంట్ గురించి వెల్లడించారు. "ఒకసారి ఐఐఎం కలకత్తాలో నిర్వహించిన ప్లేస్‌మెంట్ డ్రైవ్‌లో ఒక ఆఫ్రికా కంపెనీ కూడా భాగమైంది. అది రూ.80 లక్షలు ప్యాకేజీ ఆఫర్ చేసింది. పేపర్‌లో ఆ లెక్కలు ఆకటుకునేలా ఉన్నాయి. అయితే అందులో సగం కిడ్నాపింగ్ ఇన్సూరెన్స్ కోసం కేటాయించింది. ఆ లెక్కన చూసుకుంటే సదరు ఉద్యోగికి వచ్చేది రూ.40 లక్షలే. ఆఫ్రికాలో ఆ కంపెనీ సమీప ప్రాంతాల్లో కిడ్నాప్‌లు తరచూ జరుగుతుంటాయట. ఒకవేళ ఆ ఉద్యోగిని అపహరిస్తే.. కిడ్నాపర్లకు ఆ ఇన్సూరెన్స్ మొత్తం ఇచ్చి విడిపించుకువస్తారు" అంటూ లోధా చెప్పిన మాటలు నెట్టింట్లో వైరల్ అవుతున్నాయి. దీనిపై నెటిజన్లు భిన్నాభిప్రాయాలు వ్యక్తంచేశారు. ఒకవేళ కిడ్నాపర్లు రూ.41 లక్షలు డిమాండ్ చేస్తే.. ఆ ఉద్యోగి వచ్చే ఏడాది క్లెయిమ్ చేసుకోవాలా..? అని ఓ నెటిజన్ ప్రశ్నించారు. ఆ డబ్బుల కోసం ప్రతిఏడాది ఉద్యోగి స్నేహితులే కిడ్నాప్‌లు ప్లాన్ చేయొచ్చుగా అంటూ మరొకరు ఫన్నీగా కామెంట్ పెట్టారు. కొందరు ఆ కంపెనీ పేరు కూడా షేర్ చేశారు.

## జియో నుంచి రూ.339తో కొత్త ప్రీపెయిడ్ ప్లాన్





**న్యూఢిల్లీ:**ప్రముఖ టెలికాం కంపెనీ రిలయన్స్ జియో కొత్త ప్రీపెయిడ్ ప్లాన్‌ను తీసుకొచ్చింది. రూ.339 రీఛార్జితో క్యాలెండర్ మంత్ వ్యాలిడిటీని అందిస్తోంది. అంటే ఒకసారి రీఛార్జి చేసుకుంటే మళ్లీ వచ్చే నెల అదే తేదీన (నెలలో ఉన్న రోజులతో సంబంధం లేకుండా) రీఛార్జి చేయాల్సి ఉంటుంది. దేశవ్యాప్తంగా ఉన్న అందరి యూజర్ల కోసం ఈ ప్లాన్‌ను అందుబాటులోకి తెచ్చింది. క్యాలెండర్ మంత్ వ్యాలిడిటీ, అదనపు టాక్‌టైమ్ కోరుకునేవారికి ఈ ప్లాన్ మంచి ఎంపిక. జియో కొత్త రూ.339 ప్లాన్‌తో రోజుకు 1.5 జీబీ డేటా పొందొచ్చు. రోజుకు 100 ఎస్సెమ్మెస్‌లు, అపరిమిత కాల్స్ లభిస్తాయి. జియో టీవీ, జియో టీవీ ఏఐ క్లౌడ్ యాప్ సబ్‌స్క్రిప్షన్ లభిస్తుంది. ఈ ప్లాన్‌లో ఇతర ఓటీటీ సదుపాయాలను జియో కల్పించకపోవడం గమనార్హం. దాదాపు ఇవే ఆఫర్లతో రూ.319 ప్లాన్‌ను జియో అందిస్తోంది. కానీ, రూ.339 ప్లాన్‌లో అదనంగా రూ.14.95 టాక్‌టైంను ఆఫర్ చేస్తోంది. దీన్ని అంతర్జాతీయ కాల్స్, ఇతర అవసరాలకు వినియోగించుకోవచ్చు.

## నష్టాల నుంచి భారీ లాభాల్లోకి సూచీలు

ముంబయి: దేశీయస్టాక్ మార్కెట్ సూచీలు యూటర్న్ తీసుకున్నాయి. సోమవారం ఉదయం నష్టాల్లో ట్రేడైన సూచీలు.. మధ్యాహ్నం తర్వాత లాభాల్లోకి వచ్చాయి. అమెరికా- ఇరాన్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదరొచ్చన్న అంచనాలు మార్కెట్ రికవరీకి దోహదం చేశాయి. సెన్సెక్స్ కనిష్ఠాల నుంచి 1378 పాయింట్ల మేర కోలుకుంది. దీంతో మదుపర్ల సంపదగా భావించే బీఎస్‌ఈలో నమోదిత కంపెనీల మొత్తం విలువ దాదాపు రూ.5 లక్షల కోట్లు పెరిగి రూ.427 లక్షల కోట్లకు చేరింది. సెన్సెక్స్ ఉదయం 73,477.53 (క్రితం ముగింపు 73,319.55) పాయింట్ల వద్ద నష్టాల్లో ప్రారంభమైంది. ఇంట్రాడేలో 72,728.66 పాయింట్ల వద్ద కనిష్ఠాన్ని తాకింది. కాల్పుల విరమణకు సంబంధించిన వార్తలు రావడంతో లాభాల్లోకి వచ్చింది. ఇంట్రాడేలో 74,207.46 పాయింట్ల వద్ద గరిష్ఠాన్ని తాకిన సూచీ.. చివరికి 787.30 పాయింట్ల లాభంతో 74,106.85 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 255.15 పాయింట్ల లాభంతో 22,968.25 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 93.05గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో ట్రెంట్, యాక్సిస్ బ్యాంక్, టైటాన్, ఎల్అండ్‌టీ, అల్ట్రాటెక్ సిమెంట్ స్టాక్స్ లాభాల్లో ముగిశాయి. రిలయన్స్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, సన్‌ఫార్మా స్టాక్స్ నష్టపోయాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 108 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 4689 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

కారణాలు ఇవీ..

ఇరాన్–అమెరికా మధ్య శాంతి చర్చలు: పాకిస్థాన్ మధ్యవర్తిత్వంతో ఇరాన్, అమెరికా మధ్య కాల్పుల విరమణ కోసం ఒక ఒప్పంద ప్రణాళిక సిద్ధమైనట్లు వచ్చిన వార్తలు ఇన్వెస్టర్లలో ఉత్సాహాన్ని నింపాయి. హోర్ముజ్ జలసంధి ద్వారా వాణిజ్యం మళ్లీ ప్రారంభమయ్యే అవకాశం ఉండటం మార్కెట్‌కు పాజిటివ్‌గా మారింది. శాంతి చర్చల వార్తలతో అంతర్జాతీయ మార్కెట్‌లో ముడిచమురు ధరలు తగ్గుముఖం పట్టాయి. బ్రెంట్ క్రూడ్ ధర బ్యారెల్‌కు 110 డాలర్ల కంటే దిగువకు చేరింది. ఇది మన దేశ ఆర్థిక వ్యవస్థకు, ద్రవ్యోల్బణం నియంత్రణకు ఉపకరిస్తుంది. పుంజుకున్న రూపాయి: రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చర్యల వల్ల అమెరికన్ డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ 93.04 స్థాయికి వచ్చింది. కరెన్సీ మార్కెట్‌లో ఒడుదొడుకులు తగ్గడం స్టాక్ మార్కెట్ రికవరీకి దోహదపడింది. దీనికితోడు ఆసియా మార్కెట్లైన జపాన్ నిక్కీ, దక్షిణ కొరియా కోస్పి రాణించడమూ మన మార్కెట్ సూచీలకు కలిసొచ్చింది. కాగా దేశీయ స్టాక్ మార్కెట్లు ఈ వారం పరిమిత శ్రేణిలో, ఒడుదొడుకుల్లో పయనించొచ్చని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. అమెరికా–ఇరాన్ యుద్ధ విరమణ విషయమై స్పష్టమైన సంకేతాలు లేకపోవడంతో, మార్కెట్ సెంటిమెంటు బలహీనంగానే ఉందని విశ్లేషకులు పేర్కొంటున్నారు. హర్మూజ్ జలసంధిని తెరవకపోతే, మంగళవారం ఇరాన్‌పై తీవ్ర దాడులు చేస్తామని చేస్తామని అమెరికా అధ్యక్షుడు ప్రకటించడంతో ముడి చమురు అధిక ధరలు, రూపాయి క్షీణత కొనసాగొచ్చన్న అంచనాలున్నాయి. మార్చిలో విదేశీ మదుపర్లు రూ.1.17 లక్షల కోట్ల విక్రయాలు జరిపారు. ఈనెలలో తొలి 2 ట్రేడింగ్ రోజుల్లోనే రూ.19,837 కోట్లు ఉపసంహరించారు. ఇందువల్ల రూపాయిపై ఒత్తిడి పెరుగుతున్నందున, వీరి ధోరణీ కీలకం. బుధవారం వెలువడే రిజర్వ్‌బ్యాంక్ పరపతి విధాన సమీక్ష నిర్ణయాలను గమనించాలి. సమీపకాలంలో నిఫ్టీ–50 సూచీకి 22,200 –22,300 శ్రేణిలో మద్దతు లభించొచ్చని, ఇంతకన్నా దిగితే 21,500–21,000కు చేరొచ్చని సాంకేతిక విశ్లేషకులు పేర్కొంటున్నారు. వివిధ రంగాలపై విశ్లేషకులు ఏమంటున్నారంటే.. పశ్చిమాసియా ఉద్రిక్తతలు కొనసాగుతున్నందున, నిఫ్టీ బ్యాంక్ సూచీ ఒత్తిడిలోనే ఉండొచ్చు. సోమవారం ప్రారంభమయ్యే ఆర్‌బీఐ సమీక్ష నిర్ణయాలు, భవిష్యత్తు అంచనాలు కీలకం అవుతాయి. నిఫ్టీ బ్యాంక్ సూచీ పెరిగితే 52,500–53,000 వద్ద నిరోధం ఎదుర్కోవచ్చు. సమీప మద్దతు 50,500 శ్రేణిలో పొందొచ్చు. సమీప కాలానికి లోహ రంగ షేర్లపై బులిష్‌గా ఉన్నారు. యుద్ధ పరిణామాల్లో దిగుమతులకు అంతరాయం ఏర్పడుతున్నందున, దేశీయంగా ధరలు పెరిగి కంపెనీలకు ప్రయోజనం ఏర్పడుతుందని పేర్కొంటున్నారు. మార్చిలో ఎయిర్‌టెల్, జియో అధికంగా మొబైల్ కనెక్షన్లు జతచేసుకున్న నేపథ్యంలో, టెలికాం కంపెనీల షేర్లు సానుకూలంగా కదలాడొచ్చని చెబుతున్నారు. చమురు–గ్యాస్ కంపెనీల షేర్లు బేరిష్ ధోరణిలో కొనసాగొచ్చు. దేశీయంగా ఉత్పత్తి చేస్తున్న విమాన ఇంధనం (ఏటీఎఫ్)లో 65% మన విమానయాన సంస్థలకే విక్రయిస్తున్నారు. ఈ ధరను 8.5 శాతమే పెంచినందున, చమురు మార్కెటింగ్ కంపెనీలు ఒత్తిడిలో ఉంటాయి. రిఫైనరీలకు చమురు మార్కెటింగ్ సంస్థలు తక్కువ ధర చెల్లించడంతో వాటిపైనా ఒత్తిడి పడుతోంది. ప్రధాన మార్కెట్‌కు అనుగుణంగా వాహన కంపెనీల షేర్లు తక్కువ స్థాయిల్లో చలించొచ్చు. కృత్రిమమేధ (ఏఐ) టూల్స్ ఫలితంగా ఐటీ కాంట్రాక్టుల విలువలు తగ్గుతాయనే ఆందోళనలు, ఈ రంగ షేర్లపై ఒత్తిడి పెంచొచ్చు. అయితే కొత్త సాంకేతికత అమలు కోసం కొత్త కాంట్రాక్టులు విరివిగా వస్తాయనే అంచనాలనూ కొందరు వ్యక్తం చేస్తున్నారు. ఎఫ్ఎంసీజీ షేర్లు మిశ్రమంగా కదలాడొచ్చు. డిసెంబరు త్రైమాసికం తరహాలోనే ఈ రంగ కంపెనీల జనవరి–మార్చి ఫలితాలుంటాయనే అంచనాలున్నాయి. ఔషధ సూచీ ఒక శ్రేణిలో చలించొచ్చు. బ్రాండెడ్ ఔషధాలపై 100% దిగుమతి సుంకం విధిస్తామన్న అమెరికా అధ్యక్షుడు ట్రంప్ హెచ్చరికల ప్రభావం భారత కంపెనీలపై పెద్దగా ఉండదు. మనదగ్గర నుంచి జనరిక్స్ అత్యధికంగా ఎగుమతి అవ్వడం ఇందుకు నేపథ్యం. యుద్ధ పరిణామాల్లో వ్యయాలు పెరిగి, నిర్మాణాలు మంద గమనంలో సాగుతాయన్న అంచనాలున్నాయి. ఇందువల్ల సిమెంటుకు గిరాకీ తగ్గుతుంది. యుద్ధం ముగింపు దిశగా అడుగులు పడితేనే, దేశీయ సిమెంటు షేర్లు పుంజుకోవచ్చు. యుద్ధం కారణంగా చమురు, ముడిపదార్థాల వ్యయాలు పెరగడం వల్ల, యంత్ర పరికరాల షేర్లు నష్టపోవచ్చు. మౌలిక వసతులపై ప్రభుత్వ వ్యయాలు పరిమితమవుతాయని, అనిశ్చితి కారణంగా ప్రైవేటు రంగమూ భారీ పెట్టుబడులకు దూరంగా ఉండొచ్చని పేర్కొంటున్నారు.




## రూ.1 ప్లాన్‌ను మళ్లీ తీసుకొచ్చిన బీఎస్ఎన్ఎల్

### ఆఫర్ కొద్ది రోజులు మాత్రమే

**న్యూఢిల్లీ:**ప్రభుత్వరంగ టెలికాం సంస్థ భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ (బీఎస్ఎన్ఎల్) స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా తీసుకొచ్చిన 'బీఎస్ఎన్ఎల్ ఫ్రీడమ్ ప్లాన్'ను మళ్లీ తీసుకొచ్చింది. ఇందులో భాగంగా కేవలం రూ.1కే 30 రోజుల అపరిమిత సేవలను పొందొచ్చు. ఈ ఆఫర్ కొత్త వినియోగదారులకు మాత్రమే! ఈ మేరకు బీఎస్ఎన్ఎల్ తెలంగాణ 'ఎక్స్'లో పోస్టు చేసింది. ఈ ప్లాన్‌లో భాగంగా 30 రోజుల పాటు అపరిమిత వాయిస్ కాల్స్, రోజుకు 100 ఎస్సెమ్మెస్‌లు, రోజుకు 2జీబీ డేటాను బీఎస్ఎన్ఎల్ అందిస్తోంది. సిమ్ కూడా ఫ్రీ. ఈ ఆఫర్ ఏప్రిల్ 30 వరకు మాత్రమే. ఆసక్తి గల వినియోగదారులు ఈ ఆఫర్ కోసం సమీపంలోని బీఎస్ఎన్ఎల్ సర్వీస్ సెంటర్ (సీఎస్‌సీ) లేదా రిటైలర్‌ను సంప్రదించాలని బీఎస్ఎన్ఎల్ సూచించింది.

### గుడ్ల ధరలు

| హైదరాబాద్ | వరంగల్ |
|---|---|
| ₹ 5.15 | ₹ 5.17 |

### బంగారం ధరలు (10 గ్రాములు)

హైదరాబాద్

| ₹ 1,38,350 | ₹ 1,50,930 |
|---|---|
| (22 క్యారెట్లు) | (24 క్యారెట్లు) |

### వెండి ధరలు (కేజీ)

హైదరాబాద్

₹ 2,55,000

# ట్రంప్ హెచ్చరికలు

## భగ్గుమన్న చమురు ధరలు



**న్యూఢిల్లీ:**అంతర్జాతీయంగా చమురు ధరలు మరోసారి భగ్గుమన్నాయి హర్మూజ్ జలసంధిని తెరిచేందుకు ఇరాన్‌కు అమెరికా పెట్టిన గడువు నేటితో ముగియనున్న నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్ర హెచ్చరికలు చేసిన సంగతి తెలిసిందే. నౌకల రాకపోకలకు వీలుగా దానిని తెరవకపోతే ఇరాన్‌లో వంతెనలు, విద్యుదుత్పత్తి కర్మాగారాలను నామరూపాల్లేకుండా చేస్తామని బెదిరించారు. దీంతో పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్త వాతావరణానికి మరింత ఆజ్యం పోసినట్లయింది. ఈ ఆందోళనల నేపథ్యంలో చమురు ధరలు పెరిగాయి. ఇంటర్‌కాంటినెంటల్ ఎక్స్ఛేంజీలో బ్రెంట్ జూన్ కాంట్రాక్ట్ 110.58 డాలర్లకు చేరింది. క్రితం ముగింపుతో పోలిస్తే 1.42 శాతం మేర పెరిగింది. వెస్ట్ టెక్సాస్ ఇంటర్మీడియెట్ మే కాంట్రాక్ట్ 111.90 డాలర్లకు ఎగబాకింది. అయితే మే నెలలో చమురు ఉత్పత్తిని పెంచుతామని ఒపెక్ ప్లస్ దేశాలు నిర్ణయం తీసుకున్నాయి. మార్కెట్లో చమురు ధరల స్థిరత్వం కోసం ఈ చర్యలని పేర్కొన్నాయి. ఈ నేపథ్యంలో ఇంధన ధరల భగభగలకు కాస్త అడ్డుకట్ట వేసినట్లయింది. సోమవారం దేశీయ మార్కెట్ సూచీలు నష్టాల్లో ప్రారంభమయ్యాయి. ఉదయం 9.46 గంటల సమయంలో సెన్సెక్స్ 366 పాయింట్లు నష్టపోయి, 72,953 వద్ద ట్రేడవుతోంది. నిఫ్టీ 88 పాయింట్లు కోల్పోయి, 22,624 వద్ద కదలాడుతోంది. నిఫ్టీ సూచీలో ట్రెంట్, హిందాల్కో, కోల్ ఇండియా, శ్రీరామ్ ఫైనాన్స్, టైటాన్ కంపెనీ షేర్లు లాభాల్లో ఉన్నాయి. రిలయన్స్, సన్ ఫార్మా, కొటక్ మహీంద్రా, మ్యాక్స్ హెల్త్‌కేర్, అదానీ పోర్ట్స్ స్టాక్స్ నష్టాల్లో ఉన్నాయి. అటు ట్రంప్ ప్రకటనలు, ఇటు ఒపెక్ ప్లస్ దేశాల నిర్ణయం సూచీలపై ప్రభావం చూపిస్తోంది. ఇక, రూపాయి కాస్త కోలుకుంది. డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ 92.85గా ఉంది.

### క్రూడాయిల్ ధరలను భారీగా పెంచిన సౌదీ

హర్మూజ్ జలసంధిలో నౌకల రాకపోకలపై ఆంక్షలు కొనసాగుతున్న నేపథ్యంలో సౌదీ అరేబియా క్రూడాయిల్ ధరలను పెంచేసింది. ఆసియా కొనుగోలుదారులకు అధిక ధరకు విక్రయిస్తున్నట్లు బ్లూమ్‌బెర్గ్ వార్తా కథనం పేర్కొంది. సౌదీ ఆరామ్‌కో అరబ్ లైట్ క్రూడ్‌ను ప్రీమియం ధరకు విక్రయిస్తున్నట్లు పేర్కొంది. మే నెలకు గానూ బెంచ్‌మార్క్ ధర కంటే 19.50 డాలర్ల అధిక ధరకు ఆసియా రిఫైనరీలకు విక్రయిస్తున్నట్లు తెలిపింది. ఇరాన్‌పై అమెరికా–ఇజ్రాయెల్ దాడి నేపథ్యంలో హర్మూజ్ జలసంధిని ఇరాన్ మూసివేసిన సంగతి తెలిసిందే. దీంతో చమురు ధరలు భగ్గుమన్నాయి. మరికొంతకాలం పాటు ఉద్రిక్తతలు కొనసాగే అవకాశం ఉండడంతో సౌదీ ఆరామ్‌కో ధరలను పెంచేసింది. మరోవైపు మే నెలలో చమురు ఉత్పత్తి కోటాను రోజుకు 2,06,000 బ్యారెళ్ల మేర పెంచడానికి చమురు ఎగుమతి దేశాల సమాఖ్య ఒపెక్+ సూత్రప్రాయంగా అంగీకరించినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. అయితే ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ చేస్తున్న యుద్ధం కారణంగా ఏర్పడుతున్న పరిణామాల్లో, ఒపెక్ కీలక సభ్యదేశాలు చమురు ఉత్పత్తిని పెంచే పరిస్థితిలో లేవు. ఒపెక్+ సభ్యదేశాలైన సౌదీ అరేబియా, యూఏఈ, కువైట్, ఇరాక్ నుంచి చమురు ఎగుమతులు నిలిచిపోయాయి. క్షిపణి, డ్రోన్ దాడుల వల్ల గల్ఫ్ ప్రాంతంలో కూడా మౌలిక సదుపాయాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. ఒకవేళ ఇప్పుడే యుద్ధం ఆగి, హర్మూజ్ జలసంధి వెంటనే తెరుచుకున్నా.. చమురు సరఫరా సాధారణ స్థితికి చేరుకోవడానికి, ఉత్పత్తి లక్ష్యాలను అందుకోవడానికి సమయం పడుతుందని సంబంధిత అధికారులు చెబుతున్నారు.

## టీవీ విక్రయాలకు ధరల సెగ!

### పెరిగిన ఉత్పత్తి వ్యయాలు - రిటెయిల్ ధరలు

### అమ్మకాలు తగ్గే అవకాశం




**ముంబై:**ఇప్పటికే మెమొరీ చిప్స్ (ర్యామ్) ధరలు పెరగడంతో టీవీ తయారీ పరిశ్రమ సతమతమవుతోంది. పశ్చిమాసియా యుద్ధం వల్ల కష్టాలు మరింత పెరిగాయి. ప్లాస్టిక్ ధరల నుంచి సముద్ర రవాణా ఖర్చుల వరకు అన్నీ పెరగడంతో, ధరలు పెంచాల్సి వస్తోందని.. ఫలితంగా టీవీ విక్రయాలు తగ్గుముఖం పట్టొచ్చని పరిశ్రమ వర్గాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. పెరుగుతున్న ధరల కారణంగా కొనుగోలుదార్లు పెద్ద తెర సైజుల నుంచి చిన్న తెరలకు మొగ్గుచూపే 'డౌన్‌ట్రేడింగ్' ధోరణి కనిపిస్తోందని కొన్ని తయారీ సంస్థలు పేర్కొంటున్నాయి. డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకపు విలువ క్షీణించడం వల్ల మొత్తం ఉత్పత్తి వ్యయాలు పెరిగాయి. ప్రస్తుతానికి కొన్ని పెద్ద బ్రాండ్లు ఈ ధరల భారాన్ని కొనుగోలుదార్లకు బదిలీ చేయకుండా, భరిస్తున్నాయి. మార్కెట్ వాటా కాపాడుకోవడానికే, పెరిగిన ఖర్చులను వినియోగదారులపై కంపెనీలు మోపడం లేదు. అంతర్జాతీయ అనిశ్చితుల నేపథ్యంలో, అత్యవసరం కాని కొనుగోళ్లను ప్రస్తుతానికి వినియోగదారులు వాయిదా వేస్తున్నారు. వీటిల్లో టీవీలూ ఉన్నాయి. ఈ ఏడాది ద్వితీయార్థంలో వచ్చే పండగల సీజన్‌లో టీవీ మార్కెట్ మళ్లీ పుంజుకోచ్చన్నది కంపెనీల భావన. థామ్సన్, కొడాక్, బ్లౌపంక్ట్ వంటి బ్రాండ్ల లైసెన్సీ అయిన ఎస్‌పీపీఎల్ సీఈఓ అవనీత్ సింగ్ మాట్లాడుతూ.. 'ధరల పెరుగుదల నేపథ్యంలో, 55 అంగుళాల టీవీ కొనాలనుకునే వారు 50 అంగుళాలకు, 65 అంగుళాల వారు 55 అంగుళాల ఎల్ఈడీలకు పరిమితమవుతున్నారు. గత ఆరు నెలల్లో ధరలు భారీగా పెరిగాయి. రూ.9000కు లభించే బేసిక్ 32 అంగుళాల టీవీ ఇప్పుడు రూ.11,000కు చేరింది' అని అవనీత్‌సింగ్ వివరించారు. రుణ సదుపాయాలే ఆదుకుంటున్నాయ్: ఆకర్షణీయ ఫైనాన్స్ సదుపాయాలు పెద్ద తెరల టీవీలకు డిమాండ్‌ను నిలబెడుతున్నాయని హైయర్ ఇండియా అధ్యక్షుడు ఎన్ఎస్ సతీశ్ తెలిపారు. తమ వ్యాపారంలో దాదాపు 50% ఈఎంఐల ద్వారానే జరుగుతోందని, ధర రూ.5000 పెరిగినా అది నెలకు కొన్ని వందల రూపాయల అదనపు వాయిదా మాత్రమే అవుతుందని ఆయన వివరించారు.

మార్కెట్ అంచనాలు ఇలా..

కౌంటర్ పాయింట్ రీసెర్చ్ ప్రకారం.. 2026 మొదటి త్రైమాసికంలో టీవీల సరఫరాలు 5–6%, రెండో త్రైమాసికంలో 3–5% తగ్గే అవకాశం ఉంది. సొంతంగా విడిభాగాలను తయారుచేసుకునే శామ్‌సంగ్ వంటి బ్రాండ్లు, ఈ ఒత్తిడిని సమర్థంగా ఎదుర్కోగలవని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ప్రీమియం విభాగం (45 అంగుళాలు, అంతకంటే ఎక్కువ) స్థిరంగా ఉంటుందని, పండగ సీజన్‌లో స్వల్ప రికవరీ ఉంటుందని కౌంటర్ పాయింట్ ప్రిన్సిపల్ అనలిస్ట్ అన్షికా జైన్ పేర్కొన్నారు. దీర్ఘకాలంలో భారతీయులు పెద్ద తెరల వైపు వెళ్లడం కొనసాగుతుందని తెలిపారు.

## చమురు ఉత్పత్తి పెంపునకు ఒపెక్ సిద్ధం!



లండన్/మాస్కో: మే నెలలో చమురు ఉత్పత్తి కోటాను రోజుకు 2,06,000 బ్యారెళ్ల మేర పెంచడానికి చమురు ఎగుమతి దేశాల సమాఖ్య ఒపెక్+ సూత్రప్రాయంగా అంగీకరించినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. అయితే ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ చేస్తున్న యుద్ధం కారణంగా ఏర్పడుతున్న పరిణామాల్లో, ఒపెక్ కీలక సభ్యదేశాలు చమురు ఉత్పత్తిని పెంచే పరిస్థితిలో లేవు. దీంతో ఈ అంగీకారం కేవలం 'కాగితాల మీద మాత్రమే' ఉండే అవకాశం ఉంది. ఫిబ్రవరి చివర్లో ప్రారంభమైన యుద్ధం కారణంగా ప్రపంచంలోనే చమురు రవాణాకు అత్యంత కీలక మార్గం 'హర్మూజ్ జలసంధి' మూతపడింది. దీని వల్ల ఒపెక్+ సభ్యదేశాలైన సౌదీ అరేబియా, యూఏఈ, కువైట్, ఇరాక్ నుంచి చమురు ఎగుమతులు నిలిచిపోయాయి. యుద్ధం ప్రారంభం కాకముందు చమురు ఉత్పత్తిని గణనీయంగా పెంచగలిగే సామర్థ్యం ఈ దేశాలకు మాత్రమే ఉంది. ఈ కూటమిలో భాగమైన రష్యా వంటి ఇతర సభ్యదేశాలపై అంతర్జాతీయ ఆంక్షలకు తోడు, ఉక్రెయిన్ యుద్ధంలో దెబ్బతిన్న మౌలిక సదుపాయాల కారణంగా ఉత్పత్తి పెంచలేకపోతున్నాయి. క్షిపణి, డ్రోన్ దాడుల వల్ల గల్ఫ్ ప్రాంతంలో కూడా మౌలిక సదుపాయాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. ఒకవేళ ఇప్పుడే యుద్ధం ఆగి, హర్మూజ్ జలసంధి వెంటనే తెరుచుకున్నా.. చమురు సరఫరా సాధారణ స్థితికి చేరుకోవడానికి, ఉత్పత్తి లక్ష్యాలను అందుకోవడానికి చాలా నెలలు పడుతుందని సంబంధిత అధికారులు చెబుతున్నారు.

### బ్యారెల్ 150 డాలర్లను దాటేస్తుందా?

ఒపెక్+ సమావేశం తర్వాత 8 సభ్యదేశాలు విడిగా చర్చలు జరిపి, మే నెల కోటాను 2,06,000 బ్యారెళ్ల మేర పెంచే అంశంపై తుది నిర్ణయం తీసుకోనున్నాయి. యుద్ధం ప్రారంభమైన మరుసటిరోజు మార్చి 1న జరిగిన సమావేశంలో కూడా, ఏప్రిల్ నెల కోసం ఇంతే మొత్తంలో చమురు ఉత్పత్తి పెంపునకు నిర్ణయించారు. గత నెల రోజుల్లో ప్రపంచవ్యాప్తంగా రోజుకు 12–15 మిలియన్ బ్యారెళ్ల చమురు సరఫరా నిలిచిపోయింది. ఇది ప్రపంచ మొత్తం సరఫరాలో దాదాపు 15 శాతానికి సమానం. ఫలితంగా బ్యారెల్ ముడిచమురు ధర నాలుగేళ్ల గరిష్ఠమైన 120 డాలర్లకు చేరినా, ప్రస్తుతం 110 డాలర్ల వద్ద ఉంది. మే మధ్య నాటికి కూడా హర్మూజ్ మార్గం తెరుచుకోకపోతే, చమురు బ్యారెల్ ధర జీవనకాల గరిష్ఠమైన 150 డాలర్లను మించొచ్చని జేపీ మోర్గాన్ గతవారంలో హెచ్చరించింది. ఉత్పత్తి పెంచాలన్న ఒపెక్+ నిర్ణయం వల్ల సరఫరాపై తక్షణ ప్రభావం ఏమీ ఉండకపోవచ్చనే భావిస్తున్నారు.

### రిఫైనరీలకు రాయితీ ధర చెల్లిస్తున్న ఓఎంసీలు

పెట్రోల్, డీజిల్, విమాన ఇంధనం (ఏటీఎఫ్), కిరోసిన్ కోసం రిఫైనరీలకు రాయితీ ధరను భారత ప్రభుత్వ రంగ చమురు మార్కెటింగ్ కంపెనీలు (ఓఎంసీలు) చెల్లిస్తున్నాయని విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. ఇంధన ధరలపై నియంత్రణ తొలగించిన తర్వాత కూడా, అంతర్జాతీయ ముడిచమురు ధరలకు అనుగుణంగా ఇంధన రిటెయిల్ ధరలను ప్రస్తుతం పెంచకపోవడంతో, ఓఎంసీలకు నష్టాలు పెరుగుతున్నాయి. పశ్చిమాసియా ఉద్రిక్తతల ఫలితంగా చమురు ధర భారీగా పెరిగినా, ఇప్పుడు ఇంధన రిటెయిల్ ధరలు అధికంగా పెంచితే, దేశ ఆర్థిక వ్యవస్థకు నష్టం ఏర్పడుతుందనే భావనతో ఓఎంసీలు ఎదురుచూసే ధోరణిని అనుసరిస్తున్నాయి. అయితే తమకు ఏర్పడుతున్న ఆర్థిక నష్టాలు తగ్గించుకునే నిమిత్తం పెట్రోలియం ఉత్పత్తులకు, వాటి దిగుమతి ధరపై లీటరుకు రూ.60 వరకు తగ్గించి రిఫైనరీలకు ఓఎంసీలు ఇస్తున్నట్లు సమాచారం. ఇందువల్ల ఎంఆర్‌పీఎల్, సీపీసీఎల్, హెచ్ఎంఈఎల్ వంటి స్వతంత్ర రిఫైనరీలు అధికంగా ప్రభావితమవుతాయి. నయారా ఎనర్జీ, రిలయన్స్ ఇండస్ట్రీస్ వంటి ప్రైవేటు రిఫైనరీలకూ ఇబ్బందులు తప్పవు. రిఫైనరీల మార్జిన్లను ప్రస్తుత పరిణామాలు ప్రభావితం చేస్తాయి. అంతర్జాతీయ ముడిచమురు ధరల వల్ల ఏర్పడుతున్న భారాన్ని ఇవి కొంతమేర భరించాల్సి వస్తోంది. పశ్చిమాసియా యుద్ధానికి ముందు అంతర్జాతీయంగా బ్యారెల్ ముడి చమురు సుమారు 70 డాలర్లుగా ఉండగా, ఇప్పుడు 100 –110 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. మనదేశంలో పెట్రోల్, డీజిల్ రిటెయిల్ ధరలను సవరించలేదు. ఫలితంగా పెరిగిన ఆర్థిక భారాన్ని చమురు మార్కెటింగ్ కంపెనీలు భరించాల్సి వస్తోంది. యుద్ధానికి తక్షణ ముగింపు కనిపించకపోవడంతో, పెట్రోల్, డీజిల్ వంటి ఇంధనాలకు రిఫైనరీలు తమకు నిర్ణయించిన ధర (ఆర్‌టీపీ) కంటే తక్కువే ఇవ్వాలని ఓఎంసీలు నిర్ణయించాయని సమాచారం.

## 2026-27లో భారత వృద్ధి 7.1%

### అంచనాలు పెంచిన ఎస్ అండ్ పీ

దిల్లీ: వచ్చే ఆర్థిక సంవత్సరం (2026–27)లో భారత వృద్ధి 7.1 శాతానికి పెరగొచ్చని ఎస్ అండ్ పీ గ్లోబల్ రేటింగ్స్ అంచనా వేసింది. ప్రైవేట్ వినియోగం, పెట్టుబడులు, ఎగుమతులు ఇందుకు దోహదపడతాయని తాజా త్రైమాసిక ఆసియా–పసిఫిక్ ఆర్థిక వివరాల్లో తెలిపింది. కీలక అంచనాలు ఇలా: 2026–27లో వాస్తవ జీడీపీ వృద్ధి 7.1 శాతంగా ఉండొచ్చని ఎస్ అండ్ పీ అంచనా వేసింది. 2025–26లో 7.6 శాతంగా ఉంటుందని పేర్కొంది. 2025–26 వృద్ధి అంచనాలను 0.4 శాతం పెంచి 7.6 శాతానికి, 2026–27 అంచనాలను 0.2 శాతం పెంచి 7.1 శాతానికి సవరించింది. ద్రవ్యోల్బణం తక్కువ స్థాయుల నుంచి 4.3 శాతానికి పెరుగుతుందని భావిస్తోంది. ఆర్‌బీఐ వడ్డీ రేట్లను స్థిరంగా ఉంచొచ్చని, తటస్థ వైఖరిని పాటించొచ్చని ఎస్ అండ్ పీ అంచనా వేస్తోంది. చమురు ధర పెరిగితే వడ్డీ రేట్ల పెంపు: భారత ఆర్థిక వ్యవస్థపై చమురు ధరల ప్రభావం పడే అవకాశం ఉంది. పెరిగిన ముడిచమురు ధరల వల్ల వాణిజ్య లోటు పెరగొచ్చు. కానీ సేవల వాణిజ్యంలో మిగులు కారణంగా కరెంటు ఖాతా లోటు అదుపులో ఉంటుంది. చమురు ధరలు పెరిగితే సబ్సిడీ ఖర్చులను నియంత్రించడానికి మన దేశంలో ఇంధన ధరలను పెంచొచ్చు. బ్యారెల్ బ్రెంట్ చమురు సగటున 92 డాలర్లు, 2026లో 80 డాలర్లుగా ఉండొచ్చని ఎస్ అండ్ పీ భావిస్తోంది.

జనంసాక్షి
www.janamsakshi.org
JANAMSAKSHI DAILY






# ‘డయ్యింగ్ సిటీ’గా మారుతున్న రామగుండం

## గుండెపోటు, క్యాన్సర్‌కు నిలయంగా మారిన కోల్‌సిటీ

- కాలుష్య కోరల్లో గోదావరిఖని ప్రజలు..
- ఎఫ్‌జీడీ వ్యవస్థలు వెంటనే ఏర్పాటు చేయాలి
- “5,400 మెగావాట్లకే భరించలేని కాలుష్యం..
- మరో 4,000 మెగావాట్ల విస్తరణ ఆపాలి”
- పార్టీలకతీతంగా ప్రజా ఉద్యమం..
- కాలుష్య రహిత ‘ఖని’ కోసం కలిసి పోరాడుదాం



ఎన్‌టీపీసీ, సింగరేణి ఓసీపీలు/యూజీ గనులు, ఆర్‌ఎఫ్‌సీఎల్, అల్ట్రాటెక్ సిమెంట్, ఎస్‌టీపీఎస్ జైపూర్ మొత్తం 5,400 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి అవుతోందని, ఇది కేవలం 2,000 చ.కి.మీ పరిధిలో కేంద్రీకృతం కావడం ప్రపంచ రికార్డుగా ఉందని తెలిపారు. ఈ స్థాయి కాలుష్యం సరిపోలేదని, మరో 4,000 మెగావాట్ల విస్తరణ (మొత్తం 9,400 మెగావాట్లు) అంటే ప్రాంతం ‘కాలుష్య నరకం’గా మారుతుందని హెచ్చరించారు.
బొగ్గు ఆధారిత కాలుష్యం (పీఎం2.5, ఎస్‌ఓ2, ఎన్‌ఓఇ+, భార లోహాలు) ఆరోగ్య అత్యవసర పరిస్థితిని సృష్టిస్తోందని, గోదావరి నదిలోకి వ్యర్థ జలాలు (యాష్, అమ్మోనియా, యూరియా రసాయనాలు) నేరుగా కలవడం వాటర్ పోల్యూషన్ యాక్ట్ 1974 దారుణ ఉల్లంఘన అని ఆగ్రహం వ్యక్తం చేశారు.

**రామగుండం, ఏప్రిల్ 6 (జనంసాక్షి):**
ఒకప్పుడు దక్షిణ భారత బొగ్గు రాజధానిగా, విద్యుత్ వెలుగులు పంచిన పారిశ్రామిక కేంద్రంగా దేశానికే గర్వకారణంగా ఉన్న రామగుండం–గోదావరిఖని ప్రాంతం నేడు గుండెపోటు, క్యాన్సర్ వ్యాధుల నిలయంగా మారి ‘మరణించే పట్టణం’ (డయ్యింగ్ సిటీ) ముద్రను మోస్తోంది. కాలుష్యం, నిరుద్యోగం, వలసల చీకట్లో మగ్గుతున్న ఈ ప్రాంత మనుగడే ప్రశ్నార్థకంగా మారింది. కాలుష్యాన్ని నిర్మూలించే ఫ్లూ గ్యాస్ డీసల్ఫరైజేషన్ (ఎఫ్‌జీడీ) వ్యవస్థలను వెంటనే ఏర్పాటు చేయాలని, పర్యావరణ కాలుష్య వ్యతిరేక పోరాటానికి త్వరలో శ్రీకారం చుట్టాలని ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు మద్దెల దినేష్ పిలుపునిచ్చారు. పార్టీలకతీతంగా పోరాడి ఈ పట్టణాన్ని, ప్రజలను కాపాడుకోవాల్సి న అవసరం ఉందని ఆయన అన్నారు. రామగుండం గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతం ఒకప్పుడు దక్షిణ భారత బొగ్గు రాజధానిగా, విద్యుత్ వెలుగులు పంచిన కేంద్రంగా దేశానికే గర్వకారణంగా ఉండేదని, కానీ నేడు కాలుష్యం, నిరుద్యోగం, వలసల చీకట్లో మగ్గుతోందని దినేష్ విచారం వ్యక్తం చేశారు. మన భవిష్యత్తు, మన పిల్లల ఆరోగ్యం, మన భూమి మనుగడ ప్రమాదంలో పడ్డాయని హెచ్చరించారు.
సింగరేణి 70 వేల ఎకరాలకు పైగా భూమిని సేకరించిందని, మైన్ క్లోజర్ అగ్రిమెంట్లు అమలు కావడం లేదని, మైన్ క్లోజర్ నిబంధనలు (ఎంఓఈఎఫ్‌సీ మార్గదర్శకాలు) పాటించకపోవడం చట్టవిరుద్ధమని విమర్శించారు. ఇది భూమిని, నీటిని శాశ్వతంగా నిరుపయోగంగా మార్చి జీవవైవిధ్యాన్ని ధ్వంసం చేస్తోందన్నారు.
2001లో 4.70 లక్షలుగా ఉన్న జనాభా 2011 నాటికి 2.30 లక్షలకు తగ్గడం కేవలం వలస కాదని, ఇది పారిశ్రామిక విధ్వంసం అని ఆయన అన్నారు. డీ–ఇండస్ట్రియలైజేషన్ యొక్క క్లాసిక్ లక్షణంగా రామగుండం డెట్రాయిట్ (అమెరికా) వంటి నగరాల మాదిరిగా ఉద్యోగాలు తగ్గి, కాలుష్యం పెరిగి ఘోస్ట్ టౌన్‌గా మారుతోందని ఆందోళన వ్యక్తం చేశారు.
పరిష్కార దిశగా కాలుష్య విస్తరణను ఆపాలని, ఎన్‌టీపీసీ, టీఎస్‌జెన్‌కో, సింగరేణి ఎస్‌టీపీఎస్ ప్రతిపాదిత అదనపు థర్మల్ యూనిట్లను తక్షణం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. మైన్ క్లోజర్ అగ్రిమెంట్లు అమలు చేయాలని, పరిశ్రమలు ఖచ్చితంగా సీవరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్లు (ఎస్‌టీపీ), కామన్ ఎఫ్లుయెంట్ ట్రీట్‌మెంట్ ప్లాంట్లు (సీఈటీపీ) ఏర్పాటు చేయాలని, కాలుష్య ఉల్లంఘనలకు కఠిన జరిమానాలు విధించాలని సూచించారు.
థర్మల్ విద్యుత్తుపై ఆధారపడకుండా సౌర, పవన విద్యుత్ వంటి పునరుత్పాదక శక్తి ప్రాజెక్టులను రామగుండంలో నెలకొల్పాలని, యువతకు గ్రీన్ టెక్నాలజీలు, ఐటీ సేవల్లో నైపుణ్య శిక్షణ ఇచ్చి స్థానిక ఉపాధిని ప్రోత్సహించాలని దినేష్ పిలుపునిచ్చారు.
ప్రజా ఉద్యమం చేపడితేనే మన ఊరిని మనం కాపాడుకోగలమని, పార్టీలకతీతంగా లాయర్లు, డాక్టర్లు, మేధావులు, విద్యార్థులు, యువత, ఉద్యోగులు, రైతులు, కార్మికులు అందరూ ఒకే వేదికపైకి రావాలని ఆయన పిలుపునిచ్చారు. కాలుష్య రహిత రామగుండం కోసం కలిసి పోరాడాలని మద్దెల దినేష్ హామీ ఇచ్చారు.
ఈ సమావేశంలో ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ నాయకులు, స్థానిక ప్రజలు, పర్యావరణ కార్యకర్తలు పాల్గొన్నారు.

## అనుమతి లేని నారాయణ విద్యాసంస్థలపైన చర్యలు తీసుకోవాలి

**జిల్లా కలెక్టర్‌కి పిడిఎస్‌యూ వినతి**



**నిజామాబాద్ సిటీ ఏప్రిల్ 06 (జనం సాక్షి) :** నిజామాబాద్ జిల్లా డిచ్ పల్లి మండల పరిధిలో కేశాపూర్ రోడ్డులో అనుమతి లేకుండా అడ్మిషన్స్ చేపడుతున్న నారాయణ సీబీఎస్ ఈ స్కూల్, నారాయణ కాలేజ్ యాజమాన్యం పైన క్రిమినల్ కేసులు నమోదు చేయాలని,విద్య హక్కు చట్టం ప్రకారం చర్యలు తీసుకోవాలని పిడిఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ప్రజావాణిలో జిల్లా కలెక్టర్‌కి పిడిఎస్‌యూ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నిజామాబాద్ జిల్లాలో నూతనంగా డిచ్‌పల్లి మండల పరిధిలో కేశపూర్ రోడ్ లో నారాయణ విద్యాసంస్థలు విద్యాశాఖ నుండి అనుమతులు లేకుండా జిల్లా ప్రజలను మోసపూరిత ప్రకటనలతో లక్షల రూపాయలు వసూలు చేస్తూ అడ్మిషన్లు చేసుకుంటు న్నారని, బిల్డింగ్ నిర్మాణ దశలో ఉందని స్టాఫ్ రిక్రూట్మెంట్ జరగలేదని, సంబంధిత విషయాలను జిల్లా విద్యాశాఖ అధికారులు డిఈఓ మరియు ఎంఈఓ దృష్టికి తీసుకుపోయిన పట్టించుకోవడంలేదని అన్నారు.వేరే ప్రాంతంలో ఉత్తీర్ణతను ర్యాంకులను జిల్లాలో ప్రచారం చేసుకుంటూ విద్యార్థులను పక్కదోవ పట్టిస్తున్నారని, ఆంధ్రప్రదేశ్లో మంత్రిగా ఉన్న నారాయణ అండతో అనుమతులు లేకుండా తెలంగాణ లో నూతన క్యాంపస్‌లు నెలకొల్పుతున్నారని, నారాయణ విద్యాసంస్థలలో విద్యలో నాణ్యత ప్రమాణాలు లేకుండా ధనార్జన ధ్యేయంగా నడుపుతారని కావున నారాయణ విద్యా సంస్థలకు అనుమతులు ఇవ్వొద్దని, విద్యాశాఖ నుండి అనుమతి లేకుండా అక్రమ పద్ధతిలో అడ్మిషన్స్ చేస్తున్న నారాయణ విద్యా సంస్థలు యాజమాన్యాల పైన క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యూ నగర అధ్యక్షులు సిర్రం పవన్ కుమార్, జిల్లా నాయకులు మనోజ్,నగర నాయకులు ప్రసాద్,దత్తు, రమేష్, వంశి తదితరులు పాల్గొన్నారు.

## మెరుగైన ట్రాఫిక్ వ్యవస్థ ఏర్పాటే తమ ప్రధాన లక్ష్యం : సిఎంసి కమిషనర్



**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 06 (జనంసాక్షి) :** సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ప్రజలకు సమగ్రమైన రవాణా వ్యవస్థను అందించడమే ప్రధాన లక్ష్యంగా ఒక నిర్మాణాత్మక వ్యూహంతో ముందుకు సాగుతున్నామని సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సృజన పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం రాష్ట్ర ప్రజాపద్దుల కమిటీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీతో కలిసి శ్రీదేవి థియేటర్ నుండి అమీన్పూర్ రోడ్డు వైడ్నింగ్ కార్యక్రమాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సైబరాబాద్‌లో మెరుగైన ట్రాఫిక్ రవాణా వ్యవస్థ నిర్వహణ కోసం నిర్దిష్టమైన ప్రణాళిక, నిబద్ధతతో కూడిన కార్యాచరణ ను రూపొందించి అమలు చేయడానికి కృషి చేస్తున్నామన్నారు. కార్పొరేషన్ పరిధిలో ట్రాఫిక్ వ్యవస్థ కదలికలు నగర పరిపాలన విధానంపై ప్రభావం చూపుతున్నందున తదనుగుణ కీలక అంశాలపై ప్రత్యేక దృష్టిని సారిస్తూ అవసరమైన చోట రోడ్డు వైడ్నింగులు, ఫుట్పాత్ ఆక్రమణల తొలగింపు, రోడ్లకు ఇరువైపున ఏర్పాటు చేసుకున్న ఆక్రమణలను తొలగించడంద్వారా మెరుగైన రవాణా వ్యవస్థ, మౌలిక సదుపాయాల కల్పనకై కార్పొరేషన్ పట్టణ ప్రణాళిక విభాగం అధికారులతో నిరంతర సమీక్షల కొనసాగింపు జరుగుతుందన్నారు. వీలైనంత త్వరగా శ్రీదేవి థియేటర్ రోడ్డు నుండి అమీన్పూర్ రోడ్డు వరకు రోడ్డు వైడ్నింగ్ కార్యక్రమాన్ని వేగవంతం చేసి నాణ్యతతో కూడిన విస్తరణను చేపట్టి ప్రజలకు మెరుగైన సదుపాయాల కల్పనకు కృషి చేయాలని ఈ సందర్భంగా శేరిలింగంపల్లి జోనల్ అధికారులకు సీఎంసి కమిషనర్ సూచించారు. ఈ కార్యక్రమంలో మియాపూర్ ఉప కమిషనర్ శశిరేఖ, జోనల్ పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు, ఇంజనీరింగ్ విభాగం అధికారులు, మెయింటెనెన్స్ విభాగం అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# కార్మిక గర్జన జయప్రదం చేయండి

**బస్సుభవన్ బచావో వాయిదా : టిజిఎస్‌ఆర్‌టిసి జేఏసీ**

**ముషీరాబాద్, ఏప్రిల్ 6 (జనం సాక్షి):**
తెలంగాణ ఆర్టీసీలో కార్మికుల సమస్యలు పరిష్కారాని కై అధికారులకి, ప్రభుత్వానికి వినతి పత్రాలు ఇచ్చిన స్పందించడం లేదని ఆర్టీసీ జాయింట్ ఆక్షన్ కమిటీ అభిప్రాయబడింది. ఈ మేరకు సోమవారం బాగ్లింగంపల్లి లోని ఎంప్లాయీస్ యూనియన్ కేంద్ర కార్యాలయంలో అత్యవసర సమావేశం జరిగింది. ఈ సమావేశాన్ని ఉద్దేశించి జేఏసీ చైర్మన్ ఈదురు వెంకన్న, వైస్ చైర్మన్ థామస్ రెడ్డి, కన్వీనర్ మౌలానా, కో కన్వీనర్లు కత్తుల యాదయ్య, సుద్దాల సురేష్, యాదగిరి లు మాట్లాడారు. సమ్మె నోటీసు ఇచ్చిన కారణంగా లేని సమస్యలను కార్మికుల ముందుకు తీసుకొచ్చి కార్మికుల మనస్తైర్యాన్ని దెబ్బతీసే విధంగా ప్రభుత్వం యాజమాన్యాలు మైండ్ గేమ్ ఆడుతున్నాయని వారి మైండ్ గేమ్ ను కార్మిక వర్గం తిప్పుకొట్టి గేమ్ చేంజర్ అవుతుందని దృఢంగా పలికారు. ఇప్పటికైనా లేబర్ కమిషన్ కన్సిలేషన్ ప్రక్రియ ప్రారంభించి జాయింట్ అక్షన్ కమిటీతో సమావేశం నిర్వహించాలని లేక ద్వారా జాయింట్ లేబర్ కమిషనర్ సునీత గోపాల్ దాస్ ను కోరారు. లేనిపక్షంలో జాయింట్ యాక్షన్ కమిటీ సమ్మెలోకి వెళ్ళటం ఖాయమని ఏప్రిల్ 10న కార్మిక శాఖ వద్ద కార్మికుల ఆవేదనను “కార్మిక గర్జన” రూపంలో వినిపిస్తామని చెప్పారు. లేబర్ కమిషనర్ ఆఫీస్ ను ముట్టడించి కార్మికులు గాండ్రించటం తథ్యమని వారు హెచ్చరించారు.



**బస్సు భవన్ బచావో వాయిదా**
కొన్ని రోజుల క్రితం ప్రభుత్వం ఏకపక్ష నిర్ణయంతో ఆర్టీసీ ఉమ్మడి ఆస్తి అయిన భస్ భవన్‌లోని ఏ బ్లాక్ ను జీఎస్టీ ఇన్కమ్ టాక్స్ శాఖలో కేటాయించిన విషయంలో కార్మిక సంఘాలు తీవ్రంగా వ్యతిరేకించడంతో పాటు జేఏసీ ప్రసవం బచావో కార్యక్రమం పిలుపుమేరకు, ఏ బ్లాక్ ను మొత్తం ఏపీ సిబ్బందికి స్వాధీన పరుచుకున్నారని, కార్మికుల ఉద్యమ సేదతో ఏపీ ప్రభుత్వం కావడం వల్లే తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం పక్కకు పెట్టినట్లు సమాచారం అందడం వల్ల, ఏం లాభం తిరిగి ఆర్టీసీ సంస్థ స్వాధీనం చేసుకోవడం కార్మిక విజయంగా భావిస్తూ నేడు తలపెట్టిన బస్‌భవన్ బచావో కార్యక్రమం వాయిదా వేస్తున్నట్లు వేసి నిర్ణయం తీసుకున్నట్లు నాయకులు తెలిపారు.

## కాచిగూడ రైల్వే సెల్‌ఫోన్ చోరీపై కేసు నమోదు

**కాచిగూడ :** రైల్వే సెల్‌ఫోన్ చోరీపై కాచిగూడ రైల్వే పోలీసులు కేసు నమోదు చేశారు. రైల్వే ఇన్‌స్పెక్టర్ తెలిపిన వివరాల ప్రకారం, మహారాష్ట్రకు చెందిన జగన్నాథ్ వేమాస్ కాచి గూడ నుంచి యశ్వంత్‌పూర్ వెళ్లేందుకు రైల్వే స్టేషన్ లోని ఎండ్‌భారత్ రైలు ఎక్కుతున్న సమయంలో సెల్‌ఫోన్ చోరీ జరిగింది.ఈ ఘటనపై బాధితుడు రైల్వే పోలీసులకు ఫిర్యాదు చేయగా, పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. నిందితులను చర్యలు చేపట్టారు.

# ప్రజల సంక్షేమమే మా ప్రభుత్వ ధ్యేయం

- వెల్జాల్ వేదాద్రి ఆలయ అభివృద్ధికి రూ,3 కోట్లు నిధులు మంజూరు
- సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ
- ఇందిరమ్మ ఇళ్లును ప్రారంభించిన ఎమ్మెల్యే కసిరెడ్డి



**తలకొండపల్లి ఏప్రిల్ 6 (జనంసాక్షి) :**
ప్రజా పాలనలో అభివృద్ధి,సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తూ,మెరుగైన సేవలను అందించేందుకు అహర్నిశలు శ్రమిస్తున్నామని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు.మండల పరిధిలోని వెల్జాల్ గ్రామంలో నిర్మించిన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశానికి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, ఏఎంసి చైర్మన్ యాట గీత నరసింహా,స్థానిక సర్పంచ్ వానరాశి రాములమ్మ హాజరయ్యారు. అనంతరం వారు రిబ్బన్ కట్ చేసి గృహప్రవేశాన్ని ప్రారంభించారు. ఇంటి యజమాని మంద సుమిత్ర రాములు,కు ఎమ్మెల్యే నూతన వస్త్రాలను అందించారు.ఈ సందర్భంగా నూతన ఇంటి దంపతులు ఎమ్మెల్యేను శాలువాతో ఘనంగా సత్కరించారు.తదనంతరం వెల్జాల్ గుట్టపై స్వయంభుగా వెలసిన వేదాద్రి లక్ష్మి నరసింహా స్వామిని ఎమ్మెల్యే కసిరెడ్డి దర్శించుకుని స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు.రాష్ట్ర టూరిజం,పర్యటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు సహకారంతో ఆలయ అభివృద్ధికి టూరిజం శాఖ నుండి మంజూరైన రూ,3 కోట్ల ప్రొసీడింగ్ ప్రతులను ఆలయ ధర్మకర్త శ్రీనివాస మూర్తి,కి నాయకుల సమక్షంలో అందించారు.అలాగే వెల్జాల్, మాదాయ పల్లి,చౌదర్ పల్లి గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు.మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి ఆరిఫ్ జన్మదిన వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొని ఆయనతో కేకును కట్ చేయించి శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి మాట్లాడుతూ..ప్రజా పాలనలో ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పథకాలను అందిస్తూ సుపరిపాలన అందిస్తున్నామన్నారు. నిరుపేదల సొంతింటి కల కాంగ్రెస్ ప్రభుత్వంలోనే సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వానరాశి రాములమ్మ,ఆమనగల్ మార్కెట్ కమిటీ చైర్మన్ యాట గీత నరసింహా,కల్వకుర్తి మార్కెట్ చైర్మన్ విజీల సంజీవ్ యాదవ్,తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డోకూరు ప్రభాకర్ రెడ్డి,మాజీ ఎంపీపీ రఘురాములు,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు చర్ల వెంకట్ రెడ్డి,అజీమ్,డిసిసి కార్యదర్శి రవీందర్ యాదవ్,మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు లట్టుపల్లి రమాదేవి,నాయకులు వానరాశి వెంకటేష్, అంజయ్య గౌడ్,ఎం.అంబాజీ,పి,రమేష్ యాదవ్,బి.నర్సింలు,అజీజ్,రేణు రెడ్డి, డేవిడ్, ఆవాంచ నరసింహారెడ్డి, ప్రదీప్ రెడ్డి,మీసేవ మల్లేష్,విజయ్ కుమార్, మెరిగె గోపాల్, శ్రీనివాస్ గౌడ్,జోగు రమేష్, ఆంజనేయులు, భాస్కర్, రాజేందర్ రెడ్డి, వి.రాజు, జూలపల్లి శ్రీను, సుభహాన్, నాగేష్, లింగం యాదవ్,పి.విష్ణు తదితరులు పాల్గొన్నారు.




# ఎల్పీజీ బ్లాక్ దందాను అరికట్టాలి

- తెలంగాణలో ఆటో ఎల్పీజీ సరఫరా కొరత నివారించాలి
- ఫైనాసర్స్ ఆటో కిస్తీలకు వేధించకుండా చర్యలు తీసుకోవాలి
- అఖిలభారత ప్రధాన కార్యదర్శి రవిశంకర్ అల్లూరి

**ముషీరాబాద్, ఏప్రిల్ 06 (జనం సాక్షి):** ఎల్పీజీ బ్లాక్ దందా ను అరికట్టి, తెలంగాణలో ఆటో ఎల్పీజీ సరఫరా కొరత నివారించాలని, అఖిలభారత ప్రధాన కార్యదర్శి రవిశంకర్ అల్లూరి డిమాండ్ చేశారు. ఈ మేరకు హైదరాబాద్, ఆర్టీసీ క్రాస్ రోడ్ లో సోమవారం రేడియం స్టిక్కర్ల పేరుతో సుమారు 6000 వేల కోట్ల ఆర్థిక దోపిడిని వెంటనే అరికట్టాలని, ఆటో ట్యాక్సీ లలో ఎల్పిజి గ్యాస్ బ్లాక్ మార్కెట్ బంద్ చేయాలని డిమాండ్ చేస్తూ బిఎం ఎస్ ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లు ఆర్టిసి క్రాస్ రోడ్ వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బిపిటి యం,యం అఖిల భారత ప్రధాన కార్యదర్శి రవిశంకర్ అల్లూరి, తెలంగాణ స్టేట్ ఆటో టాక్సి డ్రైవర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్ నందకిషోర్, ఉపాధ్యక్షులు హబీబ్ పలువురు నాయకులు మాట్లాడుతూ గ్రేటర్ హైదరాబాద్ లో ఆటోలకు ఎల్పీజీ సరఫరా కొరత లేకుండా చూడాలన్నారు. ఎల్పిజి గ్యాస్ యొక్క ఔట్ లైట్స్ పెంచాలన్నారు. ఎల్పిజి గ్యాస్ కు ఎలాంటి అంతరాయం లేకుండా సరఫరా అయ్యేంతవరకు ఆటో ఫైనాన్సర్ ఆటో డ్రైవర్లనువేధించకుండా చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా రవాణా శాఖ కార్యాలయాల్లో పెంచిన రేడియం స్టిక్కర్ ధరలను వెంటనే పాతదారులకు వేసే విధంగా కార్పొరేట్ కంపెనీలకు సూచించాలన్నారు. రేడియం స్టిక్కర్ల పేరుతో ఆర్టిఏ కార్యాలయాల్లో డ్రైవర్ల వద్ద ఆర్థిక దోపిడి పై చర్యలు తీసుకొని రేడియం స్టిక్కర్ల పేరుతో సుమారు 6000 కోట్ల రూపాయల ఆర్థిక దోపిడిని వెంటనే ఆపివేయాలన్నారు. లేనిపక్షంలో బిఎంఎస్ అనుబంధ ఆటో టాక్సి డ్రైవర్స్ యూనియన్ రాష్ట్రవ్యాప్తంగా భారీ ఆందోళనచేపడతామని హెచ్చరించారు.ఈ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి పెంటయ్య గౌడ్, గ్రేటర్ ఆటో యూనియన్ అధ్యక్షుడు శ్రీనివాస్ ముదిరాజ్, మహాసంగ్రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే శ్రీధర్ రెడ్డి, గూడ్స్ వెహికల్ యూనియన్ అధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్ ప్రధాన కార్యదర్శి జహంగీర్, ఆర్ మహేష్ రాములు పరుశురాం బాబు రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది పాఠశాల స్థాయి

**కష్టంతో కాకుండా ఇష్టంతో చదవాలి**
**మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమతావెంకట్ రెడ్డి**

**చేవెళ్ల, ఏప్రిల్ 06 (జనంసాక్షి) :** విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది పాఠశాల స్థాయి అని, విద్యార్థులు జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలంటే కష్టంతో కాకుండా ఇష్టంతో చదవాలని చేవెళ్ల మున్సిపల్ చైర్ పర్సన్ దేవర సమతావెంకట్ రెడ్డి అన్నారు. మున్సిపల్ పరిధిలోని పామేన వార్డు శివారులోని సంస్కృతి ఇంటర్నేషనల్ స్కూల్‌లో కలకృతి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమతావెంకట్ రెడ్డి, కౌన్సిలర్లు బండారి శైలజాఆగిరెడ్డి, మంగలి కల్యాణి యాదగిరి, అత్తెల్లి మనీషాఅనంత్ రెడ్డి హాజరై విద్యార్థులకు పలు సలహాలు సూచనలు అందించారు. విద్యార్థులకు పట్టభద్రుల పత్రాలు అందించి సత్కరించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ.. విద్యార్థులు జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలంటే లక్ష్యం నిర్దేశించుకుని బాగా కష్టపడి చదవాలని సూచించారు. విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది పాఠశాల స్థాయి అని,కష్టంతో కాకుండా ఇష్టంతో చదివి సమాజంలో మంచి గుర్తింపు తెచ్చుకోవలన్నారు. విద్యార్థులు క్రమశిక్షణ అలవర్చుకొని ఉపాధ్యాయులు బోధించిన శ్రద్ధగా విని పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. సంస్కృతి స్కూల్ యాజమాన్య విద్యార్థులకు ఇలాంటి మంచి కార్యక్రమాలు నిర్వహించి ప్రోత్సహించడం అభినందనీయమన్నారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు అత్తెల్లి శశిపాల్ రెడ్డి, మహేందర్ రెడ్డి, నిరంజన్, ప్రిన్సిపాల్ రెహానా, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఖైదీలను మంచి పౌరులుగా మార్చే సంస్కరణలు బాగున్నాయి

- చెర్లపల్లి కేంద్ర కారాగారంలో డీ-అడిక్షన్ సెంటర్ ప్రారంభం : గవర్నర్ శివప్రతాప్ శుక్లా
- మత్తు పదార్థాల బానిసత్వం నుంచి ఖైదీలను విముక్తి చేసేందుకు ప్రత్యేక చర్యలు
- జైళ్లలో సంస్కరణలకు పూర్తి మద్దతు : గవర్నర్



**కాప్రా, ఏప్రిల్ 6 (జనంసాక్షి):**
ఖైదీలను సత్ప్రవర్తన గల మంచి పౌరులుగా మార్చేందుకు వారికి ఉపాధి, శిక్షణ కల్పించేందుకు తెలంగాణ జైళ్ల శాఖ చేస్తున్న సంస్కరణలు చాలా బాగున్నాయని రాష్ట్ర గవర్నర్ శివప్రతాప్ శుక్లా అన్నారు. చెర్లపల్లి కేంద్ర కారాగారంలో ఏర్పాటు చేసిన డీ–అడిక్షన్ సెంటర్‌ను గవర్నర్ సోమవారం జైళ్ల శాఖ డీజీ సౌమ్యా మిశ్ర (ఐపిఎస్), మహిళ ఢ శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి అనితా రాంచంద్రన్ (ఐఏఎస్)లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడిన గవర్నర్.. మత్తు పదార్థాల వినియోగం తీవ్రమైన నేరమని, వాటిని అరికట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని తెలిపారు. మత్తు పదార్థాలకు బానిసైన ఖైదీలను మార్చేందుకు జైళ్లలో ప్రత్యేకంగా డీ–అడిక్షన్ సెంటర్‌లు ఏర్పాటు చేసిన జైళ్ల శాఖ, మహిళ, శిశు సంక్షేమ శాఖ అధికారులను ప్రత్యేకంగా అభినందించారు. తాను రాజకీయంగా ఉన్న సమయంలో అనేక మార్లు జైళ్లకు వెళ్లానని, జైళ్ల శాఖ మంత్రిగా పని చేసిన తనకు ఖైదీలు, జైలు సిబ్బంది సమస్యలు బాగా తెలుసని పేర్కొన్నారు. జైళ్లలో సంస్కరణల అమలుకు తన సంపూర్ణ మద్దతు ఉంటుందని గవర్నర్ స్పష్టం చేశారు. అనంతరం చెర్లపల్లి ఓపెన్ జైల్లో ఇటీవల ప్రారంభమైన టనాటీగల్ పార్క్, 77 నేచర్ క్యాంప్, అడ్వెంచర్ పార్కుల గురించి జైళ్ల శాఖ డీజీ సౌమ్యా మిశ్ర వివరించారు. రాష్ట్రంలోని అన్ని సెంట్రల్ జైళ్లలో డీ–అడిక్షన్ సెంటర్లు ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జైళ్ల శాఖ డీజీ సౌమ్యా మిశ్ర, వృద్ధుల ఢ వికలాంగుల సంక్షేమ శాఖ డైరెక్టర్ బి. శైలజ, ఐజీ మురళీబాబు, డీఐజీ డాక్టర్ శ్రీనివాస్, చెర్లపల్లి సెంట్రల్ జైలు, ఓపెన్ జైలు, చంచల్‌గూడ సూపరింటెండెంట్లు ప్రమోద్, భరత్, శివకుమార్ గౌడ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. గవర్నర్ సందర్శన సందర్భంగా జైలు అధికారులు ఖైదీల సంక్షేమం, సంస్కరణలు, ఉపాధి శిక్షణలు, డీ–అడిక్షన్ కార్యక్రమాలు వివరించారు. ఖైదీలను మంచి పౌరులుగా తీర్చిదిద్దే లక్ష్యంతో జైళ్ల శాఖ చేపట్టిన కార్యక్రమాలు ప్రశంసనీయమని గవర్నర్ అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమం ఖైదీల పునరావాసం, మత్తు పదార్థాల నుంచి విముక్తి, సమాజంలోకి సక్రమంగా ఇంటిగ్రేషన్‌కు దోహదపడుతుందని అధికారులు వెల్లడించారు.

జనంసాక్షి
www.janamsakshi.org
మంగళవారం
7 ఏప్రిల్ 2026

# ప్రజావాణికి ఫిర్యాదుల వెల్లువ

**పరిష్కారానికి ఆదేశించిన కలెక్టర్ త్రిపాఠి**

**నిజామాబాద్ సిటీ ఏప్రిల్ 06 (జనం సాక్షి) :** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 95 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్లు కిరణ్ కుమార్, దిలీప్ కుమార్, సబ్ కలెక్టర్లు వికాస్ మహతో, అభిగ్యాన్ మాల్వియ, డీఆర్డీఓ సాయాగౌడ్, ఆర్డీఓ రాజేంద్రకుమార్, ఆర్మూర్ ఏ.సీ.పీ వెంకటేశ్వర్ లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

**మండల స్థాయి సభలను విజయవంతం చేయాలి : కలెక్టర్**

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఈ నెల 16వ తేదీన జరిగే మండల స్థాయి సభలు విజయవంతం అయ్యేలా కృషి చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ నెల 2న నిర్వహించిన గ్రామ సభలు పూర్తి స్థాయిలో విజయవంతం అయ్యాయని, అదే స్ఫూర్తితో మండల స్థాయి సభలను కూడా సమర్థవంతంగా జరిగేలా చూడాలన్నారు. మండల సభ నిర్వహణ సమయానికి ముందే ఇందిరమ్మ ఇళ్ళ పెండింగ్ బిల్లులు, రేషన్ కార్డులు,పెన్షన్లు వంటి వాటికి సంబంధించి గ్రామ సభలలో అందిన దరఖాస్తులను తప్పనిసరిగా పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.



జనాభా గణనకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ, అన్ని మున్సిపల్ పట్టణాలు, మండలాలలో ఈ ప్రక్రియ క్షేత్రస్థాయిలో కొనసాగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రోజువారీగా ఈ ప్రక్రియ అమలును పర్యవేక్షించాలని సబ్ కలెక్టర్లను, ఆర్డీఓను ఆదేశించారు. ఎన్యుమరేషన్ ప్రక్రియకు విద్యాశాఖ పూర్తి సహకారం అందించేలా చూడాలని, ఈ విషయంలో ఎవరైనా నిరాకరిస్తే అలాంటి వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని కలెక్టర్ స్పష్టం చేశారు. మండల ప్రత్యేక అధికారులు సంక్షేమ వసతి గృహాలు,గురుకులాలను విరివిగా సందర్శిస్తూ, విద్యార్థులు వసతి, సదుపాయాలను పరిశీలించాలని సూచించారు. వేసవిలో తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, అవసరమైన చోట మరమ్మతులు చేపట్టేందుకు వీలుగా నిధులు మంజూరు చేస్తామని అన్నారు. ఈ సమావేశంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మద్యం సిండికేట్‌పై విజిలెన్స్

- వైన్స్ షాపులు తనిఖీ చేయని ఎక్సైజ్ శాఖ అధికారులు.
- వైన్స్ షాపుల తనిఖీలు చేయని ఎక్సైజ్ అధికారులపై పలు అనుమానాలు..?

**ఖమ్మం రూరల్ (జనంసాక్షి) :** సిండికేట్‌గా మద్యం దందా అనే కథనం "జనం సాక్షి" పత్రికలో ప్రచురితమైనా విషయం పాఠకులకు విధితమే..కానీ ఈ కథనం తో వైన్స్ షాపుల యజమానులు ముందస్తు జాగ్రత్తతో గ్రామలోకి మద్యం సరఫరా చేసే ఆటోలను నిలిపి వేసినట్లు విశ్వసనీయ సమాచారం అందింది. అదేవిధంగా సిండికేట్‌గా మద్యం దందా అనే విషయంపై విజిలెన్స్ అధికారులు ఆరా తీశారు. ఇదే విషయంపై వివరణ కోరెందుకు రూరల్ ఎక్సైజ్ శాఖ సీఐ బి. చంద్ర మోహన్ ని 'జనం సాక్షి' దినపత్రిక విలేకరి పలుమార్లు చరవాణి లో సంప్రదించిన స్పందించకపోవడం పలు అనుమానాలకు తావునిస్తుంది అనడంలో ఎలాంటి సందేహం లేదని చెప్పాలి. నిన్న జరిగిన పరిణామాలను దృష్టిలో పెట్టుకొని నేడు అయినా ఎక్సైజ్ శాఖ అధికారులు మూకుమ్మడి దాడులు నిర్వహిస్తారో లేదో అని చూడాలని ప్రజలు వేచించుస్తున్నారు.

## అర్హులైన పేద వారందరికీ సంక్షేమ, అభివృద్ధి ఫలాలు

**కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్**



**గన్నేరువరం, ఏప్రిల్ 6 (జనంసాక్షి):** గన్నేరువరం మండలం గుండ్లపల్లి స్టేజ్ వద్ద సోమవారం భారతీయ జనతా పార్టీ 47వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని బీజేపీ పార్టీ జెండాను కేంద్ర మంత్రి బండి సంజయ్ ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ ఎంచుకున్న సిద్ధాంతం, భావాజాలం తోనే ఈ స్థాయికి వచ్చిందన్నారు. ప్రపంచంలోనే అత్యధిక కార్యకర్తలు కలిగిన పార్టీగా అవతరించిందని, క్యాడర్ బేస్డ్ పార్టీ బిజెపి అన్నారు. ఇద్దరు ఎంపీలతో ప్రారంభమైన భారతీయ జనతా పార్టీ నేడు దేశాన్ని ఏలుతుందని , వరుసగా మూడు సార్లు కేంద్రంలో అధికారంలో వచ్చిందని, దేశంలోనే తిరుగు లేని శక్తిగా అవతరించిందన్నారు. బీజేపీ పార్టీ అంత్యోదయ సిద్ధాంతం ఎంతో గొప్పదన్నారు. పార్టీ సిద్ధాంతకర్త పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ఆకాంక్షించినట్టు అర్హులైన పేద వారందరికీ సంక్షేమ, అభివృద్ధి ఫలాలు అందించాలనే సంకల్పంతో మోడీ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. అలాగే నేషన్ ఫస్ట్,పార్టీ నెక్స్, సెల్ఫ్ లాస్ట్ నినాదం బిజెపి విధానమన్నారు. దేశ ప్రజలంత బిజెపి పై ఎనలేని విశ్వాసంతో ఉన్నారని, అందుకే వరుసగా మూడుసార్లు కేంద్రంలో మోడీ ప్రభుత్వం అధికారం లోకి వచ్చిందన్నారు...కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి మరింతగా తీసుకువెళ్లడానికి కృషి చేయాలన్నారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యలపై నిరంతరం పోరాటం చేయాలని వారు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకటరెడ్డి, బిజెపి మండల అధ్యక్షుడు తిప్పర్తి నికేష్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి, కరివేద మైపాల్ రెడ్డి,డాక్టర్ పుల్లెల పవన్ కుమార్, విలాసాగరం రామచంద్రం, మానకొండూరు అసెంబ్లీ కన్వీనర్ ముత్యాల జగన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**గన్నేరువరంలో బీజేపీ జెండా ఆవిష్కరణ..**

గన్నేరువరం మండల కేంద్రంలో బిజెపి 46వ ఆవిర్భావ దినోత్సవ పురస్కరించుకొని పార్టీ జెండాను బిజెపి మండల అధ్యక్షుడు తిప్పర్తి నికేష్, వార్డు సభ్యులు బీజేపీ నాయకులు మచ్చ సాయికృష్ణ ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో యాదవ్ సంఘం మండల అధ్యక్షుడు బీజేపీ నాయకులు సందవేణి ప్రశాంత్ యాదవ్, సీనియర్ నాయకులు మునిగంటి లింగయ్య, మచ్చ బాలరాజు, కుర్ర హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## పేదవారి సొంతింటి కలను నెరవేర్చిన నాయకుడు కేసీఆర్

**బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్**



**నిజాంపేట్ ఏప్రిల్ 6( జనం సాక్షి) :** జిహెచ్ఎంసి దుండిగల్ సర్కిల్ పరిధి బహదూర్ పల్లిలోని డబుల్ డబుల్ బెడ్రూం ఇళ్ల సముదాయం ను ఆదివారం సాయంత్రం బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ పర్యటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదవారి సొంతింటి కలను నెరవేర్చేందుకు విలువైన ప్రభుత్వ భూములను కేటాయింప చేసి విశాలవంతమైన రెండు పడక గదులను నిర్మింప చేసి పేదవాడి ఆత్మగౌరవాన్ని చాటేలా వారి సొంతింటి కలను నెరవేర్చిన మహోన్నత నాయకులు కేసీఆర్ అని తెలిపారు.. డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయాలలోని మౌలిక వసతుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, ఇప్పటికే విద్యుత్ మీటర్ల, ఆస్తి పన్ను, మంజీరా నీటి సరఫరా వంటి ఇబ్బందులను ఎప్పటికప్పుడు అధికారులకు ఆదేశాలిస్తూ పరిష్కరిస్తున్నామని రానున్న రోజుల్లో ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయంలోని లబ్ధిదారులంతా ఒక తాటిపై ఉన్నట్లయితే అభివృద్ధి సాధ్యమన్నారు.

ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పద్మా రావు, మాజీ కౌన్సిలర్లు సగ్గిడి శ్రీనివాస్, సత్యనారాయణ, మాజీ సర్పంచ్ సగ్గిడి క్రిష్ణ, కొమురయ్య యాదవ్, నాయకులు శ్యామ్, ద్వారక్, నర్సింగ్ రావు, జనార్ధన్, శ్రీకాంత్, శ్రవణ్, సద్దాం, 2బిహేచ్కె సొసైటీ సభ్యులు ప్రసాద్, దేవ కుమార్, ముస్తఫా, జహంగీర్ భాయ్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## నేషనల్ ఆర్చరీలో మెరిసిన షన్విత



వీణవంక ఏప్రిల్ 6 (జనం సాక్షి) వీణవంక తెలంగాణ తేజం అర్చరి నేషనల్ కాంపిటీషన్ లో గత నెల నుండి నంబూరులో జరుగుతున్న నేషనల్ ఆర్చరీ పోటీల్లో పాల్గొని వీణవంక మండలంలోని వల్భాపూర్ గ్రామానికి చెందిన షన్వీత బ్రాంజ్ మెడల్ సాధించి చిన్న వయసులో సత్తాచాటింది.షన్విత గత నెల మార్చ్16 నుండి నంబూరు వివిఐటీ కాలేజ్ నందు జరుగుతున్న వోల్గా నేషనల్ ఆర్చరీ చాంపియన్ షిప్ పోటీల్లో పాల్గొని ఏప్రిల్ 4వ తేదీన తెలంగాణ నుండి బ్రాంజ్ మెడల్ సాధించింది.చిన్న వయసు నుండి ఆర్చరీలో అద్భుతమైన ప్రతిభ కనబరుస్తున్న షన్విత జాతీయ స్థాయిలో పలు పోటీల్లో ప్రతిభ కనబరుస్తూ వస్తుంది వల్లభాపూర్ గ్రామానికి చెందిన శ్రీనివాస్ దంపతుల కూతురు షన్విత మెడల్ సాధించడం పట్ల వీణవంక మండల ప్రజలు గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## రాకపోకలకు ఆటంకం కలిగేలా వ్యవహరించరాదు

**నగర మేయర్ మహంకాళి స్వామి**



**గోదావరిఖని, జనంసాక్షి :** రాకపోకలకు ఆటంకం కలిగేలా రోడ్ల మీద ఇసుక కుప్పలు, కంకర కుప్పలు పోస్తే వాటిని తరలించిన ఛార్జీలు వసూలు చేయడంతో పాటు జరిమానా విధిస్తామని రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి అన్నారు. వార్డు సందర్శన కార్యక్రమంలో భాగంగా డిప్యూటీ మేయర్ పాతపెల్లి ఎల్లయ్య, స్థానిక కార్పొరేటర్ చిదురాల నాగరాజుతో కలసి సోమవారం 52 వ డివిజన్ కాకతీయ నగర్ లో పర్యటించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటి నిర్మాణం కొరకు తెప్పించిన కంకర , ఇసుక కుప్పలు రోజుల తరబడి రోడ్లపై చెల్లా చెదురుగా ఉండడంతో వాహనాలకు దారి లేకుండాఇరుకుగా మారడంతో పాటు ప్రమాదాలకు గురువుతున్నట్లుగా తమ దృష్టికివచ్చిందని అన్నారు. తన పర్యటనలో భాగంగా ఒకరి ఇంటి ముందు రోడ్డు మీద ఇసుక కుప్పఉండడం గమనించి వెంటనే తొలగించుకోవాల్సిందిగా సదరు ఇంటి యజమానికి హెచ్చరికలు జారీ చేశారు. అలాగే దుకాణ యజమానులు కూడా తమ సామాగ్రి రోడ్డుపై కాకుండా తమ ఆవరణ లోపల ఉంచుకోవాలని సూచించారు. జిసిబి, బ్లేడ్ ట్రాక్టర్, బాబ్ కార్ట్, 15 మంది డ్రెయిన్ క్లీనర్ల సేవలను ఉపయోగించుకొని కాకతీయ నగర్ లో ఉన్న పెద్ద మురుగు నీటి కాలువ లో సుమారు కిలో మీటర్ పూడిక తొలగించడంతో పాటు, కాలువ ప్రక్కన పెరిగిన పిచ్చి చెట్లు, చెట్ల కొమ్మలు తొలగించి పరిశుభ్రం చేశారు. మేయర్ మహంకాళి స్వామి అధికారులకు, సిబ్బందికి సూచనలు ఇస్తూ పూడిక తొలగింపు పని పూర్తి చేయించారు. దుర్వాసన, పాముల బెడద తో గత కొన్ని ఏళ్లుగా ఇబ్బంది పడుతున్న తాము కాలువ పూడిక తీత, పొదల తొలగింపు తో సమస్య తీరిపోయిందని పరిసరవాసులు హర్షం వ్యక్తం చేశారు. కాలువలో పూడిక చేరకుండా ఉండడానికి చెత్త వేయకుండా సహకరించాలని కాలనీ వాసులను మేయర్ స్వయంగా అభ్యర్థించారు. శిధిలమైన కాలువ పునర్నిర్మించాలని ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.రోడ్డుకు అడ్డంగా ఉన్న విద్యుత్ స్తంభాలను ప్రక్కకు తరలించాలని ఆదేశించారు. రామగుండం నగరాన్ని అందంగా తీర్చిదిద్దాలనే ఎంఎల్ఎ, నగర పాలక సంస్థ పాలక వర్గం చేస్తున్న ప్రయత్నానికి ప్రతి ఒక్కరు సహకరించాలని అన్నారు ఈ సంధర్భంగా ఆయన వెంట పలువురు కార్పొరేటర్లతో పాటు నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి, ఎఇ. జమీల్, టిపిఎస్‌నవీన్, సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్ సానిటరీ ఇన్స్పెక్టర్ సంపత్, జవాన్ దయాకర్ తదితరులు ఉన్నారు.

## కోరుట్ల గడి బురుజుల భూముల కబ్జాలపై జిల్లా కలెక్టర్‌కు పిర్యాదు

**ప్రజావాణిలో వీఎల్టిలను రద్దు చేయాలని కోరిన అఖిలపక్ష, ప్రజాసంఘాల నాయకులు..**



**కోరుట్ల జనంసాక్షి:** కోరుట్ల పట్టణంలోని చారిత్రక గడి బురుజులు మరియు వాటి పరిసర ప్రాంతాల్లో ఉన్న గ్రామ కంఠం, ఆబాదీ భూములపై అక్రమ కబ్జా ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపిస్తూ గడి బురుజుల పరిరక్షణ సమితి మరియు అఖిలపక్ష ప్రజాసంఘాల ఐక్యవేదిక నాయకులు జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదులో పేర్కొన్న వివరాల ప్రకారం, గడి బురుజుల చుట్టుపక్కల ఉన్న ఖాళీ భూములను లక్ష్యంగా చేసుకుని కొందరు భూమాఫియా వ్యక్తులు నకిలీ దస్తావేజులు సృష్టించి, అనుమానాస్పద వీఎల్టీల ఆధారంగా ఆ భూములను వ్యక్తిగత ఆస్తులుగా మార్చే ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. గతంలో పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఎటువంటి చర్యలు తీసుకోలేదని ఇకనైనా తమరు వాటిని రద్దు చేయాలని కోరగా జిల్లా అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్ కోరుట్ల కమీషనర్ ను పిలిచి ఏమైనా ఆనాలోచనలు జరిగినట్లయితే వేంటనే రద్దు చేయాలని ఆదేశించారు. ఈసందర్భంగా అఖిలపక్ష ప్రజాసంఘాల నాయకులు డాక్టర్ పేట భాస్కర్, ఎండి ముజాహిద్, చింత భూమేశ్వర్, ఎండి ముజీబుర్ రెహమాన్ లు మాట్లాడుతూ ఇంకా ఈ భూములను ప్లాట్లుగా మార్చి రిజిస్ట్రేషన్ చేసేందుకు సన్నాహాలు జరుగుతున్నాయని సంబంధిత అధికారులు, వివిధ పార్టీల నాయకులు కోరుట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు.

గడి బురుజులు పట్టణ చరిత్రకు ప్రతీకలని, అవి కబ్జాకు గురైతే భవిష్యత్ తరాలకు అమూల్యమైన వారసత్వం కోల్పోయే ప్రమాదం ఉందని ఇది ప్రజలు, ప్రజాస్వామిక వాదులు, మేధావులు ఆలోచించాలని విజ్ఞప్తి చేశారు. ఈ నేపథ్యంలో గడి బురుజుల ప్రాంతాన్ని ప్రజా ప్రయోజనాలకు ఉపయోగించేలా కూరగాయల మార్కెట్, పార్కు ఏర్పాటు, గడి బురుజులలో ఉన్న మైసమ్మ ఆలయాన్ని అభివృద్ధి చేయాలని మరియు కోనేరును పునరుద్ధరించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.అలా కానీ పక్షంలో పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమాలు చేపడతామని నాయకులు స్పష్టం చేశారు.

# కరీంనగర్‌లో నీటి సంక్షోభం

**పాలకులపై రవీందర్ సింగ్ తీవ్ర విమర్శలు**

**కరీంనగర్ టౌన్ ఏప్రిల్ 6 (జనం సాక్షి) :** కరీంనగర్ నగరంలో తాగునీటి సమస్య రోజురోజుకూ తీవ్రమవుతోందని మాజీ మేయర్, రాష్ట్ర సివిల్ సప్లయ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్, 58వ డివిజన్ కార్పొరేటర్ సర్దార్ రవీందర్ సింగ్ మండిపడ్డారు. నగరపాలక సంస్థ పరిధిలో నీటి సరఫరా పూర్తిగా అస్తవ్యస్తంగా మారిందని, పాలకుల నిర్లక్ష్యం కారణంగానే ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. నగరంలోని మున్సిపల్ ఫిల్టర్ బెడ్‌లను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఆయన, అక్కడ నెలకొన్న అపరిశుభ్ర పరిస్థితులను చూసి అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫిల్టర్ బెడ్‌ల నిర్వహణ పూర్తిగా నిర్లక్ష్యానికి గురైందని, ప్రజల ఆరోగ్యాన్ని పణంగా పెడుతున్నారని విమర్శించారు.మానేరు డ్యామ్‌లో ప్రస్తుతం సుమారు 7.5 టీఎంసీల నీరు ఉన్నప్పటికీ, నగర ప్రజలకు రెండు రోజులకు ఒకసారి కేవలం 20 నిమిషాలే నీటిని అందించడం వెనుక కారణమేంటని ప్రశ్నించారు. గతంలో రోజువారీగా నీటి సరఫరా చేసినట్లు గుర్తుచేసుకుంటూ, ప్రస్తుతం పరిస్థితి దారుణంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. "ఇప్పుడే ఇలా ఉంటే, ఎండలు ముదిరి నీటి మట్టం 3 టీఎంసీలకు పడిపోతే వారానికి ఒకసారి నీరు ఇస్తారా?" అంటూ పాలకులను ఎద్దేవా చేశారు. ఫిల్టర్ బెడ్‌లలో నిర్లక్ష్యం... కలుషిత నీటి సరఫరా నగరంలోని 14, 34, 36 ఎంఎల్డీ పంప్ హౌస్‌లు పూర్తిగా నిర్లక్ష్యానికి గురయ్యాయని రవీందర్ సింగ్ ఆరోపించారు. గత రెండేళ్లుగా ఫిల్టర్ బెడ్‌లలో ఇసుక మార్పు చేయకపోవడం వల్ల ప్రజలకు శుద్ధి చేయని నీరు అందుతోందని తెలిపారు. పదేళ్లకోసారి శుభ్రం చేయాల్సిన పంప్ హౌస్‌లను కూడా పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. సమయంలో ప్రతి ఇంటికి ప్రతిరోజూ నీరు అందిస్తామని హామీ ఇచ్చిన కేంద్ర మంత్రి, స్థానిక ఎంపీ బండి సంజయ్ ఇప్పుడేమైపోయారని ప్రశ్నించారు. "మీ హామీలు నీటి మూటలేనా?" అంటూ ఘాటుగా విమర్శించారు.

**అమృత్ పథకం నిధుల వినియోగంపై ప్రశ్నలు**



కేంద్ర ప్రభుత్వం అమృత్ పథకం కింద కేటాయించిన కోట్ల రూపాయల నిధులను సద్వినియోగం చేయడంలో అధికారులు విఫలమయ్యారని ఆరోపించారు. 2000 కిలోలీటర్ల సామర్థ్యం గల ప్రాజెక్టులు ఏడాది గడిచినా పూర్తికాకపోవడం వెనుక కారణాలేమిటని ప్రశ్నించారు. మూడు ఆన్‌లైన్ బూస్టర్లు ఉన్నప్పటికీ నీటి సరఫరాలో ఎలాంటి మెరుగుదల లేదని అన్నారు. ఉత్తర తెలంగాణకు ఆదర్శంగా నిలవాల్సిన కరీంనగర్ కార్పొరేషన్ పాలనా లోపాల కారణంగా వెనుకబడుతోందని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ వెంటనే జోక్యం చేసుకుని యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వేసవిలో ప్రజల దాహం తీర్చడంలో వైఫల్యం కొనసాగితే, నగర ప్రజలతో కలిసి మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని సర్దార్ రవీందర్ సింగ్ హెచ్చరించారు.

# జూబ్లీనగర్ కవల ఆడపిల్లల హత్య కేసు ఛేదన

- కన్నతండ్రితో సహా నలుగురు నిందితుల అరెస్ట్
- విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించిన పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం



కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 06 (జనంసాక్షి) :

సొంత బిడ్డలనే కాలయముడిలా మారి బావిలో ముంచి చంపిన దారుణ ఘటనలో కన్నతండ్రితో పాటు అతనికి సహకరించిన కుటుంబ సభ్యులను కరీంనగర్ రూరల్ పోలీసులు అరెస్ట్ చేశారు. సోమవారం రోజు విలేకర్ల సమావేశంలో పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మాట్లాడుతూ... ఆస్తిపై మక్కువ తో, ఆడపిల్లలనే వివక్షతో ఈ దారుణానికి ఒడిగట్టినట్లు విచారణలో వెల్లడైందని తెలిపారు. కరీంనగర్ రూరల్ మండలం జూబ్లీనగర్ నివాసి కచ్చు శ్రీశైలం (28), ప్రతిమ మెడికల్ కాలేజీలో కంప్యూటర్ ఆపరేటర్‌గా పనిచేస్తున్నాడని, 2020లో మౌనికతో ఇతనికి వివాహం కాగా, 2022లో వీరికి కవల ఆడపిల్లలు (గీతంశి, గీతన్విక) జన్మించారు. అయితే మొదటి నుండి మగపిల్లవాడు కావాలని కోరుకున్న శ్రీశైలంకు, ఆడపిల్లలు పుట్టడం ఇష్టం లేదని తెలిపారు. సుమారు 2 కోట్ల విలువైన ఆస్తి ఆడపిల్లల పెళ్లిళ్లకే సరిపోతుందని భావించిన శ్రీశైలం, తన తల్లిదండ్రులు అశోక్, లావణ్య, తమ్ముడు రాకేష్‌తో కలిసి పిల్లలను అడ్డు తొలగించుకోవాలని పథకం వేశాడని తెలిపారు. ఏప్రిల్ 3న, పథకం ప్రకారం నిందితుడు శ్రీశైలం తన భార్యను ఇంట్లోనే ఉండమని చెప్పి, బలవంతంగా ఇద్దరు కుమార్తెలను మోటార్ సైకిల్‌పై పొలం వద్దకు తీసుకెళ్లాడని, చుట్టుపక్కల ఎవరూ లేని సమయం చూసి, నలుగురు నిందితులు ముందుగా అనుకున్న ఒప్పందం ప్రకారం, శ్రీశైలం ఇద్దరు చిన్నారులను వ్యవసాయ బావిలోకి తోసివేశాడని, నీటిలో మునిగిపోతున్న గీతంశి ప్రాణాల కోసం కొట్టుమిట్టాడుతుండగా, తనే బావిలోకి దిగి ఆమెను నీటిలో ముంచి ఊపిరాడకుండా చేసి చంపేశాడని తెలిపారు. అనంతరం ఎవరికీ అనుమానం రాకుండా ఉండేందుకు, పిల్లలను కాపాడబోతున్నట్లుగా నటిస్తూ కేకలు వేశాడని వారి విచారణ్లో తెలిందని తెలిపారు. నిందితుడి ప్రవర్తన పై అనుమానం వచ్చిన గ్రామస్తులు పోలీసులకు సమాచారం అందించారు. రూరల్ సి.ఐ. నిరంజన్ రెడ్డి నేతృత్వంలో దర్యాప్తు చేపట్టిన పోలీసులు, నిందితులు గోపాల్‌పూర్‌లో తలదాచుకున్నట్లు గుర్తించారు. ఆదివారం (ఏప్రిల్ 5) మధ్యాహ్నం నిందితులను అదుపులోకి తీసుకోగా, వారు తమ నేరాన్ని అంగీకరించారని సీపీ తెలిపారు. కచ్చు శ్రీశైలం (తండ్రి)29, కచ్చు అశోక్ (తాత) 57, కచ్చు లావణ్య (నానమ్మ) 55, కచ్చు రాకేష్ (బాబాయ్) 27 నలుగురిని అదుపులోకి తీసుకొని అరెస్టు చేసి, హత్యకు ఉపయోగించిన గ్లామర్ మోటార్ సైకిల్, ఒక వివో మొబైల్ ఫోన్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసును అత్యంత వేగంగా ఛేదించిన రూరల్ ఏసీపీ విజయ కుమార్, సి.ఐ. నిరంజన్ రెడ్డి, సిబ్బందిని కరీంనగర్ సి.పి. గౌష్ ఆలం అభినందించారు. గ్రామంలో ఉద్రిక్తతలు తలెత్తకుండా భారీ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు, నిందితులను రిమాండ్‌కు తరలించడం జరిగిందని పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం తెలిపారు.

## తరగతి గది నుంచి ప్రయోగశాలల వరకు.. పారమిత విద్యార్థులు

- "యువ మేధస్సులో చైతన్యం నింపడానికి ఇటువంటి పర్యటనలు అవసరం" : డా. ఇ. ప్రసాద్ రావు



**కరీంనగర్, ఏప్రిల్ 6 (జనంసాక్షి):**

తరగతి గది అభ్యాసానికి, ఉన్నత స్థాయి శాస్త్రీయ పరిశోధనకు మధ్య ఉన్న అంతరాన్ని పూడ్చే ప్రయత్నంలో భాగంగా, పారమిత పాఠశాలల ప్రాజెక్ట్-బేస్డ్ లెర్నింగ్ (పి.బి.ఎల్) కార్యక్రమ విజేతలు హైదరాబాద్‌లోని సిఎస్ఐఆర్-సెంటర్ ఫర్ సెల్యులర్ అండ్ మాలిక్యులర్ బయాలజీ (సిసిఎంబి)ని సందర్శించారు. పాఠశాల వార్షిక పి.బి.ఎల్. ప్రదర్శనలో అసాధారణమైన ఆవిష్కరణ, శాస్త్రీయ దృక్పథాన్ని ప్రదర్శించిన విద్యార్థులకు బహుమతిగా ఈ సందర్శనను ఏర్పాటు చేశారు. భారతదేశంలోని ప్రముఖ జీవ పరిశోధనా సంస్థలలో ఒకదానిలోకి అడుగుపెట్టే అరుదైన అవకాశం వారికి లభించింది. ఈ బృందానికి పి.బి.ఎల్ హెడ్ లలిత్ మోహన్ సాహు నేతృత్వం వహించారు. ఆయనతో పాటు 60 మంది యువ విద్యార్థులతో కూడిన 12 పి.బి.ఎల్ విజేత బృందాలు, వారి మార్గదర్శకులు ఉన్నారు. సందర్శనలో భాగంగా సిసిఎంబి ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ వేణుగోపాల్‌తో విద్యార్థులు సంభాషించారు. అలాగే ప్రయోగశాల పర్యటనలు, శాస్త్రీయ చలనచిత్రం చూడటం, యానిమల్ హౌస్, ఫ్లై ల్యాబ్, జీబ్రా ఫిష్ సౌకర్యాలను సందర్శించారు.

ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ డా. ఇ. ప్రసాద్ రావు మాట్లాడుతూ, "యువ మేధస్సులో చైతన్యం నింపడానికి" ప్రాథమిక శాస్త్రాలలో వృత్తిని ఎంచుకునేలా విద్యార్థులను ప్రోత్సహించడానికి ఇటువంటి పర్యటనలు చాలా అవసరమని చెప్పారు. ఈ పర్యటన వారి ఆలోచనా విధానాన్ని బట్టీ పట్టడం నుండి జీవశాస్త్ర సౌందర్యం పట్ల లోతైన ప్రశంస వైపు మళ్లించిందని ఆయన అన్నారు. విద్యార్థులు ముఖ్యంగా సైన్స్ సినిమాలు చూడటం, జంతుశాలలు, ఫ్లై ల్యాబ్‌లను సందర్శించడం పట్ల తమ ఉత్సాహాన్ని వ్యక్తం చేశారు. ఈ పర్యటన వారికి నిజమైన అనుభూతినిచ్చిందని, బయోటెక్నాలజీ, వైద్య రంగాల భవిష్యత్తును కళ్ళకు కట్టినట్లు చూపించిందని విద్యార్థులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ విజయవంతమైన వైజ్ఞానిక పర్యటనను పూర్తి చేసుకున్న విద్యార్థులు, అధ్యాపకుల బృందాన్ని పారమిత విద్యాసంస్థల చైర్మన్ డా. ఇ. ప్రసాద్ రావు, డైరెక్టర్లు ప్రసూన, అనుకర్ రావు, రశ్మిత, వినోదరావు, వి.యు.ఎం. ప్రసాద్, హనుమంతరావు, ప్రధానోపాధ్యాయులు గోపీకృష్ణ, ప్రశాంత్, బాలాజీ, శ్రీకర్, పి.బి.ఎల్ హెడ్ లలిత్ మోహన్ సాహు, సమన్వయకర్తలు, ఉపాధ్యాయులు అభినందించారు. పారమిత విద్యా సంస్థలు ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడం ద్వారా భవిష్యత్ శాస్త్రవేత్తలను తయారు చేస్తున్నట్లు సంస్థ యాజమాన్యం తెలిపింది.

# సిరిసిల్ల సహకార విద్యుత్ సంస్థలో అవినీతి

- సెస్ సంస్థను బిఆర్ఎస్ పార్టీ ఒక ఏటీఎంల వాడుకున్నారు .. మండల అధ్యక్షులు హమీద్.



**గంభీరావుపేట ఏప్రిల్ 06(జనం సాక్షి);** రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు హమీద్ ఆధ్వర్యంలో పత్రికా సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా హమీద్ మాట్లాడుతు గత కొన్ని రోజులుగా బిఆర్ఎస్ సిరిసిల్ల సహకార విద్యుత్ సంస్థను నాడు టిఆర్ఎస్ లో ఉన్నటువంటి పాలకులు ఏవిధంగా వినియోగదారులను రైతులను నట్టేట ముంచి వేల వందల కోట్ల రూపాయల అవినీతి చేసి ఒక సెస్ సంస్థను తమ ఏటీఎం కార్డు లాగ వాడుకున్నటువంటి విషయం వాస్తవం కాదా అని ప్రశ్నించారు స్థానిక శాసనసభ్యులు మాజీ మంత్రి కేటీఆర్ నిజంగా దీనిలో అవినీతి ఉందని 2016వ సంవత్సరంలో శ్రీ రంగారావు కమిటీని వేసింది వాస్తవం కాదా అందులో అవినీతి బట్టబయలైంది వాస్తవం కాదా ఘాటుగా అన్నారు, అనాడు స్వయంగా కేటీఆర్ ఈ సహకార విద్యుత్ సంస్థలు రద్దుచేసి కచ్చితంగా దీన్ని ఎంపీడీసీఎల్ కలపాల్సిన అవసరం ఉందని చెప్పింది వాస్తవం కాదా కేటీఆర్ అధికారంలో ఉన్నప్పుడు ఒక ధోరణి ప్రతిపక్షంలో వచ్చిన తర్వాత మరొక ధోరణి అవలంభిస్తున్నారు ఆనాడు మీరే ఇ సంస్థ అవినీతి జరిగాయని తెలుసుకొని ప్రభుత్వం లొ విద్యుత్ సంస్థను కలపాలని అన్నారు,

ఈరోజు ప్రతిపక్షంలోకి వచ్చిన తర్వాత సెస్ ను కాపాడుకోవాలని ఒక సిరిసిల్లలో ఉన్నటువంటి అందరిని రెచ్చగొట్టే విధంగా మాటలు మాట్లాడడం సిగ్గుచేటని ధ్వజమెత్తారు గతంలో ఐదు సంవత్సరాలలో చైర్మన్ గా చిక్కాల రామారావు ఏ విధంగా ఈ సంస్థను అధోగతి పాలు చేస్తే ఇవాళ సంస్థ నష్టాల్లో ఉన్నటువంటి మాట వాస్తవం కాదా అని అన్నారు ఈరోజు ప్రభుత్వం ఎంటీపీసీఎల్ లో కల్పిన తరువాత కేవలం గడిచినటువంటి నాలుగు రోజులలో 200 కనెక్షన్ ఇచ్చినటువంటి మాట వాస్తవమని ఒకసారి గ్రహించాల న్నారు అదేవిధంగా నాడు రాజశేఖర్ రెడ్డి నాటి నుంచి నేటి వరకు రైతులకు ఉచిత విద్యుత్ ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి కాంగ్రెస్ పార్టీకి దక్కుతుందని ధీమా వ్యక్తంచేశారు మెరుగైన విద్యుత్ సరఫరా ను ప్రజలకు అందించ బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వానిదే అన్నారు , ప్రతిపక్ష పార్టీల నేతలు చవక బారు విమర్శలు చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదు మీరు చేసినటువంటి అవినీతి బట్టబయలు అవుతుంది ఈరోజు ప్రజలు అన్నీ గమనిస్తూ ఉన్నారని మీరు చేసిన అవినీతి కూడా ఈరోజు పత్రికల్లో ఎలక్ట్రానిక్ మీడియాలో వస్తున్న నిజాలను ప్రజలు స్వయంగా గమనిస్తున్నారు ఇప్పుడు బిఆర్ యస్ పార్టీ మాట్లాడుతుంటే దయ్యాలు వేదాలు పలికినట్లుందని ఘాటుగా వ్యాఖ్యానించారు కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు ఉన్నటువంటి విద్యుత్ వినియేగదారులకు నాణ్యమైన విద్యుత్ అందిస్తామని మీరు మా కాంగ్రెస్ పార్టీపై విమర్శలు చేస్తే కచ్చితంగా తిరగబడతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో పార్టీ సోషల్ మీడియా శనిగరపు శంకర్ ఎయంసి డైరెక్టర్ ఎడబోయిన ప్రభాకర్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు లక్కం నాంపెల్లి, బిసి సెల్ మండల నాయకులు గుర్రం రాజు గౌడ్, దేశెట్టి రాజశేఖర్, యస్సి సెల్ మండల నాయకులు పంతం సురేష్, పార్టీ సీనియర్ నాయకులు పెద్దవేని మల్లయ్య ,ఆశయగారి చందూ గౌడ్,నల్ల రాజ్ కుమార్ పాల్గొన్నారు

# నటి సుభాషిణి ఆత్మహత్య

## భర్తను అరెస్ట్ చేసిన పోలీసులు



**చెన్నై, ఏప్రిల్ 6 (జనంసాక్షి) :** చెన్నై నగరంలోని పోరూరులో నటి సుభాషిణి ఆత్మహత్య చేసుకుంది. అపార్ట్‌మెంట్‌లోని తన నివాసంలో సోమవారం ఆమె ఉరి వేసుకుని మృతి చెందింది. ఈ ఘటనపై ఆమె కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. సుభాషిణి మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. పోస్ట్‌మార్టం నిమిత్తం ఆమె మృతదేహాన్ని ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కుటుంబ వివాదాలే ఈ ఆత్మహత్యకు కారణమని తెలుస్తోంది. ఆత్మహత్యకు ముందు సుభాషిణి తన భర్తకు వీడియో కాల్ చేసినట్లు తెలుస్తుంది. ఈ సందర్భంగా వీరిద్దరి మధ్య వాగ్వాదం జరిగినట్లు సమాచారం. అనంతరం.. తన గదిలోకి వెళ్లి సుభాషిణి ఆత్మహత్య చేసుకున్నట్లు విచారణలో వెల్లడైందని పోలీసులు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె కాల్ డేటాను పరిశీలిస్తున్నట్లు పోలీసులు చెప్పారు. టీవీ సీరియల్‌తోపాటు పలు చిత్రాల్లో సుభాషిణి హీరోయిన్‌గా నటించారు. షూటింగ్‌ల కోసం సుభాషిణి చెన్నైలో ఒంటరిగా నివసిస్తున్నట్లు తెలుస్తోంది. సుభాషిణి మృతిపై ఆమె భర్తకు సమాచారం అందించారు. అతడిని సైతం పోలీసులు విచారిస్తున్నారు.

# బెంగాల్ ప్రచారంలోకి లియాండర్ పేస్

## ఎక్స్ కేటగిరి భద్రత కల్పించిన కేంద్ర ప్రభుత్వం



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 6 (జనంసాక్షి) :** పశ్చిమబెంగాల్ అసెంబ్లీ ఎన్నికల వేళ ఇటీవల బీజేపీలో చేరిన టెన్నిస్ దిగ్గజం లియాండర్ పేస్‌కు కేంద్ర హోం శాఖ 'ఎక్స్' కేటగిరీ భద్రత కల్పించింది. ఇందులో భాగంగా సీఐఎస్ఎఫ్ సిబ్బందిని ఆయన భద్రత కోసం కేటాయించింది. పశ్చిమబెంగాల్ రాజకీయాల్లో చురుకైన పాత్ర పోషించేందుకు లియాండర్ పేస్ సిద్ధపడుతుండటంతో కేంద్ర హోంశాఖ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. యాభై రెండేళ్ల లియాండర్ పేస్ గత వారం బీజేపీలో చేరారు. తాను లాంఛనపూర్వకంగా పార్టీలో చేరలేదని, ఒక బాధ్యతతో, దేశానికి సేవచేసే లక్ష్యంతో బీజేపీలో చేరినట్టు చెప్పారు. బీజేపీలో చేరడానికి ముందు మమతా బెనర్జీ సారథ్యంలోని తృణమూల్ కాంగ్రెస్ తరఫున గత ఎన్నికల్లో ఆయన ప్రచారం చేశారు. పశ్చిమబెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రచారం సాగించే స్టార్ క్యాంపెయినర్ల జాబితాలో లియాండర్ పేస్‌ను కూడా బీజేపీ చేర్చింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, హోం మంత్రి అమిత్‌షా, మిథున్ చక్రవర్తి, కంగానా రనౌత్ తదితరులు కూడా పార్టీ స్టార్ క్యాంపెయినర్లుగా ప్రచారంలో ఉన్నారు. కాగా, బెంగాల్‌కు రెండు దఫాలుగా ఏప్రిల్ 23, 29 తేదీల్లో ఎన్నికలు జరుగనున్నాయి. మే 4న ఫలితాలు వెలువడతాయి.

# గజ్వేల్ బంద్‌తో మూతపడ్డ దుకాణాలు



**గజ్వేల్, ఏప్రిల్ 6 (జనంసాక్షి) :** గజ్వేల్‌లో బంద్ ప్రశాంతంగా కొనసాగింది. వ్యాపారులు స్వచ్ఛందంగా షాపులను మూసివేశారు. ఆర్టీసీ బస్సులన్నీ డిపోకే పరిమితమయ్యాయి. దీంతో రోడ్లు నిర్మానుష్యంగా మారాయి. బంద్ సందర్భంగా గజ్వేల్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఇంచార్జి వంటేరు ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ నేతలు ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసుపై దాడి చేయడం దుర్మార్గమని తెలిపారు. ఇంటెలిజెన్స్ డిపార్ట్‌మెంట్‌కు దాడుల సమాచారం ఉందా? లేదా? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ నేతలు హామీలపై దృష్టి సారించాలని సూచించారు. హామీలను మరిచి ప్రతిపక్షాలపై దాడులు చేయడమేంటని వంటేరు ప్రతాప్‌రెడ్డి మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రజాప్రతినిధులంతా వారి ఆఫీసుల్లో మోదీ ఫొటో పెట్టారా అని నిలదీశారు. బీజేపీ ఎమ్మెల్యేల ఆఫీసుల్లోనూ సీఎం ఫొటో పెట్టిస్తారా అని ప్రశ్నించారు. గజ్వేల్ ఎమ్మెల్యే అధికార కార్యాలయం పై కాంగ్రెస్ శ్రేణుల దాడికి నిరసనగా గజ్వేల్‌లో బంద్ ప్రశాంతంగా కొనసాగుతోంది. బీఆర్ఎస్ శ్రేణుల పిలుపు మేరకు గజ్వేల్ ప్రజ్ఞాపూర్‌లో స్వచ్ఛందంగా బంద్ పాటిస్తున్నారు. గజ్వేల్ బంద్‌లో భాగంగా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ డిపో ముందు బీఆర్ఎస్ శ్రేణులు బైఠాయించి నిరసన తెలిపారు. ఈ నిరసనలో గజ్వేల్ నియోజకవర్గ ఇంచార్జి వంటేరు ప్రతాప్ రెడ్డి, ఇతర బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# అకాల వర్షంతో పంట నష్టపోయిన రైతులు

## వెంటనే వారిని ఆదుకోవాలి : మాజీమంత్రి వేముల




**నిజామాబాద్, ఏప్రిల్ 6 (జనంసాక్షి) :** అకాల వర్షాలకు పంట నష్టపోయిన రైతులను వెంటనే ఆదుకోవాలని మాజీమంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంతరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇటీవల కురిసిన వడగండ్ల వానకు దెబ్బతిన్న పంటలను బీఆర్ఎస్ నాయకులు పరిశీలించారు. వరి, అరటి, మామిడి పంటలు దెబ్బతిన్నాయని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నట్లు చెబుతున్నా.. ఎక్కడా అలాంటి కార్యక్రమాలు లేవని విమర్శించారు. వర్షాలకాలంలో సైతం పంట నష్టం జరిగినా, వివరాలు సేకరించినా ఇంతవరకూ ఒక్క రూపాయి కేటాయించలేదని మండిపడ్డారు. ప్రకృతి వైపరీత్యాల కారణంగా పంటలకు నష్టం జరిగినా పట్టించుకోకపోవడం శోచనీయమన్నారు. వడగండ్ల వాన కారణంగా తీవ్రంగా పంట నష్టం జరిగినా, ఇప్పటి వరకు కలెక్టర్ గాని, సంబంధిత అధికారులు గాని స్పందించలేకపోయారని పేర్కొన్నారు. వెంటనే స్పందించి రైతులను ఆదుకునేలా చర్యలు చేపట్టాలని కోరారు. ఉమ్మడి జిల్లాలో వడగండ్ల వాన బీభత్సం సృష్టించింది. ఇటీవల వడగండ్ల వానకు జిల్లాలోని సాలూరా, ధర్పల్లి, నిజామాబాద్ రూరల్, సిరికొండ, కామారెడ్డి జిల్లా బీర్కూర్ తదితర మండలాల్లో వరి, మక్కజొన్న, అరటి పంటలు దెబ్బతిన్నాయి. పంట చేతికొచ్చే సమయంలో అకాల వర్షం రైతులకు తీవ్ర నష్టాన్ని మిగిల్చింది. కూరగాయలు దెబ్బతినగా, మామిడి కాయలు రాలిపోయాయి. సాలూరా మండలంలోని ఖాజాపూర్, హున్సా, మందర్న, ధర్పల్లి మండలంలోని ప్రాజెక్టు రామడుగు, దమ్మన్నపేట్, గోవింద్‌పల్లి, కేశారం, ధర్పల్లి, బెలియతండా, సిరికొండ మండలంలోని తాటిపల్లి, పెద్దవాల్గోట్, పందిమడుగు, కొండూర్, చీమన్‌పల్లీ, జినిగ్యాల తదితర గ్రామాల్లో పంటలు దెబ్బతిని రైతులను కోలుకోలేని దెబ్బతీసింది. ఆరుగాలం కష్టపడి చేతికి వచ్చిన పంట కండ్ల ముందే రాలిపోతుంటే ఏం చేయాలో దిక్కుతోచని స్థితిలో రైతులు కన్నీరు మున్నీరవుతున్నారు. ధర్పల్లి మండల కేంద్రంలోని ఇందల్వాయి రోడ్డు, దమ్మన్నపేట్ రోడ్డులో అడ్డంగా చెట్లు నేలకూలాయి. ధర్పల్లి, సిరికొండ మండలాల్లో విద్యుత్ స్తంభాలు విరిగిపడిపోయాయి. కల్లాల్లో ఆరబెట్టిన ధాన్యం తడిసిపోయింది. నిజామాబాద్ రూరల్ మండలంలోని మాధవనగర్‌లో రామసాని కామయ్యకు చెందిన ఐదు గేదెలు విద్యు త్‌షాక్‌తో మృత్యువాత పడ్డాయి. ఈదురుగాలులకు ఓ చెట్టు కూలి విద్యుత్ స్తంభంపై పడింది. దీంతో స్తంభం విరిగి విద్యుత్ తీగలు తెగి ఇంటి వద్ద కట్టేసి ఉంచిన ఐదు గేదెలపై పడడంతో అవి అక్కడికక్కడే మృతిచెందాయి.

# చంద్రబాబు చేతిలో ఐదూర్ల భవిష్యత్

## భద్రాచలం అభివృద్ధికి ఐదూళ్లే ముఖ్యం

- మౌనంగా ఐదు మండలాలను కలుపుకున్న బాబు
- మంత్రి తుమ్మల లేఖతో మరోమారు తెరపైకి సమస్య



**భద్రాచలం, ఏప్రిల్6 (జనంసాక్షి) :** భద్రాచలం అభివృద్ధికి, నీటి మునక గండం నుంచి బయటపడడానికి ఇప్పుడు ఐదూళ్లు అవసరం గతంలో విభజన తరవాత ఏకపక్ష నిర్ణయంతో ఐదు మండలాలను ఎపిలో కలిపారు. భద్రాచలానికి ఆనుకొని ఉన్న 5 గ్రామాలను ఏపీ నుంచి వేరుచేసి తెలంగాణలో కలపాలని కేంద్రాన్ని రాష్ట్రం కోరుతోంది. గత కొన్నేళ్లుగా ఈ విషయంలో కేంద్రం నాన్చివేత ధోరణి అవలంబిస్తోంది. ఎపి ప్రభుత్వం కూడా అదే వైఖరితో ఉంది. ఐదు మండలాలను కలపడం వల్లనే పోలవరం సాధ్యం అయ్యిందని పదేపదే చెబుతున్న చంద్రబాబు ఈ విషయంలో పట్టువిడుపులు ప్రకటించడం లేదు. ఉభయ తెలుగు రాష్ట్రాల అభివృద్ధి తనకు ముఖ్యమని ప్రకటించిన చంద్రబాబు ఈ విషయంలో మాత్రం పెదవి విప్పడం లేదు. చంద్రబాబు తలచకుంటే ఈ సమస్య చిటికెలో పరిష్కారం అవుతుంది. పరిపాలన సౌలభ్యం కోసం ఆ ఐదు గ్రామాలను తెలంగాణలో విలీనం చేసి గిరిజనుల ఇబ్బందులు తొలగించాల్సి ఉంది. రాష్ట్ర విభజన సమయంలో ఏపీలో కలిపిన యాటపాక, కన్నాయిగూడెం, పిచ్చికలపాడు, పురుషోత్తపట్నం, గుండాల గ్రామ పంచాయతీలు పరిపాలన పరంగా ఎదు ర్కొంటున్న ఇబ్బందులను పదేపదే కేంద్రం దృష్టికి తీసుకుని వెళ్లారు. ఆ ఐదు గ్రామ పంచాయతీల పరిధిలో 19 రెవెన్యూ గ్రామాలు ఉండగా.. తెలంగాణలోని రెండు భాగాల మధ్య ప్రత్యేక పరిస్థితుల్లో ఉన్నాయి. మిగిలిన సరిహద్దులు గోదావరి నది, రిజర్వు ఫారెస్టు ప్రాంతాలతో చుట్టుముట్టు ఉన్నాయి. దీంతో పరిపాలన పరమైన సమస్యలు ఎదురవుతున్నాయి. ప్రజలు కూడా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ గ్రామ పంచాయతీలకు పోలవరం ముంపు సమస్యతో ఎలాంటి సంబంధం లేదు. కానీ పరిపాలన, జీవనోపాధి, ప్రజాసేవల కోసం ఆ గ్రామాల ప్రజలు భద్రాచలంపైనే పూర్తిగా ఆధారపడి ఉన్నారు. ఏపీలో కొనసాగటం వల్ల గత 12 ఏళ్లుగా ఇబ్బంది పడుతున్నారు. ఈ గ్రామాల్లోని గిరిజనులు తమ ఊళ్లను తెలంగాణలోనే కలపాలని ఎప్పటి నుంచో కోరుతున్నా, కేంద్రం కానీ, ఎపి కానీ పట్టించుకోవడం లేదు. ఇక, ఆ గ్రామాల ప్రజలు ఏపీలోని అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రానికి వెళ్లాలంటే 282 కిమీల దూరం ప్రయాణించాల్సి ఉంటుంది. ఇందుకోసం 8 గంటల సమయం పడుతుందని పేర్కొంటున్నారు. మరోపక్క, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకేంద్రం కేవలం 40 కిమీల దూరంలో ఉన్నదని, గంటలో జిల్లా కేంద్రానికి చేరుకోవచ్చు. ప్రస్తుత సరిహద్దుల కారణంగా వ్యవసాయ ఉత్పత్తులు, అటవీ ఉత్పత్తులు, అవసరమైన సరుకులు తరలించేటప్పుడు తరుచుగా తనిఖీలు, అడ్డంకులు ఎదురవుతున్నాయి. ఈ ప్రాంతం ఛత్తీస్‌గఢ్–ఒడిసా రాష్ట్రాలకు సమీపంలో ఉండటంతో పోలీసింగ్, శాంతిభద్రతల సమస్యలు కూడా తలెత్తుతున్నదని ఆరోపణలు ఉన్నాయి. ఇకపోతే భద్రాద్రి శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయం తెలంగాణలో ఉండగా,ఈ ఆలయానికి సంబంధించిన కొన్ని భూ ములు ప్రస్తుతం పురుషోత్తపట్నం ప్రాంతంలో ఉన్నాయి. ఈ దేవాలయ భూముల విషయంలో గతంలో అక్కడికి వెళ్లిన మహిళా ఇవోపై దాడి జరిగింది. ఇది శాంతిభద్రతల సమస్యగా మారింది. దేవాలయ నిర్వహణ సులభంగా ఉండేందుకు ఈ భూభాగాలను తిరిగి తెలంగాణలో కలపటం అత్యవసరం కూడా. ఈ భౌగోళిక సమస్య కొనసాగితే భద్రాచలం దేవాలయం అభివృద్ధి ప్రణాళికకు ఆటంకం ఏర్పడుతుందని ప్రభుత్వ వర్గాలు కూడా ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. అంతేకాక, ఆ ఐదు గ్రామాలు ఐదో షెడ్యూలులో ఉండటంతో ప్రభుత్వ సేవలు, సంక్షేమ పథకాలు గిరిజనులకు అందటం లేదని గిరిజన నేతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ఆ ఐదు గ్రామ పంచాయతీలు, 19 రెవెన్యూ గ్రామాలు తిరిగి తెలంగాణలోని భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోకి కలపాల్సిన అసవరం ఉఎంతైనా ఉందని. కేంద్ర మంత్రి అమిత్‌షాకు రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మరోమారు విజ్ఞప్తి చేశారు. ప్రస్తుత పార్లమెంటు ప్రత్యేక సమావేశాలు ఈ నెల 16 నుంచి జరగబోతతున్నాయి. ఈ సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో.. ఇప్పుడే నిర్ణయం తీసుకోవాలని మంత్రి కోరారు. ఈ మేరకు కేంద్ర మంత్రికి ఆయన ఓ లేఖ రాశారు. ఆ ఐదు గ్రామాల సమస్యను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇదివరకే ఏపీ సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లారని ఆ లేఖలో పేర్కొన్నారు. అయితే ఇప్పుడు చంద్రబాబు కనుక నిర్ణయం తీసుకుంటే సమస్య సులువుగా పరిష్కారం అవుతుంది. అందుకు ఆయన సానుకూలంగా ముందుకు రావాల్సి ఉంది.

# బంజారాలకు తగిన ప్రాధాన్యం

- మాజీ ఐపీఎస్ డీటీ నాయక్‌తో కవిత భేటీ



**హైదరాబాద్ (జనంసాక్షి) :** ఈనెల 25న కొత్త రాజకీయ పార్టీ ప్రకటించబోతున్న తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అందుకు తగినట్లుగా వ్యూహాలు రచిస్తున్నారు. అన్ని వర్గాల ప్రజలను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఈ మేరకు ఇటీవల సింగరేణి కార్మికులతో భేటీ అవ్వగా తాజాగా సోమవారం బంజారా నేతలను కలిశారు. రిటైర్డ్ అడిషనల్ డీజీ డీటీ నాయక్ సహ పలువురు బంజారా ప్రముఖులతో కవిత భేటీ అయ్యారు. హైదరాబాద్‌లోని డీటీ నాయక్ నివాసానికి వెళ్లిన కవిత మర్యాద పూర్వకంగా వారితో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా తన కొత్త రాజకీయ పార్టీకి మద్దతు ఇవ్వాలని కవిత వారిని కోరారు. పార్టీ ఏర్పాటు నేపథ్యంలో బంజారా సమాజం కోసం ఏం చేయాలనే దానిపై వారితో కూలం కషంగా ఆమె చర్చిం చారు. ఆ సామాజిక వర్గానికి ఏం చేయాలో అడిగి పూర్తి వివరాలు తెలుసుకున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ చరిత్రలోనే బంజారాలకు మంత్రివర్గంలో ప్రాతినిధ్యం లేకపోవడం ఇదే మొదటిసారి అని కవిత ఆవేదన వ్యక్తం చేశారు. తాము ఏర్పాటు చేయబోయే పార్టీలో వారికి సముచిత అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ మేరకు బంజారా ప్రముఖులంతా తాము ఏర్పాటు చేయబోయే పార్టీకి సలహాలు, సూచనలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ప్రత్యక్ష రాజకీయాల్లో ప్రవేశించాలనుకునే వారిని తమ పార్టీలోకి సాదరంగా ఆహ్వానిస్తున్నట్లు కల్వకుంట్ల కవిత పిలుపునిచ్చారు.



# రాష్ట్రపతి వద్దకు అమరావతి బిల్లు

- పరిశీలన అనంతరం సంతకం చేసే అవకాశం

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 6 (జనంసాక్షి) :** రాజధాని అమరావతికి శాశ్వత చట్టబద్ధత కల్పించే దిశగా కీలక ముందడుగు పడింది. పార్లమెంట్ ఉభయ సభల ఆమోదం పొందిన ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్ట సవరణ బిల్లు–2026.. సోమవారం రాష్ట్రపతి భవన్‌కు చేరుకుంది. లోక్ సభ సచివాలయం ఈ బిల్లును రాష్ట్రపతి ఆమోదం కోసం పంపింది. పరిశీలన, న్యాయ నిపుణులతో సంప్రదింపుల అనంతరం రాష్ట్రపతి ఆమోదం తెలపనున్నారు. రాష్ట్రపతి ఆమోదం అనంతరం ఇది చట్టరూపం దాల్చనుంది. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్ట సవరణ 2026 బిల్లుకు పార్లమెంట్ ఇటీవల ఆమోదం తెలిపిన విషయం తెలిసిందే. సుమారు ఐదు గంటల పాటు లోక్‌సభ, రాజ్యసభల్లో బిల్లుపై చర్చలు జరిగాయి. ఎలాంటి సవరణలు లేకుండానే బిల్లుకు ఉభయ సభలు ఆమోదం తెలిపాయి. ఉభయ సభల ఆమోదం తర్వాత లోక్‌సభ సచివాలయం ఈ బిల్లును రాష్ట్రపతి వద్దకు పంపింది. ఇవాళ రాష్ట్రపతి ఆమోద ముద్ర వేసే అవకాశం ఉందని ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి. ప్రస్తుతం ఈ బిల్లు రాష్ట్రపతి పరిశీలనలో ఉంది. రాజ్యగ నిబంధనల ప్రకారం న్యాయనిపుణులతో సంప్రదింపులు జరిపిన అనంతరం రాష్ట్రపతి సంతకం చేయనున్నారు. రాష్ట్రపతి ఆమోదం తర్వాత హిందీ, ఆంగ్ల భాషల్లో గెజిట్ నోటిఫికేషన్ వెలువడనుంది.

# నకిలీ కరెన్సీ ముఠా గుట్టురట్టు

## ఫేక్ కరెన్సీ మారుస్తుండగా పట్టివేత




**భీమవరం, ఏప్రిల్ 6 (జనంసాక్షి) :** పశ్చిమ గోదావరి జిల్లాలో నకిలీ కరెన్సీ ముఠా గుట్టును పోలీసులు రట్టు చేశారు. ఫేక్ కరెన్సీ మార్చుకునేందుకు వచ్చిన ముఠా పోలీసులకు అడ్డంగా బుక్కయ్యింది. నిందితుల నుంచి రూ.2 కోట్లపైగా నకిలీ నగదును స్వాధీనం చేసుకుని వారిని అరెస్టు చేశారు. పక్కా సమాచారంతో ప్లాన్ వేసి ముఠా సభ్యులకు షాక్ ఇచ్చారు పోలీసులు. ఈ ఘటన జిల్లా కేంద్రం భీమవరంలో జరిగింది. తూర్పుగోదావరి జిల్లా బిక్కవోలుకు చెందిన కొవ్వూరి గోపిచంద్రా రెడ్డి, ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెంకు చెందిన వేముల మోహనసాయి, బర్రె సుధీర్ అనే వ్యక్తులు మార్కెట్‌లో ఫేక్ కరెన్సీ సరఫరా చేస్తున్నారు. అయితే, రూ.లక్షకు రూ.3లక్షల ఫేక్ కరెన్సీ ఇస్తామని భీమవరానికి చెందిన శివశంకర్‌ను ఈ ముఠా నమ్మించింది. రూ.3 లక్షలు ఇస్తే రూ.9 లక్షలు ఇచ్చేలా మాట్లాడుకున్నారు. అయితే, ఫేక్ కరెన్సీకి బదులుగా దమ్మీ కరెన్సీని చూపించారు ముఠా సభ్యులు. అనుమానం వచ్చి పోలీసులకు శివశంకర్ సమాచారం ఇచ్చారు. పక్కా పథకం ప్రకారం నోట్లు మార్పిడి జరిగే ప్రాంతంలో పోలీసులు మాటు వేశారు. కరెన్సీ మార్చుకునే సమయంలో చాకచక్యంగా ముఠాను అరెస్టు చేశారు. గోపిచంద్రారెడ్డి, వేముల మోహనసాయిని అరెస్టు చేయగా.. బర్రె సుధీర్ పరారయ్యాడు. వారి నుంచి రూ.2.9 కోట్ల విలువగా చూపించే దమ్మీ నోట్లు స్వాధీనం చేసుకున్నారు. అలాగే కారును సీజ్ చేశారు. కాగా, పారిపోయిన నిందితుడి కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి.

# ఆరు గ్యారెంటీల అమలు నిరూపించగలరా?

- ఏ మేరకు అమలు చేశారు ప్రజలను అడగండి
- కేరళకు వెళ్లి అబద్దాలు ప్రచారం చేయడం కాదు
- మాజీమంత్రి జగదీశ్ రెడ్డి విమర్శలు



**నల్లగొండ, ఏప్రిల్ 6 (జనంసాక్షి) :** కేరళం రాష్ట్రంలో ఎన్నికల ప్రచారానికి వెళ్లి గొప్పలు చెప్పడం తప్ప, అక్కడ రేవంత్‌ను చూసి ఓటేసేదెవరిన మాజీమంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి అన్నారు. రాష్ట్ర సీఎం రేవంత్‌రెడ్డి గత అసెంబ్లీ ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలు పూర్తి స్థాయిలో అమలయ్యాయని నిరూపించగలరా అని సవాల్ చేశారు. శాసనసభలో బీఆర్ఎస్ సభ్యులు ప్రజలకు ఇచ్చిన హామీలపై సర్కారును ప్రశ్నిస్తే సమాధానం చెప్పలేని పరిస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని ధ్వజమెత్తారు. సీఎం స్థాయిని రేవంత్‌రెడ్డి దిగదార్చేలా ప్రవర్తిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ భవిష్యత్తును అభాసుపాలు చేస్తున్న రేవంత్‌రెడ్డి ఎక్కవ కాలం ప్రజల్లో నిలువలేరని అన్నారు. ఇతర రాష్ట్రాలకు వెళ్లి రేవంత్ మన పరువు తీస్తున్నారని విమర్శించారు. గ్రామాల్లో తిరిగి తాము ఇచ్చిన ఆరు గ్యారంటీలు ఎలా అమలు చేస్తున్నామో ప్రజలను అడిగితే చెబుతారని అన్నారు. ప్రధాన అంశాలైన గవర్నర్ ప్రసంగం, బడ్జెట్ పద్దులపై చర్చలు నడుస్తున్న సమయంలో సీఎం రేవంత్ ఎన్నికల ప్రచారానికి వెళ్లాడని వివరించారు. గజ్వేల్‌లోని మాజీ సీఎం కేసీఆర్ క్యాంపు ఆఫీసుపై చేసిన దాడి ప్రభుత్వ కార్యాలయంపై దాడేనన్నారు. దీనిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు వెల్లడించారు. బీఆర్ఎస్ పాలనలో జరిగిన అభివృద్ధిని ఓర్వలేని కాంగ్రెస్, బీజేపీలు కేసీఆర్‌పై బురజల్లే ప్రయత్నం చేస్తున్నాయని మండిపడ్డారు. కేంద్రంలోని బీజేపీ మంత్రి పార్లమెంట్‌లో కాళేశ్వరం ప్రాజెక్టుపై నెగెటివ్‌గా మాట్లాడారని, ఆయనకు తన శాఖపై పూర్తి అవగాహన లేదన్నారు. స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఏ పార్టీలో ఉన్నాడో ఆ నియోజకవర్గ ప్రజలతో రెఫరెండం పెట్టిస్తే తెలుస్తుందన్నారు. బయటకు వస్తే కాంగ్రెస్ అంటూ, విచారణ జరిపితే ఎమ్మెల్యే పదవి పోతుందని బీఆర్ఎస్‌లో ఉన్నానని కడియం శ్రీహరి చెప్పడం ఊసరవెల్లి రాజకీయాన్ని తలపిస్తున్న దన్నారు. మేడారం జాతరలో నాసిరకం పనులు చేయడంతోనే రెండు టన్నుల బండరాయి బాలుడి కాలుపై పడి తీవ్ర గాయాలవడంతో వైద్యులు ఆపరేషన్ చేసి కాలు తొలగించారని అన్నారు. ప్రమాదాలపై తక్షణమే విచారణ జరిపి బాధ్యులైనవారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ పాలనలో భూగర్భ జలాలు సమృద్ధి ఉంటే కాంగ్రెస్ పాలనలో అడుగంటుతున్నాయని, దీంతో వ్యవసాయ బావుల్లో రైతులు పూడిక తీస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో నడిచేది ప్రజాపాలన కాదని, ప్రజాపీడిత పాలన అని ఆయన ఆరోపించారు. తెలంగాణలో ఫ్యాక్ష న్ రాజకీయాలు, దాడులకు సీఎం రేవంత్‌రెడ్డి పాల్పడుతున్నాడని విమర్శించారు. ఎన్నికల సమయంలో ప్రజలకు కాంగ్రెస్ ఇచ్చిన హామీలపై నిలదీస్తుంటే దిక్కుతోచని స్థితిలో కాంగ్రె స్ దాడులకు తెగబడుతున్నదన్నారు. హామీలు మరిచి దాడులతో డైవర్షన్, కరప్షన్ పాలిటిక్స్ చేస్తున్నదని ఆరోపించారు. ఫ్యాక్షన్ రాజకీయాలు చేసే వారికి ఎలా బుద్ధి చెప్పాలో తెలంగాణ ప్రజానికానికి తెలుసని ఆయన పేర్కొన్నారు.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at Flat No. 301, 8-2-273, 276 & 277, 3rd Floor,Pavani Estate, Indradhanush Complex,Road No. 2, Banjara Hills,Hyderabad – 500034, Telangana, Editor : M.M.RAHMAN RNI No. APTEL/2013/50370